## డ్రగ్స్ టెస్ట్‌లో అడ్డంగా దొరికిన నటి హేమ

**మొదటిపేజీ తరువాయి**

ఇప్పుడు ఈ విషయంతో రేవ్‌పార్టీతో తనకు ఎలాంటి సంబంధం లేదని హేమ చెప్పిన మాటలు అన్ని అబద్దాలే అని తేలిపోయింది. ఈ రేవ్ పార్టీ తరువాత హేమ తాను అక్కడ లేనట్టుగా చిత్రీకరించడానికి బిర్యానీ ఎలా చేస్తారు లాంటి మామూలు వీడియోలు విడుదల చేసి ప్రజలను తప్పుదోవ పట్టించడానికి చాలా ప్రయత్నాలు చేసింది. కానీ ఇప్పుడు ఆమె రక్త నమూనాలో మాదకద్రవ్యాలు తీసుకున్నట్టుగా రూఢీ కావటంతో ఇక ఆమె ఎన్ని చెప్పినా, ఆమె ఆ పార్టీలో వుంది, మాదకద్రవ్యాలు సేవించింది అనే విషయం స్పష్టం అయింది. 'సన్ సెట్ టు సన్ రైజ్ విక్టరీ' పేరుతో బెంగళూరు ఎలక్ట్రానిక్ సిటీ జీఆర్ ఫామ్ హౌస్‌లో గత ఆదివారం రేవ్‌పార్టీ నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ రేవ్‌పార్టీలో పాల్గొన్న 103 మంది రక్త నమూనాలను ఇటీవల బెంగళూరు నార్కొటిక్ టీమ్ సేకరించింది. 103 మందిలో మొత్తం 86 మంది డ్రగ్స్ తీసుకున్నట్లు తేలింది. 59 మంది పురుషుల, 27 మంది మహిళల రక్త నమూనాలు పాజిటివ్ అని తేలింది. నటి హేమ కూడా డ్రగ్స్ తీసుకున్నట్లు నిర్ధారణ అయింది. రక్త నమూనాలు పాజిటివ్‌గా తేలిన వారందరికీ సీసీబీ సమన్లు జారీ చేయనుంది. అదే రేవ్‌పార్టీ జరిగిన ఫామ్‌హౌస్‌లోనే నటి హేమ ఉందని, ఆమె వీడియో అక్కడే రికార్డ్ చేసిందని బెంగళూరు పోలీసులు ఓ ప్రకటన విడుదల చేశారు. తాను రేవ్‌పార్టీలో పాల్గొనలేదని, ఆ సమయంలో హైదరాబాద్‌లోనే ఉన్నానని హేమ అప్పట్లో ఓ వీడియో విడుదల చేసిన సంగతి తెలిసిందే. అయితే రేవ్‌పార్టీకి తాను వెళ్లలేదంటూ రిలీజ్ చేసిన వీడియోలో ఆమె ఏ డ్రస్‌తో ఉన్నారో, బెంగళూరు పోలీసులు విడుదల చేసి ఫొటోలోనూ అదే డ్రస్‌లో ఉన్నారు. దాంతో హేమ చెప్పేది అబద్ధం అని అప్పుడే స్పష్టం అయింది. అయినా కూడా హేమ తాను హైదరాబాద్‌లోనే ఉన్నానంటూ మరో వీడియో వదిలారు. చివరకు బ్లడ్ శాంపిల్స్ పాజిటివ్‌గా రావడంతో ఆమె బండారం బయటపడిరది.డ్రగ్స్ టెస్ట్‌లో హేమకి పాజిటివ్ వచ్చినట్లు పోలీసులు తెలిపారు. హేమతో పాటు డ్రగ్స్ టెస్ట్‌లో మొత్తం 86 మందికి పాజిటివ్ వచ్చినట్లు పోలీసులు ప్రకటించారు. హేమను బాధితురాలుగా పరిగణించే అవకాశముంది.

## మహిళా పారిశుధ్య కార్మికురాలిపై లైంగికదాడి

**మొదటిపేజీ తరువాయి**

అంతటితో ఆగకుండా ఈ తతంగమంతా తన ఫోన్‌లో రికార్డు చేసి.. అవి మళ్లీ మళ్లీ చూస్తూ నేత్రానందం పొందాడు. ఈ క్రమంలో కిషన్ లైంగిక వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. తోటి కార్మికుల ఫోన్‌లో కూడా వీడియోలు ప్రత్యక్షమయ్యాయి. అవన్నీ చూసిన కార్మికులు ఏంటని ప్రశ్నించారు. దీంతో ఎవరికీ చెప్పొద్దంటూ ఒక్కొక్క కార్మికుడికి 10వేల చొప్పున దాదాపు 14 మందికి డబ్బులు ఇచ్చి కామాంధుడు కిషన్ వారి నోరు మూయించాడు. కూకట్‌పల్లి మహిళ ఐఏఎస్ అధికారిణి జోనల్ కమిషనర్ ఉన్న చోట ఈ దారుణం వెలుగు చూసింది. ఆమె పరిధిలో పని చేస్తున్న ఓ మహిళా పారిశుధ్య కార్మికురాలిపై ఇంత దారుణం జరుగుతున్న ఎలాంటి చర్యలు తీసుకోకపోవటం విడ్డురంగా ఉందని మహళా కార్మికులు అంటున్నారు.

## రాష్ట్ర వ్యాప్తంగా సజావుగా ధాన్యం కొనుగోళ్లు

**మొదటిపేజీ తరువాయి**

తెలంగాణ బియ్యానికి మంచి బ్రాండ్ ఏర్పడిరది. ఈ నేపథ్యంలో మరింత జాగ్రత్తలు తీసుకుంటున్నాం. కొనుగోలు కేంద్రాల వద్ద నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు తీసుకున్నామని తెలిపారు. ధాన్యం తరుగు అనేది అవాస్తవం.. కొనుగోలు కేంద్రాల వద్ద క్లీనింగ్ మిషన్లు పెట్టాము. క్లీనింగ్ ఉన్న ధాన్యంలో ఒక్క కిలో కూడా కటింగ్ లేదు. కేంద్ర ప్రభుత్వ నిబంధనల మేరకే ధాన్యం క్లీన్‌గా ఉండాలని ఆదేశాలు ఉన్నాయి. ధాన్యంలో మట్టి, చిన్న రాళ్ళు, డస్ట్ ఉంటే సమస్య వస్తుంది. బకాయిలు ఉన్న మిల్లర్లకు ధాన్యం ఇవ్వలేదు. కొంతమంది మిల్లర్ల వద్ద కోట్ల రూపాయలు పెండిరగ్‌లో ఉన్నాయి. అందుకే వాళ్లకు ధాన్యం ఇవ్వలేదు. నీతినిజాయితీగా పని చేస్తున్నాం. మిల్లర్ల వద్ద డబ్బులు అధికారులు డబ్బులు తీసుకున్నారని ఆరోపణలు చేయడం సరికాదు. ఆధారాలుంటే నిరూపించాలన్నారు. మాపై అసత్య ఆరోపణలు చేయడం వల్ల మాకే కాదు రైతులకు కూడా ఇబ్బంది అవుతుంది. ఆధారాలు లేని అవాస్తవాలు ప్రచారం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం అని చౌహాన్ హెచ్చరించారు.

## ఛత్తీస్‌ఘడ్ ఎన్‌కౌంటర్‌లో భారీ ఎన్‌కౌంటర్

**మొదటిపేజీ తరువాయి**

ఇప్పటికే ఏడుగురు నక్సల్స్ మరణించగా, 12 మంది నక్సలైట్లు గాయపడే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మృతుల సంఖ్య మరింత పెరిగే ఛాన్స్ ఉంది. నారాయణపూర్ బీజాపూర్ జిల్లా సరిహద్దుల్లో ప్లాటూన్ నంబర్ 16, ఇంద్రావతి ఏరియా కమిటీకి చెందిన నక్సలైట్లు సంచరిస్తున్నారనే సమాచారంతో భద్రతా బలగాలు సెర్చ్ ఆపరేషన్ ప్రారంభించాయి. ఈ సమయంలోనే ఇరు వర్గాల మధ్య ఎదురుకాల్పులు చోటు చేసుకున్నాయి. ఈ ఏడాది ఇప్పటి వరకు 100కు పైగా నక్సలైట్లు ఎన్‌కౌంటర్లలో మరణించారు. రెండు వారాల క్రితం బీజాపూర్ పిడియా గ్రామ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 12 మంది మావోయిస్టులు మరణించారు. అంతకుముందు ఏప్రిల్ 16న కాంకేర్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఏకంగా 29 మంది నక్సలైట్లు మరణించారు.

## బుద్ధుని సందేశం ఎప్పటికీ అవసరం

**మొదటిపేజీ తరువాయి**

సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. గొప్ప క్షేత్రాన్ని సందర్శించిన అనుభూతి కలిగిందని తెలిపారు. ప్రతి పనిని ధ్యానంగా చేయాలన్న సూచనలో చాలా అర్థం ఉందని ఈ సూక్తిలో నుంచి ఎంతో స్ఫూర్తిని పొందారని చెప్పారు. ఏ పని అయినా తాను ఎంతో ధ్యానంగా చేస్తానని స్పష్టం చేశారు. ధ్యాన మందిరం కోసం స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ నుంచి నిధులు మంజూరు చేస్తానని అన్నారు. ఒక పాఠశాలను నిర్వహించాలని తాను కోరుతున్నానని చెప్పారు. సమాజంలో అసహనం, అసూయ పెరిగిపోతున్నాయని అన్నారు. సమాజంలో స్పర్థలు, ఉద్వేగాలు పెరిగేలా వాతావరణం నెలకొని ఉందన్నారు. బుద్ధుని సందేశం దేశానికి ఇప్పుడు ఎంతో అవసరమన్నారు. బుద్ధుడి సందేశాన్ని సమాజంలో ప్రతి ఒక్కరికి చేరవేయడానికి అవసరమైన సహాయాన్ని అందిస్తామని తెలిపారు. ఈ ప్రభుత్వం మీది... అన్ని రకాల సహాయ సహకారాలు ఉంటాయని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.

## ఎన్నికలపై ఉన్న ధ్యాస, ధాన్యం కొనుగోళ్లపై ఏదీ

### - ధాన్యం సేకరణ నత్తనడకన సాగడం దారుణం
### - బీబీనగర్‌లో ఐకెపి కేంద్రాలు పరిశీలించిన కిషన్ రెడ్డి

భువనగిరి: సీఎం రేవంత్‌రెడ్డికి రైతులకంటే ఎన్నికలే ముఖ్యంగా మారాయని కేంద్ర మంత్రి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి విమర్శించారు. ఐకేపీ కేంద్రాల్లో కనీస సౌకర్యాలు లేవని, 45 రోజులుగా ధాన్యం వస్తున్నా.. కొనుగోలు పక్రియ వేగంగా జరగడం లేదని ఆరోపించారు. భువనగిరి నియోజకవర్గం బీబీనగర్ మండలంలోని రాఘవపూర్, రుద్రవెల్లి గ్రామాల్లోని ఐకేపీ కొనుగోలు కేంద్రాలను కేంద్రమంత్రి గురువారం సందర్శించారు. కొనుగోళ్ల తీరుతోపాటు పీఏసీఎస్ కేంద్రంలో ధాన్యం కుప్పలను పరిశీలించారు. కొనుగోలు ఆలస్యం కావడానికి గల కారణాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఈ పక్రియ నత్తనడకన సాగుతుండటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోలు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. గతంలో ఈ విషయంలో భారాస మోసం చేసింది. అదే దారిలో హస్తం పార్టీ నడుస్తోంది. రైతుల పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తోంది. గతంలో కేసీఆర్ 'వరి వేస్తే ఉరి' అన్నారు. దొడ్డు వడ్లు సాగు చేస్తే బోనస్ ఇవ్వబోమని ఇప్పుడు రేవంత్‌రెడ్డి చెబుతున్నారు. ఇదేనా ఇందిరమ్మ రాజ్యం? అన్నదాతలకు రుణమాఫీ లేదు.. బోనస్ లేదు. కాంగ్రెస్ సర్కారు తీరుతో బ్యాంకర్లు రైతులకు రుణాలు ఇవ్వడం లేదు. దేవుడి మీద ఒట్టు పెడితే వ్యవసాయదారులకు న్యాయం జరగదు. నరేంద్ర మోదీ ప్రభుత్వం ప్రతి గింజ కొనడానికి సిద్ధంగా ఉంది' అని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. రైతుల్లో వ్యతిరేకతను మూటగట్టుకునేందుకు భారాసకు పదేళ్లు పడితే... కాంగ్రెస్‌కు 5 నెలలే పట్టింది. దొడ్డు వడ్ల రైతులకు అన్యాయం చేస్తే భాజపా సహించదు. తడిసిన, మొలకెత్తిన ధాన్యాన్ని బేషరతుగా కొనుగోలు చేయాలి. రూ.2 లక్షల రుణమాఫీ చేయాలి. బ్యాంకర్లు రుణాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలి. ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కాంగ్రెస్ నెరవేర్చలేదు. కానీ, ఆ పార్టీ నేతలు దిల్లీకి సూట్‌కేస్‌లు మోసుకెళ్తున్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే గద్దె దిగాలని కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు.

## జూన్ 5 తరవాత బీఆర్ఎస్ దుకాణం బంద్



**మొదటిపేజీ తరువాయి**

కేటీఆర్ బచ్చా అని.. తండ్రి పేరు చెప్పుకుని మంత్రి అయ్యారని ఎద్దేవా చేశారు. కానీ, రేవంత్ రెడ్డి ఇండిపెండెంట్‌గా గెలిచి లీడర్ అయ్యారని పేర్కొన్నారు. రేవంత్ వయసులో పోలిస్తే కేటీఆర్ చిన్న పిల్లాడు అని వ్యాఖ్యానించారు. సిరిసిల్లలో కేకే మహేందర్ రెడ్డి పొట్ట కొట్టి కేటీఆర్ ఎమ్మెల్యే అయ్యాడని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి విమర్శించారు. పార్లమెంట్ ఎన్నికల రిజల్ట్స్ తరువాత బీఆర్ఎస్ భూస్థాపితం అవడం ఖాయం అని అన్నారు. మేడిగడ్డ మాదిరిగానే బీఆర్ఎస్ పార్టీ కూలిపోవడం ఖాయం అన్నారు. కేసీఆర్ కూతురు కవిత చేసిన పనికి రాష్ట్రం పరువు పోతోందని వ్యాఖ్యానించారు. 5వ తేదీ నుంచి బీఆర్ఎస్ కార్యకర్తలే కేటీఆర్, హరీష్ రావునితరిమి కొడుతారని అన్నారు. నందినగర్ నుండి కారులో న్యూట్రల్‌లో వెళ్లినా అసెంబ్లీకి చేరుకోవచ్చునని.. కట్టె పట్టుకొని అసెంబ్లీకి రాలేదు కానీ, బీజేపీ కోసం కెసిఆర్ బస్సులో తిరిగారని కేసీఆర్‌పై విమర్శలు గుప్పించారు. అసలు తెలంగాణ కోసం కొట్లాడిరది తామేనని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీకి రెండు మూడు స్థానాల్లో డిపాజిట్ వస్తుందని.. అన్ని స్థానాల్లో ఓడిపోతుందని మంత్రి కోమటి రెడ్డి జోస్యం చెప్పారు. 12 రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ లేకుండా పోతుందన్నారు. బీఆర్ఎస్ పార్టీకి లీడర్, క్యాడర్ లేకుండా పోతారని అన్నారు. 5వ తేది తర్వాత తెలంగాణ భవన్‌కి తాళం వేసుకోవాల్సి వస్తుందన్నారు. కవితకు బెయిల్ రావట్లేదని కేటీఆర్ పూర్తిగా ఫ్రస్టేషన్‌లోకి వెళ్లారని.. అందుకే ఇష్టారీతిన తమ ప్రభుత్వంపై కారుకూతలు కూస్తున్నారంటూ కేటీఆర్‌పై మంత్రి కోమటిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలకు ఉచిత బస్సు ఇస్తున్నందుకు మా రేవంత్‌ని తిడుతున్నావా? 500 రూపాయలకు సిలిండర్, ఉచిత విద్యుత్ ఇవ్వడమే మేం చేస్తున్న పాపమా? హాస్టల్స్, పేదవారికి ఇచ్చే ఉచిత బియ్యం పూర్తిగా సన్నబియ్యం ఇద్దామనుకోవడం తప్పా? మేం ఇచ్చిన నోటిఫికేషన్ కాంగ్రెస్ క్లెయిమ్ చేసుకుంటుంది అంటున్నావ్. మరి మీరే ఉద్యోగాలు ఎందుకు ఇవ్వలేకపోయారని ప్రశ్నించారు. మా ముందు చూపుతోనే హైదరాబాద్ అభివృద్ధి జరిగింది. కేసీఆర్ చేసిన పనికి మూడు డ్యాములు కొట్టుకొని పోయే ప్రమాదం ఉందని నిపుణులు చెప్తున్నారు. కాళేశ్వరం పేరుతో కోట్ల రూపాయలు వృధా చేశారు. వైన్ షాపుల పేరు మీద కేసీఆర్ నాన్ రిఫండబుల్ పైసలు గుంజిండు. ఏకకాలంలో రుణమాఫీ చేయబోతున్నాం. మల్లన్నపై కేసులు ఉన్నాయని అంటున్నావ్.. మీ చెల్లిపై 8000 పేజీల ఛార్జ్ షీట్ పై ఏమంటావ్ కేటీఆర్? మహేశ్వర్ రెడ్డి ఏం పైరవీ చేసుకొని పదవి తెచ్చుకున్నారు? ఆయన పేరు పలకాలంటే సిగ్గుగా ఉంది?' అని కేటీఆర్‌పై తీవ్రస్థాయిలో ఫైర్ అయ్యారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. తెలంగాణ బీజేఎల్పీ నాయకుడు ఏలేటి మహేశ్వర్ రెడ్డిపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తీవ్రస్థాయిలో ఫైర్ అయ్యారు. ఈ డిపార్ట్‌మెంట్‌కి వెళ్లినా మహేశ్వర్ రెడ్డి ఆర్టీఐ అప్లికేషన్లే ఉంటున్నాయని అన్నారు. బ్లాక్ మెయిల్ చేసి పైసలు సంపాదించాలని మహేశ్వర్ రెడ్డి ప్రయత్నం చేస్తున్నారని మంత్రి కోమటి రెడ్డి ఆరోపించారు. ఆర్టీఐలు కోరుతున్న మహేశ్వర్ రెడ్డి.. నిర్మల్ నియోజకవర్గానికి ఏం కావాలని ఒక్కసారైనా అడిగారా? అని మంత్రి ప్రశ్నించారు. ఇకపోతే జిల్లాల్లో మున్సిపాలిటీల అనుమతులు లేకుండానే భారాస కార్యాలయాలు నిర్మించారు. ప్రభుత్వ ఆస్పత్రుల భవనాలు 14 అంతస్తులు మించరాదని నిబంధనలు చెబుతున్నాయి. ఎల్బీనగర్ ఆస్పత్రి స్థలానికి ఎన్‌వోసీ లేకుండా నిర్మాణం చేపట్టారు. అందెశ్రీ గీతాన్ని రాష్ట్ర గీతంగా ప్రకటించాలని గత ప్రభుత్వాన్ని కోరాం. ఆడిటోరియానికి కాళోజీ పేరు పెట్టాలంటే పెట్టలేదు. నల్గొండ జిల్లాకు ఎస్ఎల్‌బీసీ సొరంగం మంజూరు చేయిస్తే.. భారాస ప్రభుత్వం నిలిపివేసిందని విమర్శలు చేశారు. ఇచ్చిన హామీలను ప్రాధాన్య క్రమంలో నెరవేర్చుకుంటూ వెళ్తున్నామని, వేసవిలో వడగళ్ల వాన కారణంగా పంటనష్టం జరిగితే రైతులకు రూ.1500 కోట్ల పరిహారం చెల్లించినట్లు వెల్లడించారు.

## బాండ్ పేపర్లు రాసిచ్చి..ఇంత దగానా

**మొదటిపేజీ తరువాయి**



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు బాండ్ పేపర్‌పై రాసిచ్చి.. వడ్లకు బోనస్ ఇస్తామని ఇవాళ సన్నాలకు మాత్రమే ఇస్తామని ఇవాళ సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని అన్నారు. ఆరోజు మీరు రాసిచ్చిన బాండ్ పేపర్‌పై సంతకాలు పెట్టారు కదా? మీరు సంతకాలు పెట్టి.. నమ్మబలికి బాండ్ పేపర్లు ఇచ్చి.. చేతుల్లో పట్టుకొని ఇవాళ వడ్లకు బోనస్ ఏమందంటే చేతులెత్తేస్తున్నారు' అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇవాళ జగిత్యాల జిల్లాలో రైతులతో, వ్యవసాయశాఖ అధికారులతో మాట్లాడితే జిల్లా పరిధిలో 2.97లక్షల ఎకరాల్లో యాసంగిలో వడ్ల పండితే.. 2.80లక్షల ఎకరాల్లో దొడ్డు వడ్లే ఉన్నయ్. మిగితా 17వేల ఎకరాల్లో సన్నాలు సాగు చేశారు. అవి కూడా ఇంటిమందం సన్నాలు తిండిగింజల కోసం సాగు చేశారు. దానికి మీరు బోనస్ ఇచ్చేది ఏందీ? లక్ష్మారెడ్డి అనే రైతుతో మాట్లాడితే మా జగిత్యాలలో జైశ్రీరామ్ అనే సన్నవడ్లకు బయట రూ.2800`రూ.3వేలు కొనుగోలు చేస్తున్నరు. గవర్నమెంట్ ఇచ్చేది ఏందీ? ప్రైవేటులోనే కొనుగోలు చేస్తున్నారు. అందువల్ల రూ.500 కోసం ప్రభుత్వానికి అమ్మనే అమ్మరు. ఇదంతా మోసం ఉన్నది అని రైతు లక్ష్మారెడ్డి చెబుతూ వాపోతున్నరు. వాస్తవానికి దొడ్డు రకమైతే 25`30 క్వింటాళ్లు పండుతయ్. సన్న రకాలైతే 10`15 క్వింటాళ్లు పండుతయ్. దాదాపు పది క్వింటాళ్ల వరకు దిగుబడి తక్కువ. రోగాలు, పెట్టుబడి, నెలరోజుల కాలం ఎక్కువ. మన ప్రాంతంలో రైతులు పండిరచేది రూపాయికి 90 పైసలు దొడ్డు రకమే ఎక్కువ. మరి సన్నాలకు బోనస్ ఇస్తామంటే.. రైతులను మోసం చేయడం, దగా చేయడం.. రైతులను గుండెలపై తన్నడం తప్ప ఇంకోటి లేదు' అన్నారు. ఈ రైతులే చెబుతున్నరు ఈ కాంగ్రెస్ గవర్నమెంట్ మమ్మల్ని మోసం చేస్తున్నది. అంటే ఇవాళ రైతులను అవమానపరుస్తున్నారని అంటూ నిలదీశారు. రైతులందరూ ముక్తకంఠంతో చెబుతున్నరు. మేమందరం హైదరాబాద్‌కు వస్తాం. పోరాటానికి సిద్ధంగా ఉన్నాం. రూ.500 బోనస్ ఇవ్వాల్సిందేనని చెబుతున్నరు. దీనిపై స్పందించాలని అన్నారు. మొన్న లోక్‌సభ ఎన్నికల సమయంలో డబ్బాలో ఓటుపడేదాక ఏమీ మాట్లాడలేదు. ఇప్పుడు సన్నాలకే బోనస్ ఇస్తామని సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు. రైతులను మోసం చేస్తున్నరు. మంత్రులు మేల్కొనాలి. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చి తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఇదిలావుంటే వనపర్తిలో భారాస నేత శ్రీధర్ హత్య ఘటనను హరీశ్‌రావు ఈ సందర్భంగా ఖండిరచారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 5 నెలల్లోనే దాడులు పెరిగాయని ఆరోపించారు. కొల్లాపూర్ నియోజకవర్గంలోనే ఇద్దరు భారాస నేతలు హత్యకు గురయ్యారని మండిపడ్డారు. ప్రశ్నించే గొంతుకలను కాంగ్రెస్ ప్రభుత్వం భయపెట్టలేదని స్పష్టం చేశారు.

## భారత్‌ను విభజించి రెండు ముస్లిం దేశాలు చేసిన కాంగ్రెస్

హర్యానాలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ రిజర్వేషన్లపై సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్, ఇండియా కూటమి నాయకులు దేశం కన్నా వారి ఓటుబ్యాంకు ముఖ్యమని, ఈ వ్యక్తులు తమ ఓటు బ్యాంకు కోసం దేశాన్ని విభజించారని, వారు ఇండియాను విభజించి రెండు ముస్లిం దేశాలను సృష్టించారని అన్నారు. కలకత్తా హైకోర్టు 2010 తర్వాత జారీ అయిన ఓబీసీ సర్టిఫికేట్లను రద్దు చేసింది. ఈ విషయంలో పశ్చిమ బెంగాల్‌లోని తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వంపై మోడీ విరుచుకుపడ్డారు. పశ్చిమ బెంగాల్‌లో వారు రాత్రికి రాత్రే ముస్లింలకు, చొరబాటుదారులకు ఓబీసీ సర్టిఫికేట్లు జారీ చేశారు. గత 10`12 ఏళ్లలో ముస్లింలకు జారీ చేసిన అన్ని ఓబీసీ సర్టిఫికేట్లను హైకోర్టు రద్దు చేసింది. కలకత్తా హైకోర్టు నిర్ణయాన్ని సీఎం మమతా బెనర్జీ అంగీకరించడం లేదని, వారు ఓబీసీ రిజర్వేషన్లను ముస్లింలకు ఇవ్వాలని కోరుకుంటున్నారు. ఇది ఇండియా కూటమి మనస్తత్వం అని ప్రధాని మోడీ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్, టీఎంసీ, ఇతర ఇండియా కూటమికి చెందిన పార్టీలు వారి ఓటు బ్యాంకుకు మద్దతు ఇస్తున్నాయని, అయితే మోడీ జీవించి ఉన్నంత వరకు దళితులు, గిరిజనుల రిజర్వేషన్లను ఎవరూ లాక్కోలేరని మీకు భరోసా ఇస్తున్నానని మోడీ అన్నారు. ఇది రాజకీయ ప్రసంగం కాదని, అణగారిన వారి హక్కులకు తాను ఇచ్చే హామీ అని అన్నారు. 2010 తర్వాత పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ఇచ్చిన అన్ని ఓబీసీ సర్టిఫికేట్లను కలకత్తా హైకోర్టు బుధవారం రద్దు చేసింది. 1993 చట్టం ప్రకారం క్షఃఅల కొత్త జాబితాను సిద్ధం చేయాలని పశ్చిమ బెంగాల్ వెనుకబడిన తరగతుల కమిషన్‌ను కోర్టు ఆదేశించింది. దాదాపుగా 5 లక్షల ఓబీసీ సర్టిఫికేట్లు రద్దయ్యాయి. 2010 తర్వాత ఓబీసీ కోటా కింద ఉద్యోగాల్లో ఉన్నవారు, వాటిని పొందే పక్రియలో ఉన్న వారు కోటా నుంచి మినహాయింపబడరు. వారి ఉద్యోగాలపై ఎలాంటి ప్రభావం ఉండదు. కలకత్తా హైకోర్టు తీర్పు తర్వాత, ఈ తీర్పును అంగీకరించ బోమని సీఎం మమతా బెనర్జీ అన్నారు.

## గ్రామాల్లో నిరుపయోగంగా మరుగుదొడ్లు

**మొదటిపేజీ తరువాయి**





దీంతో నిర్మాణానికి రూ. కోట్లు వ్యయం చేసినా ప్రయోజనం లేకుండా పోయింది. పెద్దపల్లి జిల్లాలోని 266 గ్రామపంచాయతీల్లో నాలుగేళ్ల క్రితం సామూహిక మరుగు దొడ్ల ను నిర్మించారు. స్వచ్ఛ భారత్ మిషన్ కింద ఒక్కో యూనిట్ కి రూ.1.75 లక్షల చొప్పున డీఎంఎఫ్టి నిధులు మంజూరు చేశారు. 266 పంచాయతీల్లో 268 సామూహిక మరుగుదొడ్లకు రూ. 4.61 కోట్ల నిధులు ఖర్చు చేశారు. గ్రామాల్లో సొంతగా మరుగుదొడ్లు నిర్మించుకునేందుకు స్థలం లేని, ఇతర గ్రామాల నుంచి వచ్చే వారికోసం ఈ సామూహిక మరుగుదొడ్లను నిర్మించారు. మహిళలు, పురుషులకు ప్రత్యేకంగా గదులు ఏర్పాటు చేశారు. వీటి నిర్వహణ బాధ్యతను గ్రామపంచాయతీలకు అప్పగించారు. ఆరంభ శూరత్వం అన్నట్లు నిర్మించిన తొలినాళ్లలో కొంత పర్వాలేదనిపించినా తర్వాత వీటి నిర్వహణను పంచాయతీలు విస్మరించాయి.

పారిశుధ్య కార్మికుల కొరత, అధికారుల నిర్లక్ష్యంతో సామూహిక మరుగుదొడ్లు నిర్వహణ లోపంతో కంపుగా మారాయి. దీంతో వీటిలో అడుగు పెట్టేందుకే వెనుకాడే పరిస్థితి తలెత్తింది. నేపథ్యంలోనే చాలా చోట్ల మరుగున పడిపోయి కనిపిస్తున్నాయి. తలుపులు విరిగి, గదులు చెత్తాచెదారంతో నిండిపోయాయి. పలు చోట్ల సామూహిక మరుగు దొడ్ల చుట్టూ పిచ్చి మొక్కలు పెరిగి ఉనికి కోల్పోతున్నాయి. అయినప్పటికీ వీటి గురించి పట్టించుకునే వారు కరువయ్యారు. నిర్వహణ లోపంతో సామూహిక మరుగుదొడ్లు వినియోగించుకునేందుకు ప్రజలు అయిష్టత వ్యక్తం చేస్తున్నారు. అడుగుపెడితే ముక్కు మూసుకునే పరిస్థితి ఉంటే వాటిలోకి ఎలా వెళ్లేదని గ్రామాల్లో స్థానికులు ప్రశ్నిస్తున్నారు. గతంలో మాదిరిగానే బహిరంగ ప్రదేశాల్లో కాలకృత్యాలు తీర్చుకుంటున్నారు. దీంతో సామూహిక మరుగుదొడ్లను నిర్మించిన ఉద్దేశం నెరవేరకుండా పోతుంది

### నిర్మాణంలో నాణ్యత లోపం

జిల్లాలోని 266 గ్రామపంచాయతీల్లో ఒక్కో యూనిట్ చొప్పున సామూహిక మరుగుదొడ్లు నిర్మించారు. పంచాయతీ పాలకవర్గాలే నిర్మాణాలు చేపట్టాయి. ఇంజనీరింగ్ అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల సామూహిక మరుగుదొడ్ల నిర్మాణాల్లో నాణ్యత కొరవడింది. నాసిరకం పనులతో చాలా చోట్ల గోడల పై పగుళ్లు తేలాయి. పైకప్పులు, తలుపులు దెబ్బతిన్నాయి. ఓవైపు నాణ్యత లోపం మరోవైపు నిర్వహణ లేక సామూహిక మరుగుదొడ్లు అధ్వాన దశకు చేరాయి. నిర్మాణానికి రూ. కోట్లు గుమ్మరించినా నిరుపయోగంగా మారాయి. ఫలితంగా గ్రామాల్లో స్వచ్ఛత ప్రశ్నార్థకంగా మారింది.

## కార్మికుడికి సర్వర్ కష్టాలు..

**మొదటిపేజీ తరువాయి**



దీంతో రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది సంఖ్యలో కార్మికుల దరఖాస్తులు పెండిరగ్‌లో పడిపోయ్యాయి. అంతేకాకుండా మీ సేవా కేంద్రాల నుంచి వెళ్లిన కొద్దిపాటి దరఖాస్తులు కూడా కార్మిక శాఖ కార్యాలయాల్లో కూడా ఈ వెబ్‌సైట్ మొరాయించడంతో సదరు కార్మిక శాఖ అధికారులు దరఖాస్తులను పెండిరగ్‌లో ఉంచడంతోపాటు తిరస్కరిస్తున్నారు. దీంతో రాష్ట్రంలో పనిచేస్తున్న భవన నిర్మాణం మరియు ఇతర నిర్మాణ రంగాల్లో పనిచేస్తున్న లక్షలాది మంది కార్మికులు సంక్షేమ ఫలాలను పొందకుండానే తీవ్రనష్టాన్ని చవిచూడాల్సిన పరిస్థితి ఏర్పాడిరది.

### 34వేల దరఖాస్తులు పెండింగ్‌లోనే ?

రాష్ట్రంలోని భవన నిర్మాణ మరియు ఇతర నిర్మాణ రంగాల్లో పనిచేసే కార్మికులు ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాల లబ్దిపొందాలంటే మొదటగా కార్మిక శాఖ పరిధిలోని భవన నిర్మాణ మరియు ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు నుండి గుర్తింపు కార్డు పొందాల్సి ఉంటుంది.ఇలా పొందిన గుర్తింపు కార్డును ప్రతి 5 ఏళ్లకు ఒక్కసారి రెన్యూవల్ చేసుకోవాల్సి ఉంటుంది. ఇలా గుర్తింపు కార్డులు పొందిన కార్మికులతోపాటు వారి కుటుంబ సభ్యులకు ప్రభుత్వం నుండి సంక్షేమ పథకాలను పొందే అవకాశం ఉంటుంది. ఇలా గుర్తింపుకార్డును కార్మిక శాఖ సూచించిన ఆధారాలను జత చేస్తూ మీసేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.వీటితోపాటు సంక్షేమ పథకాల లబ్దిపొందాలన్న మీసేవా కేంద్రాల్లోనే ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఇదిలా ఉండగా ఈ ఏడాది ప్రారంభం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా 1.03లక్షల మంది కార్మికులు కొత్త గుర్తింపు కార్డుతో పాటు రెన్యూవల్ గుర్తింపు కార్డు కోసం మీసేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకున్నారు. అందుల్లో ఇప్పటి వరకు 68500 దరఖాస్తులకు మాత్రమే కార్మిక శాఖ అధికారులు ఆమోద ముద్ర వేశారు. మరో 34400 దరఖాస్తులు పెండిరగ్‌లో ఉండిపోయ్యాయి.దీంతో పెండిరగ్ దరఖాస్తులను ఆమోదించాలని దరఖాస్తు చేసుకున్న కార్మికులు కార్మిక శాఖ కార్యాలయాల చుట్టు ప్రదక్షణాలు చేస్తున్నారు. ఇదేమటని కార్మికులు ప్రశ్నిస్తే సంక్షేమ బోర్డు వెబ్‌సైట్ మొరాయిస్తోందని అందుకే పెండిరగ్‌లో దరఖాస్తులను ఉంచామని సమాధారం చెప్పడం సంబంధిత శాఖ అధికారుల వంతు అయ్యింది. కాగాగుర్తింపు కార్డులను పొందేందుకు పనులు వదులుకుని నెలల తరబడి కార్మికులు కార్మికశాఖ కార్యాలయాల చుట్టు తిరగడం కార్మికుల వంతైంది. దీంతో కార్మికులు పనులకు వెళ్లకపోవడంతో కుటుంబ ఆర్థిక పరిస్థితి మరింత దిగజారే పరిస్థితి ఏర్పాడిరది. ఇదిలా ఉండగా వెబ్‌సైట్ మొరాయించడంతో మహబూబ్‌నగర్ మొదటి ఏఎల్‌ఓ పరిధిలో 1392 గుర్తింపు కార్డుల దరఖాస్తులు పెండిరగ్‌లో ఉండగా రెండవ ఏఎల్‌ఓ పరిధిలో 157 దరఖాస్తులు పెండిరగ్‌లో ఉన్నాయి.

### ఏళ్ల తరబడి దరఖాస్తులు కార్యాలయాలకే అంకితం ?

రాష్ట్ర ప్రభుత్వం కార్మికులు అందిస్తున్న సంక్షేమ పథకాల లబ్దిపొందాలంటే ఏళ్ల తరబడి నిరీక్షణ చేయాల్సిందే అనే విధంగా కార్మిక శాఖ అధికారుల పనితీరు తయారైంది. కార్మక సంక్షేమ బోర్డులో గుర్తింపు పొందిన భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వం పలు సంక్షేమ ఫలాలను అందిస్తోంది. కార్మికుల పిల్లల పెళ్లిళ్లకు ఆర్థిక సహాయం అందించడం, కార్మికులకు ప్రమాదం జరిగి ప్రాణాలు కోల్పోయిన లేదా శాశ్వతంగా అంగవైకల్యం ఏర్పాడిన వారికి ప్రభుత్వం రూ.6లక్షల వరకు ఆర్థిక సహాయాన్ని అందిస్తోంది. పలు రకాలుగా కార్మికులకు ఆర్థిక సహాయం చేస్తూ అండగా నిలుస్తోంది. కాగా లబ్దిపొందేందుకు మీసేవా కేంద్రాల చుట్టు నెలల తరబడి దరఖాస్తు చేస్తూ కార్మిక శాఖ అధికారులకు అందిస్తున్నారు. కాగా వెబ్‌సైట్ రావడం లేదనే కారణాన్ని చూపిస్తూ వచ్చిన దరఖాస్తులను సదరు కార్మిక శాఖ అధికారులు ఏళ్ల తరబడి లబ్దిదారుల దరఖాస్తులను పరిష్కరించకుండా నిర్లక్ష్య చేస్తున్నరనే ఆరోపణలు ఉన్నాయి. దీంతో ఈ 5 ఏళ్ల కాలంలో రాష్ట్రంలో లక్షకుపైగా లబ్దిదారుల దరఖాస్తులు పెండిరగ్‌లో ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో కార్మికులు సకాలంలో లబ్దిపొందకుండా నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పాడిరది. ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి సమస్యను పరిష్కరించాలని కార్మికులు కోరుతున్నారు.

# కూలీల హాజరు పెంచి ఉపాధి హామీ లక్ష్యం పూర్తి చేయాలి

## ఉపాధి హామీ పనులపై అధికారులతో సమీక్షించిన పంచాయతీరాజ్ శాఖ ప్రత్యేక కమిషనర్ షఫియుల్లా



**పెద్దపల్లి ప్రతినిధి, మే23 (నినాదం న్యూస్)** ఉపాధి హామీ పథకం క్రింద కేటాయించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ ప్రత్యేక కమిషనర్ షఫియుల్లా స్పష్టం చేశారు. గురువారం పెద్దపల్లి కలెక్టరేట్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణశ్రీ తో కలిసి జిల్లాలో జరుగుతున్న ఉపాధి హామీ పనుల పై సంబంధిత అధికారు లతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన ఉపాధి హామీ పనుల లక్ష్యాలు, కూలీల హాజరు , మొక్కల పెంపకం వివరాలు, స్వచ్ఛ భారత మిషన్, గ్రామాలలో పారిశుధ్య చర్యలు, తదితర వివరాలను మండలాల వారీగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ వేసవి దృష్ట్యా ఉపాధి హామీ పని ప్రదేశాల వద్ద కూలీల కోసం అవసరమైన కనీస వసతులు కల్పించాలన్నారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు, త్రాగునీరు, నీడ సౌకర్యం కల్పించాలన్నారు. ప్రతి మండలానికి ఉపాధి హామీ పథకం క్రింద కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, సమన్వయంతో పనిచేసి లేబర్ టర్న్ ఔట్ పెంచాలని ఆదేశించారు కూలీలకు 100 శాతం చెల్లింపులు చేయాలన్నారు. ఉపాధి హామీ పనులు పూర్తి చేయడంలో అధికారులు పోటీతత్వంతో పనిచేయాలని ఆయన పేర్కొన్నా రు. ఉపాధి హామీ పనులలో 60 శాతం వరకు వ్యవసాయ ఆధారిత వసతుల కల్పన పనులు చేపట్టా లని ఆయన తెలిపారు. ఫార్మ్ పాండ్స్, ఫిష్ పాండ్స్, నర్సరీ ప్లాంటే షన్, భూ అభివృద్ధి పనులు, కాల్వలో చెత్త తొలగింపు వంటి పను లపై దృష్టి సారించాలని అన్నారు. ఎన్నికల కోడ్ ముగిసే నాటికి మంజూరు చేసిన ఉపాధి హామీ పనులు మొత్తం పూర్తి చేయాలని తెలిపారు. మానవాళి మనుగడకు మొక్కలు పెంపకం అవసరమన్నారు. రాబోయే వర్షా కాలంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలన్నారు. మొక్కల పెంపకం కోసం అనువైన స్థలాలను ఎంపిక చేయాలన్నారు. భూగర్భ జలాలను పెంచాలని, జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామంలో ఇంకుడు గుంతలను ఏర్పాటు చేయాలన్నారు. గ్రామాలలో ఏర్పాటు చేసిన సెగ్రిగేషన్ షెడ్లను అవసరమైన చోట విస్తరించాలని అధికారులకు సూచించారు. ప్లాస్టిక్ చెత్త నిర్వహణకు స్వశక్తి మహిళా సంఘాలు గ్రామ సంఘాలచే ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్ ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించాలని షఫీయుల్లా రన్నారు. గ్రామాలలో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, గ్రామాలలో రోడ్లపై చెత్త ఉంటే సంబంధిత పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. మండల స్థాయి అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ పరిశుభ్రంగా లేని గ్రామాల్లోని అధికారులపై చర్యలు తీసుకొని స్పష్టమైన మెసేజ్ పంపాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో డీఆర్డీవో రవీందర్, డీపీఓ ఆశ లత, జిల్లా ప్రజా పరిషత్తు సీఈవో నరేందర్ , స్టేట్ ప్రోగ్రాం మేనేజర్ మురళి, ఎంపీడీవోలు, మండల పంచాయతీ అధికారులు, ఏపీవోలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



# తీన్మార్ మల్లన్నను గెలిపించండి

## వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల



**డోర్నకల్, మే 23 (నినాదం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలిపిం చాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. గురువారం ఉమ్మడి వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న విజయాన్ని ఆకాంక్షిస్తూ సన్నాహక సమావేశాన్ని మరిపెడ పట్టణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ, ఇటీవల ముగిసిన అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికలలో కష్టపడి పనిచేసి కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పనిచేసిన నాయకులు, కార్యకర్తలు ఈ ఎమ్మెల్సీ ఉపఎన్నికలో కూడా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపు కోసం వంద శాతం కృషి చేయాలని కోరారు. గత దశాబ్ద కాలంగా కేంద్రంలో బిజెపి,రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వాలు రాష్ట్ర ప్రజలకు చేసింది ఏమీ లేదని విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ పార్టీకి గత అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని, రాబోవు పార్లమెంటు ఎన్నికల ఫలితాలు కూడా కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉండనున్నాయని, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని తేల్చిచెప్పారు. మేధావులు, పట్టభద్రులు ఎమ్మెల్సీ ఉపఎన్నికలో కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు అనుకూలంగా ఉన్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు ఎమ్మెల్సీ ఓటర్లను కలిసి వాస్తవాలు తెలియజేసి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించేందుకు కృషి చేయాలని కోరారు. తీన్మార్ మల్లన్న శాసన మండలిలో ఉన్నట్లయితే గత ప్రభుత్వంలో ప్రజా సమస్యలపై గలమెత్తిన విధంగానే కాంగ్రెస్ ప్రభుత్వంలోని లోటుపాట్లను ఎత్తి చూపి సరిచేస్తారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చినవిధంగా ఆరు గ్యారంటీలను తప్పక అమ లు చేస్తుందని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పంద్రాగస్టు నాటికి రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తుందని హామీ ఇచ్చారు. గత పదేళ్లుగా రాష్ట్రాన్ని అన్నివిధాలుగా సర్వనాశనం చేసిన కేసీఆర్ కుటుంబం, ఐదు నెలలకే కాంగ్రెస్ ప్రభుత్వం అద్భుతాలు చేయాలని ఆశించడం అత్యాశేనన్నారు.రాష్ట్రంలో సన్న వడ్ల సాగును పెంచేందుకే సన్నరకం ధాన్యానికి 500 రూపాయలు బోనస్ ను ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు.రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను పెంచామని, అదేవిధంగా తడిచిన, మొలకెత్తిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వమే కొంటుందని, రైతులు దిగాలు చెందవద్దని హామీ ఇచ్చారు.

**కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం: ప్రభుత్వ విప్ రాంచంద్రునాయక్**

దేశంలోని సబ్బండ వర్గాలు అభివృద్ధి చెందాలంటే కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోతు రాంచంద్రనాయక్ అన్నారు. మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం నిరుపేదలను నిర్లక్ష్యం చేస్తూ,కార్పోరేట్ శక్తులకే కొమ్ముకాస్తుందని ఆరోపించారు. ఎమ్మెల్సీ ఉపఎన్నికలలో పట్టభద్రులు ఆలోచించి కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలని కోరారు. గత పదేళ్లుగా తీన్మార్ మల్లన్న రాష్ట్ర ప్రజల పక్షాన సమస్యలపై పోరాడుతున్నారని గుర్తు చేశారు. ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పరిధిలోని ముప్పై నాలుగు నియోజకవర్గాల్లో డోర్నకల్ నియోజకవర్గంలో తీన్మార్ మల్లన్నకు అత్యధిక మెజార్టీ వచ్చేలా కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని, ఎమ్మెల్సీ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న విజయం సాధిస్తేనే విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని తెలిపారు.

**ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిలా పనిచేస్తా : కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న**

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలలో తనను గెలిపిస్తే ప్రజా సమస్యల పట్ల ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిలా పని చేస్తానని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న అన్నారు. ఎమ్మెల్సీ ఉప ఎన్నికలలో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. గత రెండు ఎన్నికలలో స్వల్ప తేడాతో ఓటమి చెందానని ఈసారి గెలిపించి శాసన మండలికి పంపితే విద్యార్థుల,నిరుద్యోగుల సమస్యల పరిష్కారాన్ని కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రశ్నించే గొంతుకి అయితే మొదటగా కెసిఆర్ కుటుంబాన్ని ప్రశ్నించాలని ఎద్దేవా చేశారు. గత కెసిఆర్ ప్రభుత్వం తనను ఎన్ని రకాలుగా ఇబ్బందులకు గురి చేసిన గాని తెలంగాణ రాష్ట్ర ప్రజల తరుపున ప్రజా సమస్యపై పోరాడానని గుర్తు చేశారు.తనని ఎమ్మెల్సీగా గెలిపిస్తే విద్యార్థుల నిరుద్యోగ మేధావుల గౌరవం పెంచుతానని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం, మానుకోట పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థులు రామసహాయం రఘురాంరెడ్డి ,పోరిక బలరాం నాయక్, మానుకోట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నూకల నరేష్ రెడ్డి, మానుకోట కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రవి నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి, గందసిరి అంబరీష, కాలం రవీందర్ రెడ్డి,వీసారపు శ్రీపాల్ రెడ్డి, అలువాల ఉపేందర్,కాలం రవీందర్ రెడ్డి, కొంపెల్లి శ్రీనివాసరెడ్డి,తాజుద్దీన్, అజీజ్,అప్సర్,మెంచు అశోక్, ఐలమల్లు,దాసరోజు రాజశేఖర్ ,రవికాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ధాన్యం గింజ కొనుగోలు చేసే వరకు దాన్యం

# కొనుగోలు కేంద్రాలు తెరిచి ఉంటాయి



## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ - ట్రాక్టర్లల ద్వారా ధాన్యాన్ని తరలించండి

**కొల్చారం మే 23 (నినాదం న్యూస్):** మెదక్ జిల్లా కొల్చారం మండలంలోని వరిగుంతం గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం సందర్శించి ధాన్యం కొనుగోలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ వరిగుంతం కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ తుది దశలో ఉన్నందున త్వరితగతిన కేంద్రంలో ఉన్న ధాన్యాన్ని కొనుగోలు పూర్తి చేసి మిల్లుకు ధాన్యం తరలించాలని నిర్వహకులను ఆదేశించారు.గత ఖరీఫ్ లో 2023-24 సీజన్లో 16,994.80 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేసి 389 రైతులకు 3.74 కోట్లు చెల్లించడం జరిగిందని,ఈ యాసంగి 2023 24 లో ఇప్పటివరకు 380 మంది రైతుల నుండి 17,158 గంటల దాన్యం కొనుగోలు చేశారని , ఇంకా సుమారుగా 4000 కింటల ధాన్యమును కొనుగోలు చేసి ఒక వారంలో ట్యాబ్ ఎంట్రీ కూడా పూర్తిచేసి రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయాలని నిర్వాహకులను ఆదేశించారు. ప్రస్తుతము వరి ధాన్యం కొనుగోలు ముమ్మరంగా జరుగుచున్నవని గత యాసంగి సీజన్లో జిల్లాలో ఈరోజు నాటికి 1,34,5,66 టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం కొనుగోలు కేంద్రాల్లో సుమారు ధాన్యం కొనుగోలు పూర్తికాలేదు కానీ ప్రస్తుతం జిల్లాలో మొత్తం 410 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ఇప్పటివరకు 2,27,707.800 లా మెట్రిక్ టన్నుల వరి ధాన్యం 52,575 మంది రైతుల వద్ద నుండి కొనుగోలు చేసి రూ 367.23 కోట్లు చెల్లించడం జరిగింది.123 కొనుగోలు కేంద్రాల్లో దాన్యం కొనుగోలు పూర్తయింది అన్నారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగుతుందని సబ్జెక్టు వ్యక్తం చేశారు జిల్లాలో మిగిలి ఉన్న ధాన్యాన్ని కూడా ప్రతిఘటన కొనుగోలు పూర్తి చేసి మిల్లులకు తరలించాలని అధికారులకు ఆదేశించారు. జిల్లాలోని 34 బాయిల్డ్ బిల్లులు 31 రా మిల్లులకు ధాన్యం కేటాయించడం జరిగిందన్నారు. ధాన్యం కొనుగోలు వేగవంతం చేసేందుకు మన జిల్లా నుండి సిద్దిపేట జిల్లాకు 10,000 ల మెట్రిక్ టన్నుల, మహబూబ్నగర్ జిల్లాకు 40 వేల మెట్రిక్ టన్నులు ధాన్యాన్ని పంపించడం జరుగుతుందన్నారు. ఇప్పటివరకు జిల్లాలో సుమారుగా 600కు పైగా లారీలు అందుబాటులో ఉన్నామన్నారు. ఇవి కాకుండా అగరముగా 150 లారీల వరకు తెప్పిం చడం జరుగుతుందన్నారు. తద్వారా ధాన్యం సేకరణ ప్రక్రియ వేగవంతం అవుతుందని తెలిపారు. పండిం చిన ప్రతి దాన్యపు గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అకాల వర్షాలకు రైతులు కంగారు పడొద్దని ప్రతి రైతు పండించిన ప్రతి దాన్యం చివరి గింజలను కొనుగోలు పూర్తి చేస్తామని ,ప్రతి సెంటర్ ధాన్యం చివరి గింజ కొనే వరకు కొనుగోలు చేసే వరకు పనిచేస్తుందని తెలిపారు. స్థానిక బిఆర్ఎస్ నాయకులు ముత్యం గారి సంతోష్ కుమార్ మాట్లాడుతూ... లారీలు సక్రమంగా రాకపోవడం వలన కొల్చారం మండల వ్యాప్తంగా ట్రాక్టర్ లను వినియోగించుకునే విధంగా ఆదేశాలు ఇవ్వాలని స్థానిక కలెక్టర్ ను కోరారు. దానికి కలెక్టర్ గారు సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో వరిగుంతం ముత్యం గారి సంతోష్ కుమార్, పిఎసిఎస్ చైర్మన్ ప్రభాకర్, ముత్యం గారి గోవర్ధన్, ఆకుల పెంటయ్య, లక్ష్మయ్య, సహకార సంఘం సీఈవో రాములు, కలెక్టర్ వెంట జిల్లా పౌరసరఫరాల అధికారి బ్రహ్మారావు, సంబంధిత ధాన్యం కొలుగోలు కేంద్రాల నిర్వహకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయ అన్నదాన కార్యక్రమానికి రూ 1.30 లక్షల విరాళ మంద చేసిన మేయర్ దంపతులు



**కుత్బుల్లాపూర్, మే 23 (నినాదం న్యూస్) :** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 12వ డివిజన్ ఇందిరమ్మ కాలనీ ఫేస్ 2లో వెలసిన శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయం ప్రథమ వార్షిక బ్రహ్మోత్సవ వేడుకల్లో అన్నదాన కార్యక్రమానికి హాల్లో చైర్మన్ మేయర్ దంపతులు కొలను నీలా గోపాల్ రెడ్డి రూ 1.30 లక్షల విరాళంలో అందజేశారు. గత రెండు రోజులుగా నిర్వహించిన పూజా, పలు కార్యక్రమాలకు సహాయ సహకారాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు,ఆలయ ప్రధాన అర్చకులు,పూజరులు మేయర్ దంపతులకు,వారి కుటుంబ సభ్యులకు ఎల్లపుడూ సుఖ సంతోషాలు,ఆయురారోగ్యాలను భగవంతుడు ప్రసాదించాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో 12వ డివిజన్ నాయకులు, శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయం కమిటీ సభ్యులు, స్థానిక డివిజన్ ఆయా కాలనీ ప్రజలు,భక్తులు, ఇతర ముఖ్యులు పాల్గొన్నారు.

## శీల నిర్మాణమే శాంతి సూత్రం: ఉపాసకులు



**పాలేరు మే 23(నినాదం న్యూస్) :** నేలకొండపల్లి మండలంలో శీల నిర్మాణమే శాంతి సూత్రమని బౌద్ధ ఉపాసకులు బసవయ్య అన్నారు. బుద్ధుని బోధనలు ఆచరిస్తే రుగ్మతలు లేని సమాజం సాకారమవుతుందని ఆయన ఉపదేశిం చారు. నేలకొండపల్లి బౌద్ధ మహా స్థూపం వద్ద నేలకొండపల్లి బుద్ధ సంఘం, బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో వేర్వేరుగా నిర్వహించిన కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. బుద్ధుని 2568 వ జయంతి వేడుకల్ని స్థూపం ఆవరణలో నిర్వహించారు. నేలకొండపల్లి బుద్ధ సంఘం ఆధ్వర్యంలో తొలిసారిగా నిర్వహిస్తున్న జయంతి వేడుకల్లో ఉపాసన చేశారు. స్థానికులు, సంఘ సభ్యులతో బుద్ధ వందనం చేయించారు. బుద్ధుని చిత్రపటం వద్ద పూలమాల వేసి నివాళు లర్పించారు. నేలకొండపల్లి లో బుద్ధుని మహా స్థూపం ఉన్నట్లుగానే అదే స్థాయిలో బుద్ధుని విగ్రహం నేలకొండపల్లి లో ఏర్పాటు చేయనున్నట్లు సంఘ సభ్యులు ప్రకటించారు. దీంతో నేలకొండపల్లి లో ప్రాచీన కాలంలో బుద్ధుని విగ్రహాల తయారీ కేంద్రం ఉన్నప్పటికీ ఒక్క బుద్ధుని విగ్రహం లేకపోవడం శోచనీయమని, నేలకొండపల్లి లో విగ్రహం ఏర్పాటుకు పూనుకోవడం అభినదనీయమని బసవయ్య అన్నారు. బీఎసఐ సభ్యులు వెంకటేశ్వర్లు, నేలకొండపల్లి బుద్ధ సంఘం బాధ్యులు గొలుసు ఆంజనేయులు, కాసాని నాగేశ్వరరావు, చేజర్ల వెంకటేశ్వర్లు, తోళ్ళ సాయి, నేలకొండపల్లి ప్రెస్ క్లబ్ నాయకులు హనుమంతరావు, స్థానికులు కొంగర నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ రైస్ త్వరితగతిని పూర్తి చేయాలి

**: జిల్లా కలెక్టర్ విపి గౌతమ్**



**పాలేరు మే 23(నినాదం న్యూస్):** సిఎంఆర్ రైస్ దిగుమతి లక్ష్యం త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. గురువారం కలెక్టర్ నేలకొండపల్లి మండలం రాజేశ్వరపురం లోని అరుణాచల శివ రైస్ అండ్ ఫుడ్ ఇండస్ట్రీస్ ని క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేశారు. మిల్లు సామర్థ్యం, రోజుకు ఎంత మేర ధాన్యం పట్టేది, ఎంత ధాన్యం నిల్వలు ఉన్నవి, హమాలీలు ఎంత మంది వుంది అడిగి తెలుసుకున్నారు. ఖరీఫ్ లో సిఎంఆర్ క్రింద 112 ఏసికే ల రైస్ ఇవ్వాలివుండగా, ఇప్పటికి 22 ఏసికే లు అందించారని అధికారులు కలెక్టర్ కి వివరించారు. జూన్ మాసాంతానికి లక్ష్యం మేర పూర్తిగా సిఎంఆర్ రైస్ అందించాలని, రోజుకు 6 ఎసికే లు అందించాలని కలెక్టర్ మిల్లు యాజమా న్యాన్ని ఆదేశించారు. సిఎంఆర్ రైస్ లక్ష్యం పూర్తయ్యే వరకు ప్రైవేటు మార్కెట్ కి ఒక్క క్వింటా ఇవ్వకూడదని ఆయన అన్నారు. సామర్థ్యం మేర పూర్తిగా మిల్లు నడిపించాలని, సరిపోను హమాలీలు అందుబాటులో ఉంచుకోవాలని ఆయన అన్నారు. లక్ష్యం మేరకు సిఎంఆర్ రైస్ అందించకుంటే నిబంధనల మేరకు చర్యలు చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ తనిఖీ సంద ర్భంగా జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, జిల్లా పౌరసరఫరాల మేనేజర్ శ్రీలత, నేలకొండపల్లి తహసీల్దార్ గౌరీశంకర్, రైస్ మిల్ మేనేజింగ్ పాట్నర్ సంతోష్, అధికారులు తదితరులు ఉన్నారు.

## మణుగూరులో గాలి దుమారం

# బీభత్సం సృష్టించిన పిడుగుల వర్షం



**మణుగూరు మే 23(నినాదం న్యూస్) :** మణుగూరులో బుధవారం సాయం త్రం గాలి దుమారం భీభత్సం సృష్టించింది. గాలి దుమారానికి మణుగూరు పట్టణమంతా వణికిపోయింది రేకుల షెడ్లు లేచిపోయి ఆకాశంలో పేలా డుతున్నాయి. కారు మబ్బులు ఆరింటికి సాయంత్రం అయినట్లు చీకటి పడిపోయింది. విద్యుత్ స్తంభాలు ఇరిగి పడిపోవటంతో మణుగూరు పట్టణం లో విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. పినపాక కరక కూడా మండలాల్లో గాలి దుమారంతో అనేక విద్యుత్ స్తంభాలు ఇరిగిపడిపోయాయి చెట్లు ఇరిగి రోడ్డుపై అడ్డంగా పడటంతో ట్రాఫిక్ తీవ్ర అంతరాయం కలిగింది. ఆకాశం దరిల్లే లాగా మెరుపులు ఉరుములు జనం బెంబేలెత్తి పోతున్నారు. దగ్గర ప్రాంతం లో ఎన్నో పిడుగులు కూడా పడి ఉండవచ్చని అంచనా వేస్తున్నారు దీనివలన నష్టం కూడా పెద్ద ఎత్తులో జరిగి ఉండొచ్చని దీనిపై పూర్తి సమాచారం రావాల్సి ఉందని తెలుస్తుంది. గాలి దుమారంతో సింగరేణి మైన్స్‌లో ఉన్న ధూళి మొత్తం మణుగూరు పట్టణానికి చుట్టేయ డంతో జనం అల్లాడిపోయారు. విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో మణు గూరు పట్టణంలో గాఢాంధకారంగా మారిపోయింది. ఒకపక్క మేఘాలు మెరుపు ఒకపక్క ఉరుములు పిడుగులు మానవ సంచారానికే తీవ్ర అంత రాయం ఏర్పడింది. గంటసేపు జనం రోడ్డుకి రావాలంటేనే భయపడ్డారు ఇళ్లల్లోనే తల దాచుకున్నారు భయంకరమైనటువంటి శబ్దాలు ఉరుములు మెరుపులు. విద్యుత్ సర్ఫై ఎంతసేపటికి పునరుద్దిస్తారు అర్థంకాని పరిస్థితిలో విద్యుత్ శాఖ అధికారులు ఉన్నారు. చెట్లు విరిగి విద్యుత్ తీగలపై పడటంతో ఎక్కడికక్కడే విద్యుత్ సరఫరా నిలిచిపోయింది దీంతో ప్రజలు తీవ్ర అవస్థల కు గురవుతున్నారు.



# కల్తీ విత్తనాలు అమ్మితే.. పిడి యాక్ట్

## చౌటుప్పల్‌లో ఎరువుల దుకాణాల తనిఖీ - జిల్లా వ్యవసాయ అధికారి కె అనురాధ

**చౌటుప్పల్, మే 23(నినాదం న్యూస్):** విత్తన డీలర్లు కల్తీ విత్తనాలు అమ్మితే.. చర్యలు తప్పవని.. పీడి యాక్ట్ పెడతామని జిల్లా వ్యవసాయ అధికారి కె అనురాధ డీలర్లను హెచ్చరించారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని ఎరువుల, విత్తనాల డీలర్ల దుకాణాలను గురువారం మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజుతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అనురాధ మాట్లాడుతూ జిల్లాలో సరిపడా విత్తనాలు, ఎరువులు ఉన్నాయన్నారు. వర్షాకాలం సీజన్ ప్రారంభమవుతున్నందున విత్తన కొనుగోలు విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు సూచించారు. విత్తనాలను ఆదికృత విత్తన డీలర్ల దుకాణాలలో కొనుగోలు చేయాలని, కొన్న తర్వాత రశీదు ఖచ్చితంగా తీసుకోవాలన్నారు. అనంతరం మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా దాదాపు



17వేల ఎకరాల్లో పత్తి సాగయ్యే అవకాశం ఉందని, అందుకు సరిపడా విత్తనాలు, ఎరువులు మండల కేంద్రంలో అందుబాటులో ఉన్నాయన్నారు. అదేవిధంగా పిఎసిఎస్ లో సబ్సిడీపై జీలుగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయన్నారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పత్తి విత్తనాలు కొనుగోలు చేసిన రైతులు ముఖ్యంగా కొనుగోలు చేసిన రశీదు తో పాటు విత్తన ప్యాకెట్లను జాగ్రత్త పరుచుకోవాలని సూచించారు.

నినాదం

## సంపాదకీయం

# రాజ్యాంగ వ్యవస్థల విధ్వంసంపై చర్చించాలి!

దేశంలో రాజ్యాంగ వ్యవస్థల విధ్వంసం అన్న అంశం ఇప్పుడు చర్చగా మారింది. పార్లమెంటు ఎన్నికల్లో ఇప్పుడు ఇవే ప్రధానంగా చర్చకు వచ్చాయి. ఎన్నికలు ముగింపు దశకు చేరుకుంటున్న వేళ పార్టీలకు అతీతంగా అంతా వీటిపై చర్చించాలి. ఎక్కల లోపాలు జరిగాయో గుర్తించాలి. అంతే తప్ప ఎవరికి వారు తాము సచ్చీలురమని చెప్పుకోవడానికి లేదు. అయితే దీనికి అంతా ప్రధాని మోడీ కారణమంటూ..ఆయన వైపే వేలెత్తి చూపుతున్నారు. ఎందుకంటే కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ నేతగా ఆయన ప్రధాని హోదాలో ఉన్నారు కనుక విమర్శలు చేయడంలో తప్పులేదు. నిజానికి రాజ్యాంగ వ్యవస్థలను విధ్వంసం చేయడంలో అందరూ ఆరితేరారు. కాంగ్రెస్ ఈ విషయంలో ముందుంటుంది. వారే రాజ్యాంగాన్ని తుంగలో తొక్కడం నేర్పారు. కమ్యూనిస్టులు తమ ఏలుబడిలో ఉన్న రాష్ట్రాల్లో అమలు చేశారు. ఇప్పుడు వీలుకాదు కనుక ఎదుటివారిపై ఏడుస్తున్నారు. ఇక రాజ్యాంగ వ్యవస్థలను తుంగలో తొక్కడంలో అందరూ అందరే. అందులో అందరూ ఆరితేరారు. కేంద్రంలో మోడీ ఎంతగా ముందున్నారో.. రాష్ట్రాల్లో వివిధ పార్టీల సిఎంలు కూడా అదే పనిలో ఉన్నారు. ఎవరూ ఎవరికీ తీసిపోవడం లేదు. ఈ విషయంలో నిజంగానే చర్చ జరగాలి. అధికారం అనుభవించడానికే అన్న తీరుగా పాలకులు పాలన సాగిస్తున్నారు. ఓట్లు వేయాలి కనక ప్రజలకు తాయిలాలతో సరిపుచ్చుతున్నారు. ఇప్పుడు తాజాగా మోడీపై రాజ్యాంగం రద్దు, మార్చడం వంటి విమర్శలు రావడానికి కారణం లేకపోలేదు. నిజానికి రాజ్యాంగాన్ని అవసరమైన మేరకు మార్చిన ఘనత కాంగ్రెస్ పార్టీది. అయితే గత పదేళ్లుగా అధికారంలో ఉన్నది మోడీ కనుక ఆయన చర్యలను ఆక్షేపిస్తూ ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చ చేస్తున్నారు. ఎన్నికల్లో ఇదే ప్రధాన అంశంగా చేసుకుని కాంగ్రెస్ తదితర పార్టీలు ప్రచారం చేపట్టాయి. నిజానికి అధికారంలో ఉన్నవారు తమ చేస్తున్న పనులను సమర్థించుకోవడం అలవాటు చేసుకున్నారు. ఇకపోతే బిజెపిని విమర్శించే క్రమంలో ప్రతిదానికీ స్వాతంత్ర్య ఉద్యమం గురించి మాట్లాడడం విపక్షాలకు అలవాటు అయ్యింది. తామంతా స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నామని చెప్పడం కాంగ్రెస్ అలవాటు చేసుకుంది. ఇప్పటికీ ఆనాటి ఉద్యమకారులు లేరు. అయినంత మాత్రాన మిగతావారిని మీరు ఉద్యమంలో పాల్గొన్నారా అన్న హేళన చేయడం కాంగ్రెస్, కమ్యూనిస్టులకు బాగా అలవాటు అయ్యింది. కేంద్రం తీసుకుంటున్న ప్రతి చర్యను భారత స్వాతంత్ర్య పోరాట యోధులను అవమానించి నట్టేనని చేస్తున్న విమర్శలకు అర్థం లేదు. నిజానికి ఒకరంటే ఒకరికి పడదు. అధికారంలో ఉన్నవారు తమకు అనుకూలంగా ఉండేలా ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తుంటారు. ఇందుకు కాంగ్రెస్, లెఫ్ట్ పాలిత రాష్ట్రాల సిఎంలు కావచ్చు.. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడున్న ప్రధానులు కూడా మినహాయింపు కాదు. అనేక విషయాల్లో రాజ్యాంగాన్ని తుంగలో తొక్కుతున్నారు. ఇప్పుడు విమర్శలు చేస్తున్న వారు తాము అధికారంలో ఉన్నప్పుడు కూడా ఇలాగే వ్యవహరించారు. ఆనాడు వారు సచ్చీలురుగా ఉండివుంటే ఇలా జరిగేది కాదు. సంప్రదాయాలు కొనసాగేవి. ఇదిలావుంటే మోడీ అధికారంలోకి వచ్చిన తరవాత ఈ పదేదేళ్లలో ఇచ్చిన హామీలను అమలు చేసే సంకల్పం లోపించింది. అవినీతి మరక అంటకుండా మోడీ దేశాన్ని పాలించారన్న ప్రకటనలు తప్ప ప్రలకు పెద్దగా ఉపయోగ పడిరదేమీలేదు. అయితే కాంగ్రెస్ తరహా రాజకీయాలకు పెద్ద ఎత్తున తెరతీసారు. తన వ్యక్తిగత ప్రతిష్టను పెంచుకునేలా చేసుకుంటున్నారు. ప్రతిదీ భూతద్దంలో చూపి బ్రహ్మాండంగా చేశామని అంటున్నారు. అలా అయితే కర్నాటకలో ప్రజలు తిరస్కరించేవారుకాదు. ఎన్ని విధాలుగా చెప్పుకున్నా పాలనలో మాత్రం అంతగా దూసుకుని పోవడం లేదు. నోట్లరద్దు, జిఎస్టీతో ప్రజలకున్న ఆశలు అడియాశలయ్యాయి. ప్రధానంగా ధరల పెరగుదల విషయంలో పట్టింపు లేకుండా పోయాయి. ఆహార ధాన్యాలు ఉత్పత్తి అవుతున్నా వాటికి ధరలు దక్కడం లేదు. గోదాముల్లో ధాన్యం మగ్గుతున్నా బయటకు రావడం లేదు. అలాగే దిగుమతులు కూడా తగ్గడం లేదు. కాంగ్రెస్ తరహా రాజకీయాలు చేస్తున్నారే తప్ప ఆదర్శ రాజకీయాలకు పెట్టింది పేరయిన బిజెపి ఇప్పుడా ముసుగు నుంచి బయటపడిరది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రతిష్ఠ మసకబారినా, ప్రధానంగా బిజెపికి రాజకీయాలకు చెరగని మచ్చని తెచ్చిపెట్టాయి. పాలన ఎలా ఉన్నా అవినీతి రహితంగా సాగుతుందన్న పేరు ప్రచారం చేసుకోవడం మినహా ఇతర విషయాలను పెద్దగా పట్టించుకోవడం లేదు. అవినీతి లేకున్నా అక్రమ రాజకీయాలు సాగుతూనే ఉన్నాయి. అమిత్‌షా, మోడీ ద్వయం రాష్ట్రాల్లో చిచ్చు పెట్టి సఫలం అయ్యారు. కాంగ్రెస్ విముక్త భారత్ లక్ష్యంగా చేస్తున్న రాజకీయాలు ఒక్కోసారి వెగటుగా ఉంటున్నాయి. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఇవే విషయాలు ప్రధానంగా చర్చకు దారితీసాయి. పరస్పర విమర్శలు తప్ప చేసిన పనుల గురించి చెప్పుకునే ధైర్యం బిజెపి, కాంగ్రెస్ నేతలకు లేకుండా పోయింది. మిగతా పార్టీలకు, భారతీయ జనతా పార్టీకి చెందిన మోదీ, అమిత్ షాలకు కూడా తేడా లేదని ప్రజలు గుర్తించారు. ఈ క్రమంలోనే తప్పటడుగులు వేస్తున్నారు. దేశమంతటా అన్ని రాష్ట్రాలలో భారతీయ జనతాపార్టీ పతాకం రెపరెపలాడాలన్నది ఈ ఇరువురి నాయకుల కోరిక! ఈ కారణంగానే ఇప్పుడు దక్షిణాదిపై దృష్టిపెట్టారు. కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు నీతి వాక్యాలు వల్లె వేస్తోంది గానీ దేశ రాజకీయాలు ఇవ్వాళ ఇంతలా భ్రష్టుపట్టిపోవడానికి ఆ పార్టీనే ప్రధాన కారణం. గతంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం కూడా అనేక అడ్డదారులు తొక్కింది. రాష్ట్రాలలో అధికారం నిలబెట్టుకోవడం కోసం లేదా అధికారంలో ఉన్న ఇతర పార్టీల ప్రభుత్వాలను కూల్చడం కోసం కాంగ్రెస్ పార్టీ చేయని అరాచకం లేదు. ఇవన్నీ కూడా రాజ్యాంగానికి వ్యతిరేకంగా చేసినవే. ఇప్పుడు కాంగ్రెస్ అడుగుజాడలలో అదే నరేంద్ర మోదీ, అవే ఏజెన్సీలను కాంగ్రెస్ నాయకుల మీదకు ప్రయోగి స్తున్నారు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించడంలో గానీ, ప్రభుత్వ ఏజెన్సీలను దుర్వినియోగం చేయడంలో గానీ కాంగ్రెస్ ఎప్పుడూ ముందుండేది. ఇప్పుడు అదే పంథాను బిజెపి అనుసరిస్తోంది. మొత్తంగా బిజెపి కాంగ్రెస్‌కన్నా భిన్నంగా ఉండలేకపోతోంది. దీనివి రాజ్యాంగ వ్యవస్థ దుర్వినియోగం అనవచ్చు..రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నం అనవచ్చు..మొత్తంగా ప్రజల సంక్షేమానికి చేస్తున్న చర్యలయితే కాదు.

# అందరకీ ఆరోగ్యం అందేనా..?

**ఆరోగ్యవంతులు ప్రజలు కలిగిన దేశాలలో అభివృద్ధి ఎక్కువగా ఉంటుంది. దేశాభివృద్ధిలో ప్రజారోగ్యం కీలకపాత్ర పోషిస్తుంది. ఆదాయ అసమానతలు, పేదరికం, విద్య, సామాజిక చైతన్యం, వైద్యుల అందుబాటు, నివసించే ప్రదేశం, భౌతిక వాతావరణం, పర్యావరణం, కాలుష్యం, సామాజిక పరిస్థితులు, ప్రకృతి విపత్తులు మొదలగు అనేక అంశాలు ప్రజల ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయి.**

ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం ఆరోగ్యం అంటే ఏ వ్యాధులు లేకపోవడమే కాదు. ఆరోగ్యం అనేది పూర్తి శారీరక మానసిక సామాజిక శ్రేయస్సు యొక్క స్థితిని కలిగి ఉండడం.

నా ఆరోగ్యం....నా హక్కు....

ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది ఆరోగ్య హక్కుకు ముప్పు పెరుగుతోంది. శిలాజ ఇంధనాల దహనం వాతావరణ సంక్షోభానికి స్వచ్ఛమైన గాలిని పీల్చుకునే హక్కును దూరం చేస్తోంది. ఇండోర్, అవుట్‌డోర్ వాయు కాలుష్యం ప్రతి 5 సెకన్లకు ఒక ప్రాణాన్ని తీస్తోంది. ప్రపంచంలో 140 దేశాలు తమ రాజ్యాంగంలో ఆరోగ్యాన్ని మానవ హక్కుగా గుర్తించాయి. అయినా కూడా చాలా దేశాలు తమ ప్రజలు ఆరోగ్య సేవలను పొందేందుకు అర్హులని నిర్ధారించడానికి చట్టాలను ఆమోదించడం ఆచరణలో పెట్టడంలేదు. 2021లో కనీసం 4.5 బిలియన్ల మంది ప్రజలు ఆరోగ్య హక్కుకు నోచుకోవడం లేదు. నాణ్యమైన ఆరోగ్య సేవలు, సురక్షితమైన తాగునీరు, స్వచ్ఛమైన గాలి, మంచి పోషకాహారం, నాణ్యమైన నివాసం, మంచి పని పర్యావరణ పరిస్థితులు స్వేచ్ఛను పొందే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంది.

మన దేశంలో హక్కులు..

మనదేశంలో రాజస్థాన్ ప్రభుత్వం ఆరోగ్య హక్కు బిల్లును ఆమోదించిన తొలి రాష్ట్రంగా నిలిచింది. ఇది రాష్ట్రంలో ఉన్న ప్రతీ ఒక్కరికీ అన్ని ప్రజారోగ్య సౌకర్యాలలో ఉచిత సేవలను పొందే హక్కును కల్పించింది. పచ్చిమబంగా ఖేత్ మజ్దూర్ సమితీ కేసులో సుప్రీంకోర్టు సంక్షేమ రాజ్యంలో ప్రజల సంక్షేమాన్ని కాపాడటం ప్రభుత్వ ప్రాథమిక కర్తవ్యమని ప్రజలకు తగిన వైద్య సదుపాయాలను అందించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొంది. పర్మానంద్ కటారా వెర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో ప్రతీ వైద్యుడు ప్రభుత్వ ఆసుపత్రిలో లేదా మరేదైనా ఆసుపత్రిలోనైనా బాధితుడు అమాయకుడైనా లేదా నేరస్థుడైనా ప్రాణాలను రక్షించడానికి తగిన నైపుణ్యంతో తన సేవలను విస్తరించాల్సిన వృత్తిపరమైన బాధ్యతను కలిగి ఉంటాడని తెలిపింది.

మెడికల్ ప్రాక్టీషనర్‌గా తమ విధిని నిర్వహించడం బాధ్యతగల వారి విధి అని తెలిపింది. మన రాజ్యాంగంలో ఆర్టికల్ 21 జీవించే హక్కును కల్పించింది. అలాగే ఆర్టికల్స్ 38, 39, 42, 43, 47 లలో రాష్ట్రాలు ప్రజలకు కల్పించవలసిన ఆరోగ్యానికి సంబంధించిన బాధ్యతలను తెలుపుతున్నాయి.

మన దేశంలో పరిస్థితి:

భారత్‌లో దాదాపుగా 10 కోట్ల మంది అంటే దేశ జనాభాలో 11.4 శాతం మంది మధుమేహంతో జీవిస్తున్నారని 'లాన్సెట్'లో పబ్లిష్ చేసిన ఒక అధ్యయనం తెలిపింది. కేంద్ర ఆరోగ్య శాఖ నిర్వహించిన అధ్యయనం ప్రకారం దాదాపు 13.6 ( 15.3 శాతం ) కోట్ల మందికి ప్రీడయాబెటిస్ ఉంది. గ్రామీణ ప్రాంతాల కంటే పట్టణ ప్రాంతాల్లో మధుమేహం ఎక్కువగా ఉంది. మారుతున్న జీవనశైలి, మెరుగైన జీవన ప్రమాణాలు, నగరాలకు వలసలు, అస్తవ్యస్తమైన పని గంటలు, కూర్చునే అలవాట్లు, ఒత్తిడి, కాలుష్యం, ఆహారపు అలవాట్లలో మార్పు, ఫాస్ట్ ఫుడ్ సులభంగా అందుబాటులో ఉండటం వంటివి భారతదేశంలో మధుమేహం పెరగడానికి కొన్ని కారణాలు. క్షయవ్యాధి రోగుల సంఖ్య 2022లో 2.42 మిలియన్ల నుండి 2023లో 2.23 మిలియన్లకు స్వల్పంగా తగ్గింది. దేశంలో క్యాన్సర్ కేసులు 2023లో 1,496,972గా అంచనా వేయగా, 2022లో 1,461,427 కేసులు నమోదయ్యాయి. అనారోగ్యకరమైన ఆహారం, శారీరక శ్రమ లేకపోవడం పొగాకు మద్యం వినియోగం భారతదేశంలో క్యాన్సర్ రోగులు పెరగడానికి కారణం. పౌష్టికాహార లోపం మరో సవాలు. ఈ సమస్య దేశంలోని సామాజిక, ఆర్థిక సాంస్కృతిక వ్యత్యాసాలను కలిగిస్తుంది. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ప్రకారం ఐదు సంవత్సరాలు లోపు వయస్సు ఉన్న పిల్లలలో 35.5 శాతం మంది వయసుకు తగ్గ ఎత్తు లేరు. 19.3 శాతం మంది ఎత్తుకు తగిన బరువు లేరు. 32.1 శాతం మంది వారి వయస్సుకు తగ్గ బరువు లేరు. మూడు శాతం మంది అధిక బరువుతో బాధ పడుతున్నారు. 15 నుండి 49 మధ్య వయస్సు గల వారిలో 18.7 శాతం మందిలో పోషకాహారలోపం ఉంది. రక్తహీనత కూడా ఎక్కువ మందిలో ఉంది. ప్రపంచంలో తలసరి పడకల సంఖ్య తక్కువగా ఉన్న దేశాల్లో భారతదేశం ఒకటి. ప్రతీ పదివేల జనాభాకు 15 పడకలు అందుబాటులో ఉన్నాయి. జాతీయ ఆరోగ్య విధానం 2017 అనేది అన్ని రంగాలలో ఆరోగ్య సంరక్షణ వ్యవస్థను మెరుగుపరచడానికి ప్రభుత్వానికి మార్గదర్శకత్వం మద్దతునిచ్చే ప్రణాళిక. ఆరోగ్యంపై పెట్టుబడి పెట్టడం, వ్యాధులను నివారించడం, మంచి ఆరోగ్యాన్ని ప్రోత్సహించడం, సాంకేతికతను మరింత అందుబాటులోకి తీసుకురావడం, ప్రజల నైపుణ్యాలను మెరుగుపరచడం వంటి అనేక పనులను చేయడం ద్వారా ఆరోగ్య సంరక్షణను మెరుగుపరచాలని పాలసీ తెలిపింది. ఇది నాణ్యతతో పాటు సరసమైన ఆరోగ్య సంరక్షణను నిర్ధారించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఇది 2025 నాటికి క్యాన్సర్, హృదయ సంబంధ వ్యాధులు, దీర్ఘకాలిక శ్వాసకోశ వ్యాధులు మరియు మధుమేహం యొక్క అకాల మరణాలను 25 శాతం తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇండియా ఏజింగ్ రిపోర్ట్ 2023 ప్రకారం భారతదేశ వృద్ధాప్య జనాభా 2050 నాటికి మొత్తం జనాభాలో 20.8%కి రెట్టింపు అవుతుందని అంచనా. ఈ పెరుగుతున్న వృద్ధాప్య జనాభా వయస్సు సంబంధిత ఆరోగ్య సవాళ్లలో పెరుగుదలతో కూడి ఉంటుంది. 2022 ఆర్థిక సర్వేలో ఆరోగ్య సంరక్షణపై భారతదేశం యొక్క ప్రభుత్వ వ్యయం 2021-22 లో జిడిపిలో 2.1 శాతంగా ఉంది. ఇంతకు ముందు 2019-20లో 1.3 శాతంగా, 2020-21లో 1.8 శాతంగా ఉన్నాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశించిన ప్రకారం ప్రతీ వేయి మంది జనాభాకు ఒక డాక్టర్ అవసరమని తెలుపగా మనదేశంలో 834 మంది జనాభాకు ఒక డాక్టర్ ఉన్నారు. జాతీయ వైద్య కమీషన్ ప్రకారం 5.65 లక్షల ఆయుష్ వైద్యులు 13.809 లక్షల అల్లోపతి వైద్యులు ఉన్నారు. అంతేకాక 34 లక్షల నర్సింగ్ సిబ్బంది, 13 లక్షల అనుబంధ, ఆరోగ్య సంరక్షణ నిపుణులు ఉన్నారని తెలిపింది.



**భారత్ ఎదుర్కొంటున్న సవాళ్లు:**

ప్రపంచంలో అత్యధిక సంఖ్యలో అనారోగ్యాలతో బాధపడుతున్న వారిలో అత్యధిక సంఖ్యలో మన దేశంలోనే ఉన్నారు. ఇందులో 2019 మరియు 2021 మధ్య నిర్వహించిన జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే యొక్క ఐదవ రౌండ్ ప్రకారం 15-49 సంవత్సరాల వయస్సు గల స్త్రీలలో 6.4 శాతం మరియు పురుషులు 4.0 శాతం ఊబకాయంతో ఉన్నారు. దేశంలో క్యాన్సర్ కేసుల సంఖ్య 2022లో 14.6 లక్షల నుంచి 2025 నాటికి 15.7 లక్షలకు పెరుగుతుందని అంచనా. భారతదేశంలో ప్రస్తుతం దాదాపు 80 మిలియన్ల మంది మధుమేహంతో బాధపడుతున్నారు. 2045 నాటికి ఈ సంఖ్య 135 మిలియన్లకు పెరుగుతుందని అంచనా. హృదయ సంబంధ వ్యాధులు మన దేశంలో ప్రధాన ఆరోగ్య సమస్య. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం ప్రపంచవ్యాప్తంగా గుండెపోటు కారణంగా సంభవించే 17.9 మిలియన్ల మరణాలలో ఐదవ వంతు భారతదేశంలోనే సంభవిస్తున్నాయి. అదనంగా రక్తపోటు, అవయవాల జబ్బులు మొదలైనవి అదనం.

**అనారోగ్యానికి కారణాలు:**

ఒత్తిడితో కూడిన జీవనశైలి పెద్ద కారణం. క్రమరహిత ఆహారపు అలవాట్లుతో మాంసాహారం, జంక్ ఫుడ్ ఎక్కువగా తీసుకుంటున్నారు. రాత్రులు ఆలస్యంగా నిద్రపోతున్నారు. కనీసం వ్యాయామం చేయడం లేదు. ఒకే దగ్గర కూర్చొని పనిచేసే ఉద్యోగాలు చేస్తున్నారు. యువతలో నిత్యం పొగాకు, మద్యం సేవించే వారి సంఖ్య పెరుగుతూ ఉంది. వీటి వినియోగం వలన ఊపిరితిత్తులు, కాలేయం, కిడ్నీలు పాడైపోతున్నాయి. వివిధ కేన్సర్లు రావడానికి ఎక్కువ అవకాశం ఉంది. నిర్మాణ కార్యకలాపాలు పెరుగుదల, ఎక్కువవుతున్న కర్మాగారాలు, వాహనాల సంఖ్య పెరగడం వలన గాలి కాలుష్యం అవుతుంది. దీనివలన ఆస్తమా, బ్రాంకైటిస్ వంటి శ్వాసకోశ వ్యాధులు పెరుగుతున్నాయి. నీటి కాలుష్యము వలన, శుద్ధి చేయని నీరు త్రాగడం వలన పొట్టకు సంబందించిన వ్యాధులు పెరుగుతున్నాయి. ప్రభుత్వాలు వాటి పరిధిలో ఆరోగ్య సమస్యలు తగ్గించడానికి బాగానే కృషి చేస్తున్నాయి. మారుమూల ప్రాంతాలకు ప్రత్యేక సేవలను అందించడానికి భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) టెలిమెడిసిన్ ప్రాజెక్టును ప్రారంబించింది.

పరిష్కారాలు:

జాగింగ్ లేదా కనీసం అరగంట పాటు నడవడం లాంటికనీసం వ్యాయామాలు చేయాలి. క్రమరహిత భోజనాలకు బాయ్ చెప్పాలి. శాఖాహారం ఎక్కువగాను , మాంసాహారం తక్కువగా ఉంటూ అన్ని రకాల పోషకాలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలి. మద్యం తీసుకోకపోవడం మంచిది. యోగా , ప్రాణాయామం లాంటివి అలవాటు చేసుకోవాలి. వేళకు నిద్రకుపక్రమించాలి. అభివృద్ధి చెందిన దేశాలలో ప్రజలు ఆరోగ్యబీమాలని తీసుకుంటున్నారు. మన దేశంలో కూడా ఆరోగ్య బీమాలను తీసుకుంటే అత్యవసర సమయంలో వారిని ఆదుకుంటుంది.

**జనక మోహన రావు దుంగ**
సోషల్ అనలిస్ట్
8247045230

# విశాఖ ఉక్కుపై అమీతుమీకి సిద్ధం కావాలి

### కడప ఉక్కు నిర్లక్ష్యంపై నిలదీయాలి

### కొత్త ప్రభుత్వం ఇందుకు సిద్ధం కావాల్సిందే

విశాఖపట్టణం :
దేశంలో ఎన్నికల ముగింపు వేళ కొత్తగా వచ్చే ప్రభుత్వం విశాఖ ఉక్కుతో పాటు, ఉక్కు పరిశ్రమల ఏర్పాటుకు గల అవకాశాలను పరిశీలించాలి. పరిశ్రమల ఏర్పాటుతోనే ఉపాధి, ఉద్యోగాలు దక్కుతాయి. అలాగే విశ్శాఖ ఉక్కును కాపాడుకునే ప్రయత్నాలు కొనసాగించాలి. ఈ విషయంలో కేంద్రంతో అమీతుమీకి కూడా సిద్ధపడాలి. ఇప్పుడున్న పరిస్థితుల్లో దేశంలో పరిశ్రమలు స్థాపించి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడం ముఖ్యం. అలాగే ఈ విషయంలో కొంత నష్టం లేదా కష్టం కలిగిన యువతకు ఉపాధి లక్ష్యంగా ముందుకు సాగాలి. అంతేగానీ వీటి ఏర్పాటు సాధ్యం కాదనుకుంటే దేశంలో లక్షలాదిగా ఉన్న నిరుద్యోగ యువతకు ఉపాధి దక్కదు. సంకుచిత స్వార్ధ రాజకీయ ప్రయోజనాలకు విరుద్దంగా అభివృద్ధి సాగాలి. అప్పుడే ఉక్కు పరిశ్రమల ఏర్పాటు సాకారం కాగలదు. అలాగే విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను ఆపాలి. అక్కడ మరిన్ని ఉద్యోగాల కల్పన చేసి, ఉక్కు గనులను కేటాయించాలి. ఎందరో త్యాగ ఫలితంగా ఏర్పడ్డ ఉక్కు ఫ్యాక్టరీని అమ్మడా దారుణం కాక మరోటికాదు. కడప, బయ్యారం ఉక్కు కర్మాగారాల ఏర్పాటు సాధ్యం కాదని ప్రకటించిన కేంద్రం తీరు నిరుద్యోగులను వంచించేలా ఉంది. అలాగే స్థానికంగా లభ్యమవుతున్న ముడిసరుకుని విదేశాలకు తరలిస్తున్న తీరును అడ్డుకునేలా లేదు. కడప, బయ్యారం ఉక్కు కర్మాగారాల ఏర్పాటు సాధ్యం కాదంటూ సెయిల్ 2014 డిసెంబర్‌లో ఇచ్చిన నివేదికను 2018 జూన్ 13న సుప్రీం కోర్టుకు అఫిడవిట్ దాఖలు చేయడంలోనే కేందప్రభుత్వ దగా స్పష్టమవుతోంది. ఈ అంశంపై ఇరు రాష్ట్ర ప్రభుత్వాలు, ఆర్‌ఐఎన్‌ఎల్, ఎంఎంటిసి, మెకాన్ సంస్థల ప్రతినిధులతో ఒక టాస్క్‌ఫోర్స్‌ను 2016 అక్టోబర్‌లో నియమించారు. అనంతపురం, కడప, కర్నూలు జిల్లాల్లో అపారమైన ఇనుప ఖనిజ నిల్వలున్నాయనీ, అనంతపురం గనుల ఖనిజం నాణ్యత ఎక్కువనీ మెకాన్ సంస్థ నిర్ధారించింది. కడప ఉక్కు కర్మాగారానికి ఆ ఖనిజ నిక్షేపాలను కేటాయిస్తామని రాష్ట్ర ప్రభుత్వం సంసిద్ధతనూ తెలిపింది. వీటన్నిటి ఆధారంగా కడప ఉక్కు కర్మాగార ఏర్పాటు సాధ్యమేనని మెకాన్ సంస్థ సమర్పించిన ప్రాథమిక నివేదికలో పేర్కొంది. అయినా సుప్రీంకు సమర్పించిన అఫిడవిట్‌లో 2017 డిసెంబర్‌నాటి టాస్క్‌ఫోర్స్ కమిటీ సమావేశం గురించి మాత్రమే పేర్కొనడం వాస్తవాన్ని కప్పిపుచ్చడానికే అన్నది గమనించాలి. ఇలాంటి విషయాల్లో నాలుగేళ్లుగా కాలయాపన చేసి చివరి సంవత్సరం చేతులెత్తేయడం ద్వారా బృహత్తర లక్ష్యాన్ని దెబ్బతీయడం కాకా మరోటి కాదు. ఇలా చేయడం ద్వారా నిరుద్యోగ యువతకు ఉన్న అవకాశాలను దెబ్బతీయడం తప్ప మరోటి కాదు. సామాన్య ప్రజలనేగాక న్యాయ వ్యవస్థనూ మోడీ సర్కారు పక్కదారి పట్టించందనే అనుకోవాలి. కడప ఉక్కు విషయంలో మోసాన్ని రాష్ట్ర ప్రజలు ముక్త కంఠంతో నిరసించగానే కేంద ప్రభుత్వం కొత్త నాటకానికి తెర లేపడమే. కడప ఉక్కుపట్ల కేంద్రం ఎంత ప్రతికూలంగా వుందో స్పష్టమవుతోంది. రైల్వే జోన్ ఏర్పాటుపైనా ఎన్‌డిఏ ప్రభుత్వం దోబూచులాడుతూనేవుంది.

# ఆర్థిక విధానాల్లో పారదర్శకత రావాలి

### మిశ్రమ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తే ప్రమాదం

### పేద,మధ్య తరగతికి గుదిబండగా టాక్స్ విధానం

న్యూఢిల్లీ:

భారతదేశానిది మిశ్రమ ఆర్థిక వ్యవస్థ. ఇందుకు అనుగుణంగా మన ఆర్థిక విధానాలు రూపొందించుకోవాలి. ప్రజలను దొంగల్లాగా చూసే విధానాలు పోవాలి. పనిగట్టుకుని వారి ఇంట్లో తొంగిచూసి, వారు రూపాయి సంపాదించుకున్న కన్నేసి పట్టుకుపోయే విధానం మారాలి. వారు రూపాయి దాచుకున్నా అనుమానించే అడ్డమైన చర్యలు సరికాదు. నిజానికి ప్రజలు కడుపు కాల్చుకుని పొదుపు చేస్తుంటారు. రేపటి అసవరాలకు గాను పొదుపును అలవాటుగా మార్చుకున్నారు. ఇలా కూడబెట్టినదంతా సంపాదనకింద చూపాలంటే ఎలా సాధ్యమన్నది పాలకులు ఆలోచన చేయడం లేదు. ప్రధానంగా బ్యాంకులను ప్రజలకు చేరువ చేయాలి. డబ్బులను ధైర్యంగా బ్యాంకుల్లో వేయగలగాలి. ఇబ్బడిముబ్బడిగా బ్యాంకులు వేస్తున్న వడ్డింపులు దారుణంగగా ఉన్నాయి. టిడిఎస్ విధానంలోనూ మార్పులు రావాలి. ఆర్థిక రంగ సంస్కరణలపై ఆలోచన చేయాలి. బ్యాంకుల్లో వేసిన ప్రతిపైసాకు లెక్క చెప్పడం సాధ్యం కాదు. ఇకపోతే పైసాపైసా పొదుపు చేసుకుని బీమా కట్టినా దానిపైనా జిఎస్టీ వడ్డింపులు దారుణం కాక మరోటి కాదు. ఆరోగ్య బీమాపై జిఎస్టీ ఎంతవరకు సమంజసమో ఆలోచన చేయాలి. అతిగా డబ్బులు పోగయితే దానిగురించి అడగవచ్చు. ఆదాయం చూపమని కోరవచ్చు. కానీ 50 వేలకే లెక్కలు అడగడం వల్ల ప్రజలు బ్యాంకుల వైపు పోవడం లేదు. దాచుకోవాల్సిన డబ్బు విషయంలో ఓ విధానం అంటూ ఉండాలి. అది అక్రమమా సక్రమమా అన్నది గుర్తించకుండా డబ్బు కనిపిస్తే దానిపై పన్ను వేయడం, ఐటి దాడులు చేయడం వల్ల డబ్బులు దాచుకునేందుకు విదేశాలపై ఆధార పడుతున్నారు. నిజానికి దేశంలో నల్లధనం, అవినీతి పోవాలంటే రాజకీయ పార్టీల నుంచే ప్రక్షాళన మొదలవ్వాలి. ఖర్చు వందలు, వేల కోట్ల రూపాయలకు చేరిపోయింది. దేశంలో ఇప్పటికీ సరైన ప్రాజరోగ్య వ్యవస్థ లేదు. వ్యవసాయరంగం కుంగి కృషించిపోతోంది. పారదర్శక విధానాలు ఉంటేనే ప్రజలు కూడా పారదర్శకంగా ఉంటారు. ఇకపోతే ఎంపిల దుబారాను అరికట్టాలి. ప్రజాప్రతినిధులకు ఇచ్చేపెన్షన్లు తీసేయాలి. వారి జీతభత్యాల్లో కోతలు పెట్లాలి. ఇది దుబారాను అరికట్టడం కాగాలదు. అలాగే రాజ్యసభ ఎంపీల కోసం గత రెండేండ్లలో రూ.200 కోట్లను ప్రభుత్వం ఖర్చు చేసింది. ఎంపీల ప్రయాణ ఖర్చే రూ.63 కోట్లని ఆర్టీఐ ద్వారా వెల్లడైంది. కరోనా వైరస్ విజృంభించిన 2021`22లో రాజ్యసభ సభ్యుల కోసం ప్రభుత్వం వెచ్చించిన మొత్తం రూ.97 కోట్లు. ఇందులో దేశీయ ప్రయాణాల కోసం రూ.28.5 కోట్లు, అంతర్జాతీయ ప్రయాణాల కోసం రూ.1.28 కోట్లు ఖర్చయింది. అదేవిధంగా ఎంపీల జీతాలు




రూ.57.6 కోట్లు, మెడికల్ బిల్లులు రూ.17 లక్షలు, ఆఫీసు ఖర్చులు రూ.7.5 కోట్లని పేర్కొన్నారు. ఎంపీల సమాచార సాంకేతిక సహాయం కోసం రూ.1.2 కోట్లు ఖర్చు చేశారు. 2021`23లో మొత్తం రూ.100 కోట్లు ఖర్చు చేసినట్లు సెక్రటేరియెట్ తెలిపింది. రాజ్యసభ ఎంపీల ఖర్చు వివరాలు కోరుతూ మధ్యప్రదేశ్‌కు చెందిన ఓ వ్యక్తి గతేడాది దాఖలు చేసిన ఆర్టీఐ దరఖాస్తుకు అధికారులు జవాబిచ్చారు.

# పక్కా ప్రణాళికతో పనులు పూర్తి చేయాలి

**-అమ్మ ఆదర్శ పాఠశాల కింద మరమ్మతు పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్ రాహుల్ రాజ్**





**మెదక్, కొల్చారం మే 23( నినాదం న్యూస్):** మెదక్ జిల్లా కొల్చారం మండలం సంగాయపేట గ్రామంలో గురువారం రోజున అమ్మ ఆదర్శ పాఠశాల కింద ఆయా స్కూళ్లలో మరమ్మతు పనులు పక్కా ప్రణాళికతో పూర్తి చేయాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. గురువారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా కొల్చారం మండలం పోతన శెట్టిపల్లి చౌరస్తా, సంగాయిపేట ప్రభుత్వ ప్రాథమిక. పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కింద చేయాల్సిన మరమ్మతు పనులను క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్కూళ్లలో నీటి సరఫరా, విద్యుత్ పరికరాల ఏర్పాటు, మరుగుదోడ్ల మరమ్మతు, నీటి సదుపాయం, పాఠశాలల ఆవరణలో మరమ్మతు తదితర పనులపై సంబంధిత జిల్లా విద్యాశాఖ అధికారిని అడిగి తెలుసుకున్నారు ఎన్ని స్కూళ్లలో పనులు మొదలు పెట్టారు? ఎన్ని పూర్తి అయ్యాయో చర్చించారు. పనులు నాణ్యతతో చేయించాలని, ఎప్పటికప్పుడు పరిశీలించాలని సూచించారు. ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనులు గడువులోగా పూర్తి చేయించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఎంపికైన 562 అమ్మ ఆదర్శ పాఠశాలల్లో ఇప్పటి వరకు అభివృద్ధి పనులు ప్రారంభమై 60% పనులు పూర్తయినాయని, డీఈఓ కలెక్టర్కు వివరించగామిగతా పనులు వారంలో పూర్తి చేసి పెయింటింగ్ సిద్ధం చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారిని కలెక్టర్ ఆదేశించారు ప్రత్యేక అధికారులు మండల స్థాయిలో పనుల పురోగతిపై సమీక్షించి త్వరితంగా పూర్తయ్యేలా నిత్యం పర్యవేక్షించాలని అన్నారు.ఆయా అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ, మండల విద్యాశాఖ అధికారి నీలకంఠం, ఏ ఈ మహేష్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

---

## నల్లగుట్ట లక్ష్మి నర్సింహా స్వామి కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, మే 23 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గాజులరామారం డివిజన్, నల్లగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి కల్యాణ మహోత్సవం సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత కూన శ్రీశైలం గౌడ్ హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు శ్రీశైలం గౌడ్ ను ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి చల్లని దీవెనలు ప్రజలందరిపై ఉండాలని, ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఇంద్రసేన గుప్తా, యాదగిరి, నాగిళ్ల శ్రీనివాస్, శ్రీరాములు, యాం సాగర్, సురేష్, నర్సింహారెడ్డి, లక్ష్మణ్, సంజీవరెడ్డి, నరసమ్మ, కావలి శ్రీనివాస్, శంకర్ రెడ్డి, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న కంది శ్రీరాములును పరామర్శించిన జెకె శేఖర్ యాదవ్



**కుత్బుల్లాపూర్, మే 23 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం సుభాష్ నగర్ డివిజన్ భాజపా అధ్యక్షులు కంది శ్రీరాములు ఆరోగ్య పరిస్థితి తెలుసుకుని కుత్బుల్లాపూర్ అసెంబ్లీ కన్వీనర్ జెకె శేఖర్ యాదవ్ కంది శ్రీరాములు నివాసానికి వెళ్లి పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలలో ఈటెల రాజేందర్ గెలుపు కోసం కృషి చేసిన కంది శ్రీరాములు ఆరోగ్యం త్వరితగతిన కోలుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో కో కన్వీనర్ శివాజీ రాజు, చింతల్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ సదానంద్, గాజుల రామారం డివిజన్ అధ్యక్షులు సాయినాథ్ నేత, పర్వ వేణు, సతీష్, రాజేష్వార్ రావు, బలరాం, దుర్యోధన్ రావు, నాగరాజ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## నల్లగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు



**కుత్బుల్లాపూర్, మే 23 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం డివిజన్ నల్లగుట్ట శ్రీ లక్ష్మి నరసింహస్వామి జయంతి వేడుకలకు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సి శంబిపూర్ రాజు పార్టీ ముఖ్య నేతలతో కలిసి హాజరై స్వామివారికి అభిషేకం,కల్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు డి.విజయ్ రామ్ రెడ్డి,పుప్పాల భాస్కర్, బీఆర్ఎస్ నాయకులు కస్తూరి బాలరాజ్,కమలాకర్,నాగిళ్ళ శ్రీనివాస్, పరుష శ్రీనివాస్ యాదవ్, అజయ్ ప్రసాద్ గుప్తా పోలీసు గోవింద్ రెడ్డి,బాలకృష్ణ రెడ్డి సుంకరి శివ ముదిరాజ్, ముత్యపగా రఘు, ముసఖాన్ చిన్న చౌదరి, ఆంజనేయులు విజయ్ కుమార్, నాయకులు ఆలయ కమిటీ సభ్యులు ఇంద్ర సేనగుప్తా, యాదగిరి, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## బ్లాక్ బెయిల్ కు టికెట్ ఇచ్చి సమాజానికి ఇచ్చే సందేశం ఏమిటి



**కోదాడ,మే 23(నినాదం న్యూస్):** .. సమాజానికి పట్టిన చీడపురుగు నయా నయీమా....!ప్రశ్నించే గొంతుక రాకేశ్ రెడ్డి నా..... ఈనెల 27న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం నల్గొండ వరంగల్ పట్టభద్రులు అవగతం చేసుకొని తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలని టిఆర్ఎస్ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్చార్జ్ డాక్టర్ రాకేష్ కుమార్ స్పష్టం చేశారు. గురువారం కోదాడ టిఆర్ఎస్ కార్యాలయంలో ఆయన మాజీ ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్ తో కలిసి విలేకరులతో మాట్లాడారు... బెదిరించి డబ్బులు వసూలు చేయడం. ఆడవాళ్ళ ఫోటోలు మార్చడం. అవమానించటం.. రాజకీయ నాయకులను పరుష పదజాలంతో వ్యాఖ్యానించటం తదితర అభియోగాలపై 56 క్రిమినల్ కేసులను పునికి పుచ్చుకున్న నయా నయిం తీన్మార్ మల్లన్నకు తగిన బుద్ధి చెప్పిఉన్నత విద్యావంతుడు. మేధావి తెలంగాణ ప్రజల ఆకాంక్షల పట్ల శాస్త్రీయ అవగాహన ఉన్న ఏనుగుల రాకేష్ రెడ్డికి తొలి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు... రాష్ట్రంలోని ప్రముఖ కాంగ్రెస్ నాయకులను తిట్టిన తిట్టు తిట్టకుండా దుర్భాషలాడిన తీన్మార్ కు టికెట్ ఎలా ఖరారు చేశారో వారికే తెలియాలని అవహేళన చేశారు.. కోమటిరెడ్డి అన్నదమ్ములతోపాటు ఉత్తమ కుమార్ రెడ్డిని తీన్మార్ మల్లన్న ఏ స్థాయిలో విమర్శించిన విషయం మనందరికీ తెలిసిందే అన్నారు అటువంటి సమాజ చీడ పురుగుకు టికెట్ ఖరారు చేసి సమాజానికి ఏం సందేశం ఇద్దామనుకుంటున్నారని విమర్శించారు..

---

### నిరాడంబరంగా జీవించి, కార్మికులలో మమేకమైన

## పర్స సత్యనారాయణ జీవితం ఆదర్శప్రాయం



**కాప్రా, మే 23(నినాదం న్యూస్):** తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో కమలానగర్ ఆఫీస్ హాల్ లో ప్రముఖ సంఘసంస్కర్త శ్రీ భాగ్యరెడ్డి వర్మ 136వ జయంతి, ప్రముఖ కార్మికోద్యమ నాయకులు పర్స సత్యనారాయణ తొమ్మిదో వర్ధంతి సందర్భంగా సంస్మరణ సభను నిర్వహించారు. సభకు స్ఫూర్తి గ్రూపు బాధ్యులు గౌడుగు యాదగిరిరావు అధ్యక్షత వహించగా ముందుగా కార్మికోద్యమ నాయకులు పర్సా సత్యనారాయణ చిత్రపటానికి కోమటి రవి, ప్రముఖ సంఘ సంస్కర్త భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి నవ తెలంగాణ జనరల్ మేనేజర్ లింగారెడ్డి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కోమటి రవి మాట్లాడుతూ శ్రీ భాగ్యరెడ్డి వర్మ హైదరాబాదులో జన్మించి అంటరాని కులంలో జన్మించటం వలన, అనేక వివక్షల గురి అయినప్పటికీ చదువును అభ్యసించి సంఘసంస్కర్తగా వెలుగొందారని అన్నారు. బాలికల విద్య కొరకు దాదాపు 23 స్కూళ్లను ఏర్పాటు చేసి విద్యాబోధన ఆనాడే చేశారు. హైదరాబాద్ దగ్గర ఉన్న చాదర్ఘాట్ బ్రిడ్జి ఎదురుగా ఉన్న ఆది హిందూ భవన్ ఆయన నిర్మించిందని, ఆనాటి నుండి నేటి వరకు ఆ పరంపర కొనసాగుతూనే ఉంది అని చెప్పారు. ఆయన మేము అంటరాని వాళ్ళము కాము ఆనాడే మేము మూలపురుషులమని ప్రబోధించారు. ఆయన చేసిన కృషి తెలంగాణ కాకుండా దేశవ్యాప్తంగా సంఘసంస్కరణ ఉద్యమంలో భాగస్వామ్యం అయ్యారన్నారు. అంతేకాకుండా ప్రముఖ కార్మిక నాయకులు పర్సా సత్యనారాయణ సింగరేణి కార్మికుడిగా ప్రారంభించి శేషగిరి నాయకత్వంలో ముందుకు నడిచారని, పాలకులు శేషగిరిరావుని కాల్చి చంపిన తర్వాత కార్మికోద్యమాన్ని నిర్మించడంలో ప్రముఖ పాత్ర పోషించారన్నారు. తర్వాత పాలకులు అరెస్ట్ చేసి జైల్లో పెట్టారని చెప్పారు. చాకచక్యంతో జైలు నుంచి తప్పించుకొని తెలంగాణ సాయుధ పోరాటంలో భాగస్వామ్యం అయ్యారని చెప్పారు. 1952లో ఎమ్మెల్యేగా గెలిచినా, నిరాడంబరంగా జీవించి కార్మికులలో మమేకమయ్యారని వారి జీవితం ఆదర్శప్రాయం అని తెలిపారు. అనంతరం సీనియర్ నాయకులు శ్రీమన్నారాయణ మాట్లాడుతూ పర్స సత్యనారాయణ అందరికీ ఆదర్శప్రాయులన్నారు. నిజ జీవితంలో కూడా ప్రతి ఒక్కరిని ప్రోత్సహిస్తూ ముఖ్యంగా పత్రికా రంగాన్ని అభివృద్ధి చేయడం కొరకు ఆయన నిరంతరం కృషి చేశారని చెప్పారు. భాగ్యరెడ్డి వర్మ తెలంగాణ సాంస్కృతిక రంగంలో ఆయన చేసిన కృషి ఎంతో గొప్పదని అన్నారు. అనంతరం సభికులందరూ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జయరాజు, శివ, రేణు, ఎల్లయ్య, రుక్కయ్య, శారద, గౌస్య, శోభ, ఉన్నికృష్ణ, శ్రీనివాస్, రవి, సత్యనారాయణ, భరత్, తదితరులు పాల్గొన్నారు.

## మమతా బెనర్జీ వైఖరికి బిజెపి నాయకుల నిరసన



**అల్వాల్, మే 23 (నినాదం న్యూస్):** ముస్లింలకు ఓబీసీ కోటా కింద రిజర్వేషన్లు కల్పించడం జరిగిందని వారికి ఇచ్చిన ఓబీసీ సర్టిఫికెట్లను రద్దు చేస్తూ కలకత్తా హైకోర్టు తీర్పు ఇవ్వడం జరిగింది. ఈ ఉత్తర్వులను బిజెపి పార్టీ స్వాగతిస్తుందని అల్వాల్ సర్కిల్ బీజేపీ నాయకులు పేర్కొన్నారు. గురువారం అల్వాల్ పట్టణంలో పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ముస్లిం ఉప కులాలకు ఇచ్చిన ఓబీసీ హోదాను రద్దు చేస్తూ ఇచ్చిన హైకోర్టు తీర్పు అంగీకరించని మమతా బెనర్జీ వైఖరికి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో జరిగిన జిహెచ్ఎంసి ఎన్నికలలో 30 కి పైగా సీట్లలో ముస్లింలకు, ఓబీసీలకు అన్యాయం జరిగిందని, ఈ సందర్భంగా గుర్తు చేశారు. దేశంలో అన్ని రాష్ట్రాలలో కూడా ఓబీసీలకు జరుగుతున్న అన్యాయం ఖండించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబిసి జనరల్ సెక్రెటరీ నందనం దివాకర్, సీనియర్ బీజేపీ నాయకులు దండుగుల వెంకటేష్, మల్కాజిగిరి కో కన్వీనర్ మల్లికార్జున గౌడ్, వినయ్ శంకర్, మల్లికార్జున యాదవ్, అజిత్ సాయి, చారి, పర్వతాలు, కౌకూరు శ్రీనివాస్, శ్రీకాంత్, ఎం ప్రదీప్, పద్మిని, తదితరు పాల్గొన్నారు.

## పట్టభద్రులార... సాధారణ ఓటరుకు మార్గదర్శకం అవ్వండి



**కేసముద్రం, మే 23, (నినాదం న్యూస్):** ఈనెల 27న వరంగల్ నల్లగొండ ఖమ్మం శాసనమండలి పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నిక జరగనున్న నేపథ్యం లో....ఇట్టి ఎన్నికల గురించి ఎంపీపీ చంద్రమోహన్ నేడు విలేకరులతో మాట్లాడుతూ... ఇక్కడ ఎమ్మెల్సీగా ఎన్నికైన పల్లా రాజేశ్వరరెడ్డి జనగాం ఎంఎల్ఏగా గెలిచి, ఎంఎల్సి కి రాజీనామా చేయడంతో ఈ స్థానానికి ఉప ఎన్నిక వచ్చింది. సిట్టింగ్ స్థానాన్ని తిరిగి గెలుచుకొని సత్తా చాటాలని బిఆర్ఎస్ పార్టీ సర్వశక్తులు ధారపోస్తోంది. బిఆర్ఎస్ అభ్యర్థిగా ఏనుగుల రాకేష్ రెడ్డి బరిలో ఉన్నారు. అధికార కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీలో ఉన్న తీన్మార్ మల్లన్న గెలుపుని కాంగ్రెస్ పార్టీ యంత్రాంగం ప్రతి ష్టాత్మకంగా తీసుకొని పనిచేస్తోంది. మొదటి ప్రాధాన్యత ఓటుతోనే మల్లన్న గెలవడానికి సీఎం రేవంత్ రెడ్డి వ్యూహాలు రచించి అమలు చేస్తున్నారు. రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిథులు, కాంగ్రెస్ నాయకులు అంతా ఎమ్మెల్సీ ఉప ఎన్నిక బాధ్యతల్లో నిమగ్నమైనారు. ఎంపి ఎన్నికల్లో తెలంగాణలో ఎక్కువ సీట్లు గెలుస్తామనే అంచనాలో ఉన్న బిజెపి గుజ్జుల ప్రేమేందర్రెడ్డిని అభ్యర్థిగా పెట్టి విజయం కోసం కృషి చేస్తోంది. ఈ ఎన్నికని మూడు ప్రధాన రాజకీయ పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకొని పనిచేస్తున్నాయి కాబట్టి మేధావి వర్గం అయిన పట్టభద్రులు ఆలోచించి స్వార్థ పరులకు , ఊసర వెల్లుల కు కాకుండా నిజాయితీ పరుడిని ఎన్నుకొని సాధారణ ఓటరుకు మార్గదర్శకం కావాలని చంద్రమోహన్ కోరారు. ఈ ఎన్నికలో నమోదు చేసుకున్న పట్టభద్రులకుమాత్రమే ఓటు ఉంటుంది. సహజంగా ఎన్నిక ఏదైనా ఓట్ల కొనుగోలు సర్వసాధా రణమైంది. ఇక్కడ విద్యావంతులైన ఓటర్లను ప్రలోభ పెట్టడానికి పార్టీలు సిద్ధమౌతున్నాయి.లిమిటెడ్ ఓట్లు కావడంతో తమకు పడే ఓట్లు, ఇతర పార్టీలకుపడే ఓట్లు, తటస్థులు అని ఓటర్ల జాబితాని బట్టి రాజకీయ నాయకులు టిక్ పెట్టుకొని లెక్కలు వేస్తారు. పార్టీకి పడతాయనకునే గ్యారంటీ ఓట్లకితోడు, తటస్థ ఓటర్లను తమవైపు తిప్పుకోవడానికి పార్టీలు పలు ప్రయత్నం చేస్తున్నాయి. అయితే ఇక్కడ ఓటర్లు విద్యావంతులు కావడంతో ఓటుకి నోటు అంటే పట్టభద్రులు ఫీల్ అయ్యే ప్రమాదం ఉన్నందున ఖర్చుల వంకతో నగదు ఇచ్చి ఓట్లు రాబట్ట దానికి పార్టీలు సిద్ధమౌతున్నారు. డబ్బు తమ చేతికి వస్తే ఇక్కడ కూడా అవకాశం ఉన్నంత నొక్కేయడానికి కొందరు నాయకులు కాచుకొని కూర్చున్నారు.ఈ ఎన్నికల్లో ఓటర్లంతా డిగ్రీ చదివిన వాళ్ళు. కనుక ఎవరికి ఓటేసి గెలిపిస్తే ప్రయోజనం అనే ఆలోచన శక్తి వారికి ఉంటుంది. కాబట్టి ఓటేసే విషయంలో మీరే న్యాయ నిర్ణేతలు కావాలి, అని చంద్రమోహన్ పిలుపు ఇచ్చారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి: ఎస్సై సత్యనారాయణ గౌడ్



**తుంగతుర్తి,మే 23(నినాదం న్యూస్):** తిరుమలగిరి మండలం కొక్య నాయక్ తండ గ్రామంలో సూర్యాపేట ఎస్పీ రాహుల్ హెగ్డే ఆదేశాల మేరకు తిరుమలగిరి ఎస్సై సత్యనారాయణ కళాభృందం అధ్వర్యంలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఎస్సై సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ జిల్లా ఎస్పి రాహుల్ హెగ్డే ఐపిఎస్ అధ్వర్యంలో మహిళల రక్షణపై పటిష్టంగా పని చేస్తున్నామని గ్రామాల్లో ఎలాంటి సమస్యలు వచ్చినా శాంతి భద్రతలకు ఆటంకం కలిగించకుండా పరిష్కారం చేసుకోవాలని చట్టాలను చేతుల్లోకి తీసుకోకుండా వాటిని గౌరవించి పోలీస్ వారికి తెలియజేయాలని ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలని సోషల్ మీడియాలో ఎవరినైనా ఉద్దేశించి అభ్యంతరకరమైన పోస్టులు పెట్టరాదని అన్నారు.సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కాకుండా వ్యక్తిగత వివరాలు బ్యాంక్ ఖాతా ఏటీఎం కార్డ్ వివరాలు ఓటిపి వివరాలు ఇతరులకు తెలచేయకుండా ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కాకూడదని యువత చెడు వ్యసనాల బారిన పడకూడదని తెలిపారు.మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరారు.సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేసి అలాగే వేధింపులపై 100 కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు.పోలీసు కళాబృందం సాంస్కృతిక,జానపద కార్యక్రమాలతో సామాజిక అంశాలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ హేమచంద్ర,పిల్లే కళాబృందం,ఇంచార్జ్ యల్లయ్య,గోపి,క్రిష్ణ,చారి, గురులింగం పాల్గొన్నారు.

---

## గానుగాపూర్ శ్రీ దత్తాత్రేయ స్వామిని దర్శించుకున్న కార్పోరేటర్ రావుల శేషగిరి దంపతులు



**కుత్బుల్లాపూర్, మే 23 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజుల రామారావు డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి దంపతులు గురువారం గానుగాపూర్ లోని శ్రీ దత్తాత్రేయ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రావుల శేషగిరి అనుచర నాయకులు మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సత్యనారాయణ వ్రతంను ఆచరించిన భక్తులు

**-ఆలయ పూజారి సత్య పండిట్**



**మల్కాజిగిరి, మే 23(నినాదం న్యూస్):** ఆనంద్బాగ్ లోని సాయి బాబా ట్రస్ట్, సాయిబాబా ఆలయము నందు గురువారం క్రోధి నామ సంవత్సర వైశాఖ పూర్ణిమ సందర్భంగా శ్రీ సత్యనారాయణ వ్రతం, అన్న ప్రసాద వితరణను నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పాల్గొని భక్తి శ్రద్ధలతో శ్రీ సత్యనారాయణ వ్రతం ఆచరిచినారని ఆలయ పూజారి సత్య పండిట్ తెలిపారు. ఈ కార్యక్రమం లో సాయిబాబా ట్రస్ట్ ఆనంద్ బాగ్ కమిటీ సభ్యులు చైర్మన్ సుభాష్, ఉప ప్రధాన అధ్యక్షులు మనోహర్, కార్యదర్శి సమ్మా రావు, ట్రెజరీ రామకృష్ణ, ఆర్ ఎస్ మూర్తి, మల్లికార్జున్, కమిటీ సభ్యులు నాగ మురళి, తదితరులు పాల్గొన్నారు.

## తడి పొడి చెత్తను చెత్త సేకరణ ఆటోలకే అందించేలా ప్రజలకు అవగాహన కల్పించాలి

**-డిప్యూటీ కమిషనర్ నరసింహ**



**కుత్బుల్లాపూర్, మే 23 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిదిలో శానిటరీ ఫీల్డ్ అసిస్టెంట్లు, కుత్బుల్లాపూర్ ఆర్ పి ల తో కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలో ఒక్క జివిపి పాయింట్ లేకున్నా శానిటరీ ఫీల్డ్ అసిస్టెంట్, ఆర్పీలు, పొదుపు సంఘ గ్రూపు సభ్యులు ఇంటింటికి వెళ్లి చెత్త ను స్వచ్ఛ ఆటోలో వేసేలా అవగాహన కల్పించాలని సూచించారు. బయట ప్రాంతాలలో వేయకుండా ప్రజల్లో సామాజిక స్పృహ చైతన్యం కల్పించేలా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో వి నర్సింహ డిప్యూటీ కమిషనర్, డాక్టర్ భార్గవ నారాయణ ఏ ఎం ఓ హెచ్, హిమబిందు, డిప్యూటీ ప్రాజెక్టు అధికారి తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల దశాబ్ది ఉత్సవాలకు ఎమ్మెల్యే ఆహ్వానం



**అల్వాల్, మే 23 (నినాదం న్యూస్) :** అల్వాల్ లోని జై శ్రీ రేణుక వద్ద నిర్వహించబోయే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలకు మల్కాజ్గిరి నియోజకవర్గ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని వారి నివాసంలో కలిసి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం గ్రేటర్ హైదరాబాద్ ప్రెసిడెంట్ పి సురేందర్ రెడ్డి ఆహ్వానించారు. ఆయనతోపాటు ఉద్యమకారుడు ఢిల్లీ పరమేష్, తదితరులు ఉన్నారు.

## గాలివానతో రైతన్న అతలాకుతలం

- గాలి వాన బీభత్సం
- మళ్లీ తడిసిన ధాన్యం కుప్పలు
- విరిగిపడిన చెట్లు
- తెగిపడిన కరెంటు వైర్లు





**కొల్చారం 23 మే నినాదం న్యూస్:**
అకాల వర్షాలు రైతన్నను అతలాకుతలం చేస్తున్నాయి. ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికి వచ్చింది అని సంతోష పడగానే ఈ అకాల వర్షాల వలన అటు ధాన్యం మిల్లుకు చేరక ఇటు వర్షాలు పడడం వల్ల ధాన్యాన్ని ఆరబెట్టలేక రైతన్న గుండె విలవిలలాడుతోంది.ఏమి తోచని అయోమయ స్థితిలో రైతన్న.మెదక్ జిల్లా కొల్చారం మండల వ్యాప్తంగా పలు గ్రామాలలో గాలివాన బీభత్సం సృష్టించింది. గురువారం సాయంత్రం మండల పరిధిలోని సంగాయిపేట, రంగంపేట, పైతర, తుక్కాపూర్ గ్రామాలలో బలమైన ఈదురుగాలులతో కూడిన వర్షం పడింది. రంగంపేట లోని కింది బజార్, పాఠశాల రంగనాలలో, పైతరలో పలుచోట్ల ఈదురు గాలుల దాటికి చెట్టుకొమ్మలు విరిగి కరెంటు వైర్లు తెగి తెగిపడ్డాయి. పోతంశెట్టిపల్లి, సంగాయిపేట, పైతర, తుక్కాపూర్ గ్రామాలలో కొనుగోలు కేంద్రాలలో నిలువ ఉంచిన ధాన్యం కుప్పలు మళ్లీ తడిసి ముద్దయ్యాయి. వరి కోత కోసి నెల రోజులు గడుస్తున్నా అధికారుల నిర్లక్ష్యంతో ఇప్పటివరకు తూకం జరగలేదన్నారు. ఇప్పటికే మూడు పర్యాయాలుగా కురిసిన వానలకు ధాన్యం కుప్పలు తడిసి మొలకలు రావడంతో ఇబ్బందులు ఎదుర్కొన్న రైతులు మొలకెత్తిన ధాన్యం వేరు చేసి మిగిలిన ధాన్యం ఆరబోసి కుప్పనూర్చిపెట్టారు. గురువారం సాయంత్రం వచ్చిన వర్షానికి ధాన్యం రాశులు మళ్లీ పూర్తిగా తడవడంతో రైతులు బావురుమంటున్నారు. అధికారులు తడిసిన ధాన్యం కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుని, కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేసేలా చూడాలని రైతులు కోరుతున్నారు.



## స్ట్రాంగ్ రూం పరిశీలించిన రఘురాం రెడ్డి



**ఖమ్మం ప్రతినిధి మే 23(నినాదం న్యూస్):**
ఖమ్మం రూరల్:మండలంలోని పొన్నేకల్ వద్దగల కిట్స్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఎంపీ ఎన్నికల ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని, ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూ%శీ%ను కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి గురువారం పరిశీలించారు. సిబ్బంది ద్వారా వివరాలు తెలుసుకున్నారు. రఘురాం రెడ్డి వెంట రాష్ట్ర విద్యా, మౌలిక వసతుల కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, ప్రధాన ఎలక్షన్ ఏజెంట్ తుళ్లూరి బ్రహ్మయ్య, నాయకులు కొప్పుల చంద్రశేఖర రావు, నరాల నరేష్ ఉన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ప్రచార రథాలను ప్రారంభించిన వద్ది రాజు, తాత మధు

**ఖమ్మం ప్రతినిధి మే 23(నినాదం న్యూస్):**
రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధుతో కలిసి పార్టీ ప్రచార రథాలను జెండా ఊపి ప్రారంభించారు. శాసనమండలికి నల్లగొండ -ఖమ్మం-వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గం నుంచి జరుగుతున్న ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా ఏనుగుల రాకేష్ రెడ్డి పోటీ చేస్తున్న విషయం తెలిసిందే.ఆయనకు ఘన విజయం చేకూర్చేందుకు గాను బీఆర్ఎస్ ప్రచారాన్ని మరింత ముమ్మరం చేసింది.ఇందులో భాగంగా గురువారం ఉదయం ఖమ్మం తెలంగాణ భవన్ ప్రాంగణంలో పార్టీ ప్రచార రథాలను (ఆటోలు) ఎంపీ రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధు, సీనియర్ నాయకులు ఆర్జేసీ కృష్ణ, శీలంశెట్టి వీరభద్రం, పగడాల నాగరాజు తదితర ప్రముఖులు గులాబీ జెండాలు ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా "జై తెలంగాణ జైజై తెలంగాణ"," వర్ధిల్లాలి వర్ధిల్లాలి కేసీఆర్ నాయకత్వం వర్ధిల్లాలి"," జిందాబాద్ జిందాబాద్ బీఆర్ఎస్ జిందాబాద్"," రాకేష్ రెడ్డికే మన ఓటు గెలిపిద్దాం గెలిపిద్దాం"," బీఆర్ఎస్ అభ్యర్థి రాకేష్ రెడ్డిని గెలిపిద్దాం అంటూ పెద్ద పెట్టున నినాదాలిచ్చారు.

## కల్తీ విత్తనాలతో తస్మాత్ జాగ్రత్త : డిఎస్పి



**ఇల్లందు,మే23(నినాదం న్యూస్):**
రైతన్నలు పలు రకాల పంటల సాగులో కల్తీ విత్తనాలతో జాగ్రత్తగా ఉండాలని ఇల్లందు డిఎస్పీ చంద్రభాను రైతులకు సూచించారు.గురువారం మండల పరిధిలోని కొమరారం గ్రామంలో రైతులకు కల్తీ విత్తనాలపై అవగాహన కల్పించి మాట్లాడారు.రైతులు తప్పనిసరిగా లైసెన్స్ ఉన్న షాపులలో మాత్రమే విత్తనాలను కొనుగోలు చేసి రసీదు తీసుకోవాలని సూచించారు.తక్కువ డబ్బు వ్యయంతో అధిక దిగుబడి వస్తుందని చెప్పే వ్యక్తులపై అప్రమత్తంగా ఉండాలని కోరారు.నాసిరకం,లైసెన్స్ లేకుండా విత్తనాలు,ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు అమ్మేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఏమైనా సమస్యలు ఉంటే వ్యవసాయ అధికారులతో పాటుగా పోలీస్ శాఖకు తెలపాలన్నారు.గుండాల సీఐ ఎల్.రవీందర్,కొమరారం ఎస్ఐ సోమేశ్వర్ పాల్గొన్నారు.

# రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**ఖమ్మం మే 23, ( నినాదం న్యూస్):**
టియుడబ్ల్యూజెఐజేయు రాష్ట్ర మూడవ మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కే .రామనారాయణ పిలుపునిచ్చారు. గురువారం ఖమ్మం లో మహాసభలకు సంబంధించిన కార్యాలయాన్ని ఆయన ప్రారంభించి ప్రసంగించారు. జర్నలిస్టుల హక్కుల కోసం పోరాడే ఏకైక సంఘం టి యు డబ్ల్యు జే ఐ జేయు అని ఆయన పేర్కొన్నారు. గొప్ప పోరాట చారిత్రక నేపథ్యం కలిగిన ఐజేయు రాష్ట్ర మహాసభలు ఖమ్మం జిల్లాలో జూన్ 19, 20 తేదీల్లో జరుగుతున్నాయని, ఆ సభలను కని విని ఎరుగని రీతిలో గొప్పగా నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. అట్టహాసంగా జరిగే ఈ మహాసభలకు ఐజ యు జాతీయ అధ్యక్షులు, మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాసరెడ్డి తో పాటు రాష్ట్ర అధ్యక్ష ,ప్రధాన , కార్యదర్శి నగునూరి శేఖర్ , విరాహత్ అలీ, రాష్ట్ర నలుమూలల నుంచి అనేకమంది సంఘ నాయకులు హాజరవుతారని అన్నారు. ఖమ్మంలో జరిగే ఈ మహాసభల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క , రాష్ట్ర రెవెన్యూ ,గృహ నిర్మాణ సమాచార పౌర



సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి . రాష్ట్ర వ్యవసాయ గిడ్డంగులు సహకార శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ను మహాసభలకు ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు . అదేవిధంగా రాష్ట్రస్థాయిలో ప్రధాన ప్రతిపక్ష పార్టీ నేత తో పాటుగా విపక్ష పార్టీల నేతలు, పలువురు ప్రజాప్రతినిధుల ను ఈ మహాసభలకు ఆహ్వానించనున్నట్లు రామ్ నారాయణ పేర్కొన్నారు. , రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి దాదాపు 300 మందికి పైగా ప్రతినిధులు ఈ మహాసభలకు హాజరవుతారు అన్నారు . మహాసభలకు ఖమ్మం జిల్లా ఆతిథ్యం ఇస్తున్నందున నిర్వహణ గొప్పగా ఉండాలని, ఎటువంటి లోటుపాట్లకు తావు లేకుండా ఘనంగా ఏర్పాట్లు జరగాలని ఆయన సంఘ నాయకులకు, సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యు జే ఐ జేయు ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వనం వెంకటేశ్వర్లు, ఏనుగు వెంకటేశ్వరరావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మాటేటి వేణుగోపాల్, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర నాయకులు ఖదీర్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆవుల శ్రీనివాసరావు, కనకం సైదులు, జిల్లా నాయకులు నలజాల వెంకటరావు, నగర అధ్యక్ష కార్యదర్శులు మైస పాపారావు, చెరుకుపల్లి శ్రీనివాసరావు, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.కె మొహిద్దిన్, నాయకులు కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్నను ఎమ్మెల్సీగా గెలిపించండి

**ఇల్లందు, మే 23 (నినాదం న్యూస్):** ఖమ్మం-నల్గొండ-వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి,ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్నను ఎమ్మెల్సీగా భారీ మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ నాయకులు,కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు.అందులో భాగంగానే గురువారం నియోజకవర్గ పరిధిలోని బయ్యారం మండలంలో మండల అధ్యక్షులు కంబాల ముసలయ్య,పిఏసిఎస్ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి,మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి మల్కూరి వీరారెడ్డి పట్టబదులను కలిసి ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి చట్టసభల్లోకి పంపాలని కోరారు.బయ్యారం పిఏసిఎస్ డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి,వెలుపల శీను,నాయకులు శ్రీనివాస్ రెడ్డి,సుమన్,సంపత్, శీను,నరసయ్య,మీరా,ఉపేంద,రావుల శ్రీను,షేక్ జానీ,జనార్దన్,తదితరులు పాల్గొన్నారు.



## విత్తన దుకాణాలను పరిశీలించిన అధికారులు

**-నకలి విత్తనాలు అమ్మితే చర్యలు తప్పవు : సబ్ ఇన్స్పెక్టర్**



**కారేపల్లి, మే 23 (నినాదం న్యూస్):**
కారేపల్లి మండల కేంద్రంలోని పలు విత్తన దుకాణాలను గురువారం మండల వ్యవసాయ శాఖ అధికారి (ఏవో) ఉమామహేశ్వర్ రెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ (ఎస్సై) ఎన్ రాజారాం తనిఖీ చేసి,షాపులోని స్టాక్ రిజిస్టర్ లను, విత్తన ప్యాకెట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. అదేవిధంగా విత్తన దుకాణాల డీలర్లు నాణ్యమైన విత్తనాలు రైతులకు విక్రయించాలని, స్టాక్ బోర్డులు, విత్తనాలకు సంబంధించిన లైసెన్స్ కాపీలు విధిగా షాప్ నందు ఉంచుకోవాలని షాప్ యాజమాన్యాలకు అధికారులు సూచించారు. అదేవిధంగా అనుమతి లేని నకిలీ విత్తనాలను అమ్మినట్లయితే, ఎంఆర్పి ధర కన్నా ఎక్కువగా విక్రయించిన క్రిమినల్ కేసులు నమోదు అవుతాయని హెచ్చరించారు..

## ప్రేమేందర్ రెడ్డికే పట్టం కట్టాలి

- బిజెపికి మొదటి ప్రాధాన్యత కల్పించాలి
- పట్టభద్రులను కోరిన బిజెపి నేతలు
- నిబద్ధత కలిగిన వ్యక్తి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి బిజెపి నాయకులు శ్యామ్ నాయక్, తురక నారాయణ

**కారేపల్లి, మే 23 (నినాదం న్యూస్):**
వరంగల్, నల్గొండ, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో నిబద్ధత కలిగిన వారికే పట్టం కట్టాలని, అది కేవలం భారతీయ జనతా పార్టీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి గెలవడంతోనే సాధ్యమవుతుందని వైరా నియోజకవర్గ నాయకులు శ్యామ్ రాథోడ్, సింగరేణి మండల భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు తురక నారాయణ అన్నారు. గురువారం సింగరేణి గ్రామంలో గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ధర్మంగా ప్రజల కోసం నిబద్ధతతో పాలన సాగించే నాయకత్వాన్ని ఎంచుకోవాల్సిన బాధ్యత భవిష్యత్తు తరాల వారధిగా ఉన్న యువతపై ఉందన్నారు. అటువంటి యువత నిబద్ధత గల గుజ్జుల ప్రేమేందర్ రెడ్డికి తమ ఓటు వేసి గెలిపించాలన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థులుగా నిలబడే ఇతర పార్టీలకు చెందిన వ్యక్తులు తమ స్వార్థం కోసం మాత్రమే పోటీ చేస్తున్నారని వారికి పట్టభద్రులు



సరైన బుద్ధి చెప్పాలన్నారు. పోటీ చేస్తున్న వ్యక్తులు గతంలో రెండు వ్యతిరేక పార్టీలలో ఉండి మరల తమ స్వార్థం కోసం పార్టీలు మారి నేడు పట్టభద్రుల ఓట్ల కోసం వస్తున్నారన్నారు. గెలిచినా ఓడినా ఒకే పార్టీలో ఉంటూ, నమ్మిన సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేస్తూ నేడు పట్టభద్రుల సమస్యలను శాసనమండలిలో వినిపించేందుకు గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి సిద్ధమయ్యారని అన్నారు. ఈనెల 27వ తేదీన జరిగే ఎన్నికలలో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గుజ్జుల ప్రేమేందర్ రెడ్డిని గెలిపించాలని కోరారు..ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి మేకల మల్లేష్, నాయకులు కరణ్ సింగ్,రవి,కళ్యాణ్, మోహన్, శ్రావణ్ పాల్గొన్నారు..

## పట్టభద్రుల సమస్యలపై ప్రశ్నించే గొంతుకనవుతా

- ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రేమేందర్ రెడ్డిని గెలిపించాలి



**ఆళ్లపల్లి మే 23 నినాదం న్యూస్:**
ఈనెల 27వ తేదీన జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గుజ్జుల ప్రేమేందర్ రెడ్డిని గెలిపించాలని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు తాటికొండ శ్రీనివాస చారి కోరారు. మండల పరిధిలోని మర్కోడు తదితర గ్రామాల్లో ఓటర్లను కలుసుకొని ఓట్లు అభ్యర్థించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా నిలపాలన్న సంకల్పంతో అహర్నిశలుగా కృషి చేస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్ఫూర్తితో పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తానని పట్టభద్రులకు సంబంధించిన అనేక రకాల సమస్యలపై పూర్తి అవగాహన కలిగిన వాటిని పరిష్కరించాలన్న చిత్తశుద్ధి ఉన్న వ్యక్తి ప్రేమేందర్ రెడ్డి అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలు

- ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి
- జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సింహాచలం

**కారేపల్లి, మే 23 (నినాదం న్యూస్):**
కారేపల్లి మండల కేంద్రంలో నేటి నుండి నిర్వహించనున్న అడ్వాన్సుడు ఇంటర్ ప్రథమ, ద్వితీయ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం. సింహాచలం గురువారం తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల, తెలంగాణ మోడల్ కళాశాలలో ఈ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. పరీక్షలకు మొత్తం 400 మంది విద్యార్థులు హాజరుకానున్నట్లు సింహాచలం తెలిపారు. ఈ పరీక్షా కేంద్రాలలో కారేపల్లి, కామేపల్లి కస్తూరి భా గాంధీ కళాశాల విద్యార్థులు,



మైనార్టీ , గాంధీనగర్ ట్రైబల్ వెల్ఫేర్ జూనియర్ కళాశాల, కామేపల్లి గవర్నమెంట్ జూనియర్ కళాశాలకు సంబంధించిన విద్యార్థిని, విద్యార్థులు ఈ సప్లమెంటరీ పరీక్షలకు హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు. ఉదయం తొమ్మిది గంటల నుండి, మధ్యాహ్నం పన్నెండు గంటల వరకు ఫస్ట్ ఇయర్, మధ్యాహ్నం రెండు గంటల ముప్పై నిమిషాల నుండి ఐదు గంటల ముప్పై నిమిషాల వరకు ద్వితీయ సంవత్సరం పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పరీక్షలకు ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చిన అనుమతి ఇస్తామన్నారు. ఈ అవకాశాన్ని సప్లమెంటరీ రాసే విద్యార్థిని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ సింహాచలం కోరారు..

## ఏపీజే అబ్దుల్ కలాం జాతీయ అవార్డు గ్రహీతలకు సన్మానం

**ఖమ్మం మే 23, ( నినాదం న్యూస్):**
ఖమ్మం జిల్లా యూనిటీ ఆఫ్ మాల ఆధ్వర్యంలో అంతర్జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ జూగుంట్ల శ్రీనివాస్ ను , ఏపీజే అబ్దుల్ కలాం జాతీయ అవార్డు గ్రహీత మోటపోతుల బాబురావు ను ఘనంగా సన్మానించడం జరిగింది . యూనిటీ ఆఫ్ మాల జిల్లా అధ్యక్షులు కందుల ఉపేందర్ అధ్యక్షతన , జిల్లా కార్యదర్శి అవుట మధు , వర్కింగ్ ప్రెసిడెంట్ జాగటి మధు పర్యవేక్షణలో జరిగిన ఈ సన్మాన కార్యక్రమం లో కార్పొరేటర్ బిజీ క్లైమేట్ మాట్లాడుతూ జూగుంట్ల శ్రీనివాస్ పోస్టల్ డిపార్ట్మెంట్లో ఉన్నత ఉద్యోగం చేస్తూ నిరంతరం ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ... విద్యా , వైద్యం పొందలేని నిరుపేదలకు ఆపన్న హస్తము అందిస్తూ.. వివిధ సామాజిక రంగాల్లో పనిచేస్తున్న సంఘాలతో కలిసి పని చేస్తూ సామాజిక స్పృహ కలిగిన గొప్ప మనసున్న వ్యక్తి అని కొనియాడారు . వారికి అంతర్జాతీయ సేవారత్న అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు . అలాగే సీనియర్ జర్నలిస్టు , ప్రజా సేవకులు ఆంధ్రప్రభ పత్రిక సీనియర్ పాత్రికేయులు మోటపోతుల బాబురావు కూడా జాతీయస్థాయిలో డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం అవార్డును అందుకోవడం ఆనందంగా ఉందన్నారు . వారు ఇరువురు యూనిటీ ఆఫ్ మాల జిల్లా కమిటీకి రెండు కళ్ళ వంటి వారు అని , వీరి సహాయ సహకారాలు దళిత జాతి అభివృద్ధికి ఎంతో అవసరమని యూనిటీ ఆఫ్ మాల స్టీరింగ్ కమిటీ సభ్యులు గులగట్టు ఎల్లయ్య తెలిపారు . వీరు ఇరువురి



ప్రజాసేవ జిల్లావ్యాప్తంగా గుర్తింపు పొందినవారని స్టీరింగ్ కమిటీ సభ్యులు చిలక బత్తిని కనకయ్య తెలియజేశారు . దళిత జాతి చైతన్యం కోసం వారి హక్కుల కోసం సన్మాన గ్రహీతలు ఎల్లప్పుడూ పాటుపడుతుంటారని రిటైర్డ్ లెక్చరర్ సుఖ భోగి కోటేశ్వరరావు అన్నారు . ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పిల్లి విజయ్ పాల్ మరియు అనేక మండలాల నుండి మండల స్థాయి నాయకులు , పూర్తి జిల్లా కార్యవర్గం హాజరై సన్మాన కార్యక్రమాన్ని జయప్రదం చేసి దళితులలో స్ఫూర్తిని నింపారు .

## ధరణి ప్రత్యేక డ్రైవ్ లో పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ విపి గౌతమ్**



**ఖమ్మం, మే 23, ( నినాదం న్యూస్):**
ధరణి ప్రత్యేక డ్రైవ్ లో భాగంగా ధరణి పెండింగ్ దరఖాస్తులను నెలాఖరులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. గురువారం కలెక్టర్ ఖమ్మం రూరల్ తహశీల్దార్ కార్యాలయంలో ఖమ్మం రూరల్, అర్బన్ మండలాల ధరణి పెండింగ్ దరఖాస్తుల సమీక్ష చేశారు. మండలాలకి సంబంధించి ధరణి పెండింగ్ దరఖాస్తులు, రిజిస్ట్రేషన్ స్లాట్ ల గురించి తహశీల్దార్లను ని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ధరణి దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక డ్రైవ్ చేపట్టిందని, ప్రతి దరఖాస్తు పరిష్కార దిశగా చర్యలు చేపట్టిందని ఆయన తెలిపారు. ఖమ్మం రూరల్ మండలంలో టీఎం33, మ్యూటేషన్ తదితర అన్ని రకాల దరఖాస్తులను కలుపుకొని ధరణి లో 176 దరఖాస్తులు, 10 రిజిస్ట్రేషన్ స్లాట్ లు, ఖమ్మం అర్బన్ మండలంలో ధరణికి సంబంధించి 171, రిజిస్ట్రేషన్ స్లాట్ లు 10 పెండింగ్ లో ఉన్నట్లు ఆయన అన్నారు. ఖమ్మం రూరల్ మండలంలో పరిష్కారానికి సిద్ధంగా ఉన్న 42, ఖమ్మం అర్బన్ మండలంలో 30 పిఓబీ దరఖాస్తుల ఫైళ్లను కలెక్టర్ పరిశీలించారు. పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం అతిముఖ్య%శీ%గా భావించి, నెలాఖరు లోగా పూర్తిచేయాలని కలెక్టర్ తహశీల్దార్లను ఆదేశించారు. కలెక్టర్ తనిఖీల సందర్భంగా ఖమ్మం రూరల్, అర్బన్ మండలాల తహసీల్దార్లు పి. రాంప్రసాద్, సిహెచ్. స్వామి, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## తీన్మార్ మల్లన్నను గెలిపించాలి : వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్

**కారేపల్లి, మే 23 (నినాదం న్యూస్):**
ఈ నెల 27న జరిగే పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను భారీ మెజార్టీతో గెలిపించాలని వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ పట్టభద్రులకు పిలుపునిచ్చారు. తీన్మార్ మల్లన్న విజయాన్ని కాంక్షిస్తూ గురువారం రాత్రి కారేపల్లి లో నిర్వహించిన పట్టభద్రుల కాంగ్రెస్ శ్రేణుల సమావేశంలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ.. భారీ మెజార్టీతో తీన్మార్ మల్లన్న ను గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైరా నియోజకవర్గంలో బొర్ర రాజశేఖర్, పగడాల మంజుల, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు పట్టభద్రులు తదితరులు పాల్గొన్నారు..

# నిర్దేశిత గడువులోగా అమ్మ ఆదర్శ పాఠశాల పనులు పూర్తి చేయండి

**బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే.. ఇంజనీరింగ్ అధికారులతో అభివృద్ధి పనులు డీసిల్టింగ్ పనుల పురోగతిపై సమీక్ష**



**వరంగల్ జిల్లా ప్రతినిధి మే 23 (నినాదం న్యూస్):** నిర్దేశిత గడువులోగా అమ్మ ఆదర్శ పాఠశాల పనులు పూర్తి చేయాలని, బల్దియా కమీషనర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు.గురువారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో బల్దియా వ్యాప్తంగా అమ్మ ఆదర్శ పాఠశాల ఇంజనీరింగ్ పనుల పురోగతి పై ఏర్పాటు చేసిన సమావేశం లో కమీషనర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా హన్మకొండ పరిధి లో ఏ ఈ ల వారిగా పాఠశాలల్లో పూర్తి చేసిన కొనసాగుతున్న వివిధ పనుల వివరాలను సమీక్షిస్తూ ఇంజనీరింగ్ అధికారులు సాంకేతిక నిపుణులని (టెక్నికల్ ఎక్స్ పర్ట్స్) పనుల్లో జాప్యం లేకుండా వెంటనే పూర్తి చేయాలని, వరంగల్ పరిధి లోని 85 పాఠశా లల్లో పనులు గ్రౌండ్ అయ్యాయా అని అడిగి తెలుసుకున్నారు. హెడ్ మాస్టర్ల లిస్టులో పనులు పెండింగ్ లో ఉంటే అట్టి జాబితా అందజేయాలని, పాఠశాల లో నిర్వహించబోయే పనుల నిర్వహణ పట్ల స్పష్టత ఉండాలని, ఎన్ని రోజుల్లో పనులు పూర్తి చేస్తారో తెలియజేయాలన్నారు. ఇప్పటి వరకు పనులు మొదలు పెట్టని పాఠశాలల్లో పనులు ప్రారంభించాలని అన్నారు. పూర్తి కావాల్సిన పనుల కు సంబంధించి ఏ ఈ లకు నిర్దిష్ట గడువు విధించి పూర్తి అయ్యేలా చూడాలన్నారు. హన్మకొండ, వరంగల్ జిల్లాల పరిధి లో ఇప్పటివరకు పూర్తి అయిన పూర్తి చేయాల్సిన ఎలక్ట్రిఫికేషన్ పనుల వివరాలు అందించాలని పనులు పూర్తి చేయించాల్సిన బాధ్యత ఇంజనీరింగ్ అధికారులదేనని అన్నారు. డీసిల్టింగ్ పనుల పురోగతిని సమీక్షిస్తూ యంత్రాలు వెళ్ళలేని ప్రాంతాల్లో మాన్యువల్ గా సిల్టింగ్ పనులు నిర్వహించాలని నెల రోజుల నుండి కొనసాగుతున్న సిల్టింగ్ పనుల పురోగతి సంబంధ సమాచారం అందుబాటు లో ఉండాలని, పూర్తి చేయాల్సిన డీసిల్టింగ్ పనుల పై స్పష్టత అవసరం అని, ఇరిగేషన్ విభాగం వారితో సమన్వయం చేసుకొని డిసిల్టింగ్ పనులు పూర్తి చేయాలని సిల్ట్ తీయగానే వెంటనే డంప్ యార్డుకు తరలించేలా చూడాలని హన్మకొండ పరిధిలో డిసిల్టింగ్ పనులు ఆశాజనకంగా లేదని ఈ ఈ అట్టి పనులను పర్యవేక్షించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఈ కృష్ణారావు, ఈఈలు రాజయ్య, శ్రీనివాస్, సంజయ్ కుమార్, డిఈలు రవికుమార్, సంతోష్ బాబు, శివానంద్, రంగారావు, రవికిరణ్, సారంగం, అజ్మీరా, శ్రీకాంత్, వరంగల్ ఎం ఈ ఓ విజయ్ కుమార్, ఎంఎన్ఓ వరంగల్ అశోక్ కుమార్, ఎంఎన్ఓ ఖిలా వరంగల్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఎమ్మెల్యే బాలు నాయక్ ప్రత్యేక పూజలు



**చింతపల్లి, మే 23 ( నినాదం న్యూస్):** మండలంలోని భట్టు గూడెం లోని శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి కళ్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహించిన అనంతరం ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే బాలు నాయక్ నుశాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సరస్వతీ రామరాజు,డిసిసి ఉపాధ్యక్షుడు దొంతం సంజీవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ముచ్చర్ల యాదగిరి, మండల పార్టీ అధ్యక్షుడు అంగురేకుల నాగభూషణం,మండల పరిషత్ ఉపాధ్యక్షుడు యాచారం యాదయ్య గౌడ్,పిఎసిఎస్ చైర్మన్జాల నరసింహారెడ్డి, నాయకులు ఎరుకల వెంకటయ్య గౌడ్, మాజీ ఎంపిపి వి.రవినాయక్, హరిలాల్ నాయక్, రాటకొండ నరేంద్ర ప్రసాద్,అంగిరేకుల గోవర్ధన్, అడ్వకేట్ కొర్ర రామ్ సింగ్ నాయక్, సరస్వతీ శతృఘ్న రాజు,తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి వెంకట్‌రెడ్డికి తీగల జన్మదిన శుభాకాంక్షలు



**నూతనకల్, మే 23 (నినాదం న్యూస్) :** రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి గురువారం హైదరాబా దులోని నివాసంలో వెంకట్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా మంత్రిని కలిసి పుష్పగుచ్చం అందజేసి సాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. సుదీర్ఘకాలం రాజకీయాలో ఉండాలని ప్రజాసేవ మరువలేనివని ప్రజాభిమానం చూరగొన్న నేతగా అన్ని వర్గాల ప్రజల మన్ననలు పొందుతున్నారన్నారు.

# విద్యావేత్త రాకేష్ రెడ్డిని గెలిపించండి

- సమావేశంలో మాజీ మంత్రి సత్యవతి రాథోడ్
- ముఖ్యఅతిథిగా ఎంఎల్‌సి ఎన్నికల నియోజక వర్గ ఇన్చార్జి జాన్సన్



**కేసముద్రము, మే 23 (నినాదం న్యూస్):** ఈ నెల 27 న జరుగనున్న ఎం ఎల్ సి ఎన్నికల నేపథ్యం లో బీ అర్ ఎస్ పార్టీ తమ ప్రచారాన్ని ముమ్మరం చేసింది. అందులో భాగంగా నేడు కేసముద్రము మండల కేంద్రము లోనీ పార్టీ కార్యాలయం లో బూత్ ఇన్చార్జి ల సమావేశం జరిగింది. ఇట్టి సమావేశం మాజీ ఎం ఎల్ ఏ శంకర్ నాయక్ ఆధ్వర్యం జరిగింది. ఈ సమావేశంలో మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ బ్లాక్ మెయిలర్ తీన్మార్ మల్లన్న ను ఓడించాలని కోరారు. తన అఫిడవిట్‌లో తనే 60 కేసు లు వున్నాయని చెప్పిన మల్లన్న ఒక బ్లాక్ మెయిలర్ అని తెలిపారు. నిజాయితీ పరుడు, విద్యావేత్త అయిన రాకేష్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని సత్యవతి రాథోడ్ కోరారు. ఈ సమావేశానికి బీ అర్ ఎస్ , నియోజకవర్గ ఇన్చార్జి జాన్సన్ హాజరయి పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రావుల శ్రీనాథ్ రెడ్డి, మాజీ మార్కెట్ పర్సన్ నీలం సుహాసిని దుర్గేష్, ప్రధాన కార్యదర్శి కమూటం శ్రీను, రాష్ట్ర నాయకులు యాకూబ్ రెడ్డి,హరి నాయక్, చిర్ర యాకాంతం, మోడెం రవీందర్ గౌడ్ , టౌన్ అధ్యక్షుడు గుగులోత్ వీరు నాయక్ , మాజీ టౌన్ అధ్యక్షుడు నల్ల కిరణ్, మాజీ మార్కెట్ డైరెక్టర్ హరీష్ నాయక్, రామ్మూర్తి, చంద్రయ్య, సీనియర్ నాయకులు బొబ్బిలి మహేందర్ రెడ్డి, సుమన్, మిట్ట గడుపుల మహేందర్, భారాస నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ్ నిజాయితీని శంకించే అర్హత ఎవరికి లేదు



**కోదాడ,మే 23(నినాదం న్యూస్):** నిజాయితీకి నిలువెత్తు రూపమైన భారీ నీటిపారుదల , పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి నిజాయితీని శంకించే హర్హత రాష్ట్రంలో ఏ ప్రతిపక్ష నాయకుడు లేదని తెలంగాణ ఉద్యమకారుడు కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయపూడి వెంకట నారాయణ అన్నారు. గురువారం పట్టణంలో రైతు సమన్వయ సమితి జిల్లా మాజీ సభ్యురాలు రాజ్యలక్ష్మితో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బిజెపి ఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి నిరాధారమైన ఆరోపణలు చేయడం సరికాదని ఆయన అన్నారు . మరోసారి ఉత్తంకుమార్ రెడ్డి పై ఇలాంటి అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదని ఆయన ఘాటుగా విమర్శించారు.గత 30 ఏళ్లుగా ఉత్తమ్ దపతులు కోదాడ, హుజూర్నగర్ నియోజక వర్గాల్లో ఎలాంటి అవినీతి మచ్చ లేకుండా అభివృద్ధి లక్ష్యంగా పనిచేసుకుంటూ ముందుకు వెళ్తున్నారని అన్నారు. రెండు నియోజకవర్గాల ప్రజలే తమ బిడ్డలుగా భావిస్తూ నిజాయితీగా ఉంటూ ప్రశాంత వాతావరణంలో ఆదర్శమైన రాజకీయాలు చేస్తున్నారని అన్నారు.

## బాబా ఆలయంలో బిజెపి నేతల ప్రత్యేక పూజలు



**చింతపల్లి, మే 23 (నినాదం న్యూస్)** మండల కేంద్రంలోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో బిజెపి ఎంపీ అభ్యర్థులు ఈటెల రాజేందర్ శానంపూడి సైది రెడ్డి, వెంకటేష్ నేతలు గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వరంగల్ - ఖమ్మం - నల్లగొండ పట్టభద్రుల ఎన్నికల పర్యటనలో భాగంగా దేవరకొండ లో జరుగునున్న ఆత్మీయ సమ్మేళన సమావేశానికి వెళ్తూ మార్గమధ్యలో ఉన్న ఆలయంలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారికి శాలువాలతో సత్కరించి ఆశీర్వచనం పలికారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యుడు తడకమళ్ళ శ్రీనివాస్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు, మండల పార్టీ అధ్యక్షుడు శివర్ల రమేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి బొడ్డు మహేష్ గౌడ్ ,ఓబీసీ జిల్లా కార్యదర్శి ఎన్నం శేఖర్, జిల్లా కార్యవర్గ సభ్యుడు సముద్రాల నగేష్, గౌడుగు శ్రీనివాస్ యాదవ్, భీమేష్ తదితరులు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్నకు మీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి

**డిసిసి ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్ రెడ్డి**



**కేసముద్రము, మే 23 (నినాదం న్యూస్):** కేసముద్రంపట్టణ కేంద్రంలోని ఎస్‌వివి జూనియర్ కాలేజ్ స్టాఫ్ మీటింగ్‌లో డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, టీజేఎస్ మండల అధ్యక్షులు బాణాల నాగరాజు పాల్గొన్నారు. ఉమ్మడి వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు సీరియల్ నెంబర్ 2 పై మొదటి ప్రాధాన్యత ఓటును వేసి ప్రశ్నించే గొంతుక కు మద్దతు తెలిపి గెలిపించాలని ఈ సందర్భంగా డి సి సి ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్ రెడ్డి కోరడం జరిగింది. పట్టభద్రులు విజ్ఞతతో ఆలోచన చేసి గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు పట్టభద్రులను ఏ విధంగా మోసం చేసిందో గుర్తుంచుకొని కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి కర్ణాకర్ రావు, రమేష్, మోహన్, చాంద్ పాషా రామదాస్, సుధాకర్, వెంకట్ రెడ్డి నజీర్, ఇమామ్, రవి, మధు, రవి, కుమారస్వామి,రవీందర్,సుమన్, రాజేష్, జీవిత, శ్రావణి,మౌనిక,లావణ్య, గౌసియా,ఆసియా, రజిత,ప్రసన్న, గౌతమి,సరిత, విజయలక్ష్మి ఇంకా కాంగ్రెస్ మరియు టి జె ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రులు అలోచించి ఓటు వేయండి

- నిరుద్యోగుల పక్షానా కొట్లాడే నాయకుడు ప్రేమేందర్ రెడ్డి
- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజవర్ధన్ రెడ్డి



**డోర్నకల్ , మే23( నినాదం న్యూస్):** కార్యకర్తలు చిత్తశుద్ధితో నిక్కచ్చిగా పని చేస్తేనే ఏఎన్నికలోనైనా ఫలితాలు అను కూలంగా ఉంటాయని బీజేపీ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజవర్ధన్ రెడ్డి అన్నారు.గురువారం మండల కేంద్రంలో ఖమ్మం -నల్గొండ- వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి గెలుపుకై నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.కాంగ్రెస్,బిఆర్ఎస్ అభ్యర్థులను ఉద్దేశించి ఆయన మాట్లా డుతూ పదవీ కోసం పార్టీలు మారేది ఒకరైతే,పదవి కోసం ప్రత్యర్థులను తిట్టేవారు మరొకరిని అన్నారు.విద్యార్థి దశ నుండి పార్టీ కోసం,దేశం కోసం పనిచేస్తూ,పన్నెండు సంవత్సరాలుగా బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తున్న ప్రేమేందర్ రెడ్డికి పదవులు కావాలంటే ఏ పార్టయిన అవకాశం ఇస్తుందని తెలిపారు.ప్రలోభాలకు లోను కాకుండా దేశ సేవ చేయడానికి పనిచేస్తున్న ప్రేమేందర్ రెడ్డిని గెలిపించాల్సిన బాధ్యత కార్యకర్తలదేనని పేర్కొన్నారు.ప్రతి కార్యకర్త పట్టభద్రులను వ్యక్తిగతంగా కలిసి ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రేమేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరాలని సూచించారు.డోర్నకల్ నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీ తెచ్చేందుకు కృషి చేయాలని కార్యకర్తలను కోరారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు ఎలమంచిలి వెంకటేశ్వర రావు, డోర్నకల్ ఎమ్మెల్సీ ఎలక్షన్ ఇంచార్జ్ కొండాపురం జగన్,మాజీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఎడ్ల అశోక్ రెడ్డి,నర్సింహుల పేట జెడ్పీటీసీ భూక్యా సంగీత,జిల్లా జనరల్ సెక్రెటరీ ధర్మారం వెంకన్న,స్టేట్ కౌన్సిల్ మెంబర్ కొణతం పెంటయ్య,జిల్లా ఉపాధ్యక్షులు గూగులోతు దేవిక,వెంకటరెడ్డి, బుల్లెట్ కృష్ణ, జిల్లా మైనార్టీ మోర్చా ఎస్ కే రెహమాన్ మండల అధ్యక్షులు గంగాధర చారి,లింగం నాయక్,రజనీకాంత్ గౌడ్,భరత్ గౌడ్,రమేష్ యాదవ్,కరుణాకర్ గౌడ్,లక్ష్మణ్ నాయక్, నాగరాజు,దిలీప్,దేవా,గణేష్,సోషల్ మీడియా కన్వినర్ అనిల్,పులి శ్రీను,మండల ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీపై యువతలో తీవ్ర వ్యతిరేకత



**చింతపల్లి, మే 23 (నినాదం న్యూస్):** ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైన కాంగ్రెస్ పార్టీ పట్ల యువతలో తీవ్ర వ్యతిరేక భావం ఏర్పడిందని సూర్యాపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి గుంటకల్ల జగదీశ్వర్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రామావత్ రవీంద్ర కుమార్ లు అన్నారు.దేవరకొండ పట్టణంలో గురువారం జరిగిన బూతు స్థాయి సమావేశంలో వారు మాట్లాడారు.ఈనెల 27న జరుగనున్న వరంగల్-నల్లగొండ - ఖమ్మం పట్టభద్రుల ఎన్నికల లో బాగంగా బిఆర్ఎస్.పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డికి తొలి ప్రాధాన్యం ఓటు నమోదు చేసి గెలిపించాలని వారు కోరారు.ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చీటర్ మల్లన్న ను చిత్తుగా ఓడించాలని వారు పిలుపునిచ్చారు. చట్టసభల్లో ప్రశ్నించే గొంతుకగా నిలిచేందుకు ఉన్నత విద్యావంతుడు, సమస్యలపై పోరాడేతత్వం ఉన్న తమ పార్టీ అభ్యర్థి రాకేష్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలన్నారు. ఇన్నేళ్ళుగా ప్రశ్నించే గొంతుక అన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న మోసగించే గొంతుకగా మారాడని ఎద్దేవా చేశారు. ఓ యూట్యూబ్ ఛానల్ ముసుగులో బ్లాక్ మెయిల్ రాజకీయాలకు పాల్పడ్డ మల్లయ్య బాగోతం ఒక్కొక్కటిగా బయట పడుతున్నాయన్నారు. ఇంకా ఆయన మీద ఉన్న కేసుల్లో అత్యధికంగా మహిళలు పెట్టినవే అన్నారు. వాటిని ఏదో ఉద్యమాల కేసులైనట్టు గొప్పగా చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఈ ఎన్నికల్లో ఆయనకు డిపాజిట్ దక్కడం కష్టమే అన్నారు. ఇక బీజేపీ అభ్యర్థి పోటీలో ఉన్నప్పటికి ప్రజల్లో మాత్రం లేనట్టే అన్నారు. కేవలం ఎన్నికలప్పుడు మాత్రమే కనపడి తరువాత అడ్రస్ కూడా లేకుండా పోయి మళ్ళీ ఇప్పుడు వచ్చి ఆయనేదో చేస్తానంటే ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. యువతలో కాంగ్రెస్ పార్టీపై తీవ్ర వ్యతిరేకత మొదలయిందని వారు అన్నారు.ఈ ఎన్నికలలో తమ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డికి అత్యధిక మెజార్టీ ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో ఎంపీపీ మాధవరం సునీత జనార్దన్ రావు, రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి, పిఎసిఎస్.చైర్మన్ పల్లా ప్రవీణ్ రెడ్డి,మండలాల అధ్యక్షులు టి . వి.ఎన్.రెడ్డి, రమావత్ దస్రు నాయక్, దొంతము చంద్రశేఖర్ రెడ్డి, వేలుగురి వల్లపు రెడ్డి, లోకసాని తిరుపతయ్య, రాజినేని వెంకటేశ్వర్ రావు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బుద్ధ జయంతి వేడుకలు



**కాటారం మే 23 నినాదం న్యూస్):** కాటారం మండల కేంద్రంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా బుద్ధ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రజా సంఘాల నాయకుడు పీక కిరణ్ మాట్లాడుతూదేశంలో బౌద్ధంను ముందుకు తీసుకుపోయినది సామ్రాట్ అశోకుడు అయితే ఆధునిక భారతంలో డాక్టర్ అంబేద్కర్ అని,ఆయన ఒక్క మాటతో 1956 విజయదశమి రోజున 5 లక్షల మందితో,మరునాడు మరో మూడు లక్షల మంది బౌద్ధం లోకి మారినారని చెప్పారు.భారత రాజ్యాంగం లోని స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం ను డాక్టర్ అంబేద్కర్ బౌద్ధం నుండే సేకరించినట్లు తెలిపారు.బౌద్ధం శాంతిని బోధిస్తుంది.బౌద్ధం అహింసను బోధిస్తుంది అందుకే ప్రపంచానికే భారతదేశం శాంతిని చెబుతుందని కిరణ్ అన్నారు. బుద్ధ జయంతిలో ప్రజాసంఘాల నాయకులు అక్కల బాపు దయ్యం పోచయ్య ఉమేష్ రాజయ్యలు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల బిసి రిజర్వేషన్‌లలో ఎ,బి,సి,డి వర్గీకరణ చేపట్టాలి

**-తెలంగాణ రాష్ట్ర మేదరి సంఘం అధ్యక్షులు జోర్రీగల శ్రీనివాస్**



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మే(నినాదం న్యూస్):** స్థానిక సంస్థల బీసీ రిజర్వేషన్లలో ఏ,బి,సి,డి వర్గీకరణ చేపట్టి పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని తెలంగాన మేదరి మహేంద్ర సంఘం కోరుతుంది.డిమాండ్ చేస్తున్న కులాలు రాష్ట్రంలో 129 బీసీ కులాలగాను కేవలం 5,6 బిసి కులాలు మాత్రమే మొత్తం బీసీ రిజర్వేషన్లను పొందుతున్నారని. సేవ, సంచార, మేదరి వంటి కులాలవారు 100 కులాలకు పైగా ఆయా తరగతుల ప్రజలు అనేక సంవత్స రాలుగా ప్రభుత్వాలని డిమాండ్ చేసిన పరిష్కరించకుండానే ఎన్నికలు జరుగుతున్నాయని అలా కాకుండా విద్యా,ఉద్యోగ రంగాలలో ఏవిధంగానైతే బీసీ రిజర్వేషన్లు ఏ,బి,సి,డి వర్గీకరణ చేస్తూ అందిస్తున్నారో అదే విధంగా స్థానిక రాజకీయ బీసీ రిజర్వేషన్లు కూడా వర్గీకరణ చేసి అన్ని వర్గాల కులాలకు రిజర్వేషన్ ఫలాలు అందించి సమన్యాయాన్ని పాటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని తెలంగాణ మేదరి మహేంద్ర సంఘం డిమాండ్ చేస్తున్నది గతస్థానిక సంస్థల రిజర్వేషన్లు 34 శాతం ఉన్నాయని. 50 శాతం సీలింగ్ పేరు తో తగ్గించబడ్డ రిజర్వేషన్ కాంగ్రెస్ అసెంబ్లీ ఎన్నికల ముందు తమ మేనిఫెస్టోలో స్థానిక సంస్థల బీసీ రిజర్వేషన్లు 44 శాతానికి పెంచుతామని ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని తెలంగాణ మేదరి మహేంద్ర సంఘం డిమాండ్ చేస్తూ ఏబిసిడి వర్గీకరణ నిర్వహించే విధంగా ప్రభుత్వం ముందుకు రావాలని ఈ సందర్భంగా కోరుతున్నాము.

## పార్థివదేహానికి డీసీసీ అధ్యక్షులు నివాళులు



**కేసముద్రం మే 23 (నినాదం న్యూస్):** కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామని చెందిన కాంగ్రెస్ పార్టీనాయకులు భైరు రాజు మాతృమూర్తి బైరు పులమ్మ మరణించగా వారి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, ప్రగాడ సానుభూతి తెలిపిన డిసిసి అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చంద్రర్ రెడ్డి మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళి నాయక్ వారితోపాటు మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, చుక్కల ఉదయ్ చందర్,సీనియర్ నాయకులు బందారు దయాకర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు నూకల వెంకటేశ్వర్లు, మాజీ ఉప సర్పంచ్ బానోత్ వెంకన్న, పబ్బతి సారంగం, పరిపూర్ణ చారి, ఆడప రమేష్, తదితరులు పాల్గొన్నారు...

# ఖబడ్దార్ మహేశ్వర్ రెడ్డి... అనుచిత వ్యాఖ్యలు వెనక్కి తీసుకో..

- నిజాయితీగల వ్యక్తిపై నిరాధారమైన ఆరోపణలు సరికాదు
- మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిపై ఆరోపణలు వెనక్కి తీసుకో..
- టిపిసిసి ప్రచార కమిటీ రాష్ట్ర కోఆర్డినేటర్ కేఎల్ఎన్ ప్రసాద్



**కోదాడ,మే 23 (నినాదం న్యూస్):** రాష్ట్ర భారీ నీటిపారుదల మరియు పౌరసరపాల శాఖ మాత్యులు ఎన్ ఉత్తంకుమార్ రెడ్డి పై బిజెపి ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలు వెంటనే వెనక్కు తీసుకోవాలని టిపిసిసి ప్రచార కమిటీ రాష్ట్ర కోఆర్డినేటర్, కౌండిన్య గౌడ సంఘం జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు ప్రముఖ న్యాయవాది కే ఎల్ ఎన్ ప్రసాద్ అన్నారు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ... నీతికి నిజాయితీకి మారుపేరైన మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి పై చేసిన వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలని ఆరుసార్లు ఎమ్మెల్యేగా మంత్రిగా ఉత్తమ పార్లమెంటేరియన్ గా పార్లమెంటులో తెలంగాణ వాణిని వినిపించిన ఘనత ఉత్తంకుమార్ రెడ్డి దేనని కేఎల్ఎన్ గుర్తు చేశారు ఎలాంటి ఆస్తులు సంపాదించుకోకుండా ఎలాంటి వ్యాపారాలు చేయకుండా నిజాయితీగల నాయకునిగా ఉన్న ఘనత ఉత్తంకుమార్ రెడ్డికే దక్కిందని విషయాన్ని గుర్తు చేశారు. ఖబడ్దార్ మహేశ్వర్ రెడ్డి ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేస్తే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. రాష్ట్రపతి భవన్లో నిజాయితీగల ఆఫీసర్ గా పనిచేసి కెప్టెన్గా ఎన్నో అవార్డులను రివార్డులను సంపాదించుకొని మచ్చలేని రాజకీయ నాయకుడిగా ఎదుగుతూ కాంగ్రెస్ పార్టీ గవర్నమెంట్ లో నిజాయితీగల పరిపాలన అందిస్తుంటే చూచి ఓర్వ లేక ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడగానే కొన్ని వందల కోట్ల రూపాయలు అభివృద్ధికి ఖర్చు చేసి రాష్ట్ర అభివృద్ధిని తోడ్పడునందిస్తుంటే ఓర్వలేకనే ఇలాంటి దుర్మార్గమైన వ్యవహారాలు బిజెపి వాళ్లు వ్యవహరిస్తున్నారని కే ఎల్ ఎన్ ప్రసాద్ తెలిపారు. తక్షణమే మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి పత్రిక ముఖంగా బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

## అమ్మ ఆదర్శ పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్



**మల్హార్ రావు, మే 23 (నినాదం న్యూస్):** మండలంలోని కొండంపేట గ్రామపంచాయతీ పరిధిలో అమ్మ ఆదర్శ పాఠశాల పనులను జిల్లా కలెక్టర్ బావేశ్ మిశ్రా సందర్శిం చారు. ఈ విధంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాల రీఓపెనింగ్ సమయానికి పూర్తిస్థాయిలో పనులు కావాలని ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మల్హార్ మండల ఎంపీపీ చింతలపల్లి మల్హార్ రావు, ఎంపీడీవో శ్యాంసుందర్, ఎమ్మార్వో రవికుమార్, మండల స్పెషల్ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.

# కాయ్ రాజా కాయ్..

- మహబూబ్ నగర్ పార్లమెంట్ అభ్యర్థులపై కోట్లలో బెట్టింగ్!
- ప్రధానంగా బిజెపి, కాంగ్రెస్ మధ్య నువ్వా నేనా
- ప్రచారం ముగిసే వరకు అభ్యర్థి వంశీ.. ముగిసిన తర్వాత అన్ని తానై సీఎం రేవంత్!
- ముఖ్యమంత్రి ఇలాఖాలోను భారీగా బెట్టింగ్!
- ఒంటరి పోరాటంతో వణికించిన డీకే అరుణ!
- ప్రధాన పార్టీల కొంపముంచిన క్రాస్ ఓటింగ్!

**నారాయణపేట జిల్లా ప్రతినిధి, మే 23 (నినాదం న్యూస్):** 2024 సార్వత్రిక ఎన్నికలు తెలంగాణ లోని మహబూబ్ నగర్ పార్లమెంట్ నియోజకవర్గం యావత్ దేశాన్ని కాకుండా, ప్రపంచాన్ని సైతం ఆకర్షించిందటంలో ఎలాంటి సందేహం లేదు. తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అసెంబ్లీ నియోజకవర్గమైన కోడంగల్ అసెంబ్లీ సెగ్మెంట్ మహబూబ్ నగర్ పార్లమెంట్ నియోజకవర్గంలోకి వస్తుంది. ఇందులో భాగంగా మహబూబ్ నగర్



పార్లమెంట్ నియోజకవర్గం ఇన్చార్జిగా కూడా వ్యవహరిస్తున్నారు. అలాగే ప్రచారం రెండు రోజులు నిలిచిపోయే వరకు చల్లా వంశీ చంద్ రెడ్డి అభ్యర్థి అయిన ఆ తర్వాత అన్ని తనై నడిపించారని ప్రజలు అలాగే మహబూబ్ నగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఏడు నియోజకవర్గాలు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు గా కొనసాగుతుండడం విశేషం.

ఇంతమంది ఎమ్మెల్యేలు పార్లమెంట్ పరిధిలో ఉండడంతో సహజంగా ఎవరికైనా సరే కాంగ్రెస్ పార్టీ మహబూబ్ నగర్ పార్లమెంట్ స్థానాన్ని కైవసం చేసుకుంటుందని అనుకుంటారు. ఇక్కడే అసలు సిసలైన రాజకీయం మొదలయిందని బిజెపి పార్లమెంట్ అభ్యర్థి అయిన డీకే అరుణ ఒంటరిగా పోరాటం చేసి ప్రధాన పార్టీలను వనికించిందని, మహబూబ్ నగర్ పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి, కాంగ్రెస్ మధ్యనే గట్టి పోటీ ఉంటుందంటున్నారు. బిఆర్ఎస్ నామమాత్రంగానే పోటీ చేస్తుందని, అలాగే బిఆర్ఎస్ ఓట్లు పెద్ద ఎత్తున బిజెపికి క్రాస్ అయినట్లు రాజకీయ పండితులు, మేధావులు, విద్యావంతులు అంటున్నారు. బిజెపి అభ్యర్థి డికే అరుణ, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వంశీ చంద్ రెడ్డి ఎవరైనా సరే ఇద్దరిలో గట్టి పోటీ ఉంటుందనడంలో ఎలాంటి సందేహం లేదు. బిజెపి, కాంగ్రెస్ అభ్యర్థుల ఇద్దరి మధ్య పదివేల నుంచి 15 వేల మధ్యనే మెజార్టీ ఉంటుందని జోష్యం చెబుతున్నారు. ఇలాంటి భిన్నమైన పరిస్థితుల్లో వినిపిస్తున్న నేపథ్యంలో బెట్టింగ్ రాయుళ్లు రంగంలోకి దిగి ఊహించని విధంగా స్థాయికి తగ్గట్టు మహబూబ్ నగర్ పార్లమెంట్ నియోజకవర్గంలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో వేలల్లో, లక్షల్లో, కోట్లల్లో పెద్ద ఎత్తున బెట్టింగ్ జరుగుతుందని, ఎటు చూసినా లికాయ్ రాజా కాయ్లి అంటూ వయసుతో సంబంధం లేకుండా యువతతో పాటు ఉద్యోగస్తులు, వ్యాపారస్తులు, రాజకీయ నాయకులు, సామాన్య ప్రజలు బెట్టింగ్ బారినపడి వారి జీవితాలు నాశనం చేసుకుంటున్నారని ఎటు చూసినా ఇదే చర్చ జరుగుతుంది. వారి జీవితాలు నాశనం కాకన్నా ముందే వీరిపై నిఘవర్గాలు, పోలీసులు బెట్టింగ్ రాయుళ్లను గుర్తించి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని విద్యార్థులు, మహిళలు, ప్రజలు కోరుకుంటున్నారు.

## పేట మున్నూరు సంఘం ఆధ్వర్యంలో గోడపత్రిక విడుదల



**నారాయణపేట జిల్లా ప్రతినిధి, మే 23 (నినాదం న్యూస్) :** నారాయణపేట జిల్లా కేంద్రంలో గురువారం ఉదయం 11 గంటలకు సాయి విజయ కాలనీ లోని కౌన్సిలర్ జొన్నల అనిత సుభాష్ నివాసంలో మున్నూరు కాపు సంఘం నాయకులు గోడ పత్రిక విడుదల చేశారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘం నాయకులు మాట్లాడుతూ ఈనెల 25, 26 తేదీలలో ఉదయం 11 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు సికింద్రాబాద్ లోని రాజరాజేశ్వరి గార్డెన్స్ లో హెూమ్స్, లైఫ్ స్టైల్, ఫ్యాషన్ లాంటి 100కు పైగా స్టార్స్ ప్రారంభిస్తున్నారని తెలిపారు. ఈ అవకాశాన్ని రాష్ట్రం నలుమూలల నుంచి మున్నూరు కాపు సంఘం నుంచి ప్రతి కుటుంబం లోని సభ్యులు సందర్శించి , విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్నూరు సంఘం నాయకులు సుతారి వెంకట్రాంరెడ్డి, బండి మల్ రెడ్డి, సత్య రఘుపాల్ రెడ్డి,జొన్నల సుభాష్, విష్ణువర్ధన్ రెడ్డి,సుతారి రాంరెడ్డి, అనుగొండ రామిరెడ్డి, సుతారి సత్తిరెడ్డి,గట్టు రఘు,జొన్నల్ సత్యపాల్,ముష్టిపల్లి నర్సిరెడ్డి, నూకల్ శ్రీనివాస్ రెడ్డి, జొన్నల హన్మంత్ రెడ్డి, నూనె రఘు, బసిరెడ్డి,గంజాయి సతీష్,మసి బాలరాజ్, నరసింహ, రవి తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణకుంట శిఖం భూమిలో ఎలాంటి నిర్మాణాలు చేయవద్దు

**మిర్యాలగూడ ఆర్డీఓ జి.శ్రీనివాస్ రావు హెచ్చరిక**



**మిర్యాలగూడ, మే 23:(నినాదం న్యూస్)** మిర్యాలగూడ మండలం యాద్గారుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని కృష్ణకుంట శిఖం భూమిలో ఎలాంటి నిర్మాణాలు చేయవద్దని మిర్యాలగూడ ఆర్డీఓ జి.శ్రీనివాస్ రావు హెచ్చరించారు. గురువారం 16 .17 ఎకరాల శిఖం భూమిని పరిశీలించిన అనంతరం 2 ఎకరాల్లో స్మశాన వాటిక, రెండెకరాల్లో రోడ్డు, రెండెకరాల్లో కొంత మంది పేదలు ఇళ్లు నిర్మించుకుని నివాసం ఉంటుండగా, పదేకరాలలో సేద్యం చేసుకుంటున్నారు. ఆ పదేకారాలలో వర్షం నీరు వచ్చినప్పుడు అలాగే ఉంచాలని ఆయన రైతులను ఆదేశించారు. అదేవిధంగా ఉన్న భూమిలో ఎలాంటి నిర్మాణాలు చేయవద్దని గ్రామస్థులకు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎన్.హరిబాబు, ఆర్ఐలు సత్యనారాయణ, రామకృష్ణ లున్నారు.

## హత్యా రాజకీయాలను తక్షణమే మానుకోవాలి

**శ్రీధర్ రెడ్డి హత్య దుండగులను వెంటనే అరెస్టు చేయాలి: మృతదేహ ర్యాలీలో పాల్గొన్న కేటీఆర్**



**వనపర్తి జిల్లా ప్రతినిధి మే 23 (నినాదం న్యూస్)** హత్యా రాజకీయాలను తక్షణమే మానుకోవాలని శ్రీధర్ రెడ్డి హత్య కు గురైన దుండగులను వెంటనే అరెస్టు చేయాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు బిఆర్ఎస్ నాయకుడు శ్రీధర్ రెడ్డి దారుణ హత్యను నిరసిస్తూ కొల్లాపూర్ నియోజకవర్గం చిన్నంబావి మండల కేంద్రంలో మృతదేహంతో పాటు పెద్ద సంఖ్యలో ప్రజలు పార్టీ శ్రేణులు రాస్తారోకో చేసి, ర్యాలీగా మృతదేహాన్ని లక్ష్మిపల్లి గ్రామనికి తీసుకెళ్లిన బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు వారితో పాటు పాల్గొన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ , మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాజీ ఎమ్మెల్యేలు బీరం హర్షవర్ధన్ రెడ్డి గువ్వల బాలరాజు ఆల వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా కేటీఆర్ మృతుని కుటుంబాన్ని పరామర్శించిన అనంతరం ఆ కుటుంబాన్ని హత్య రాజకీయానికి పాల్పడ్డ వారిని వెంటనే అరెస్టు చేసి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు అనంతరం స్థానిక మంత్రి జూపల్లి కృష్ణారావు డౌన్ డౌన్, హత్య రాజకీయాలు మానుకోవాలి, నిందితులను వెంటనే శిక్షించాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు

## పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు

### లింగయ్య, డిఎస్పి.



**నారాయణపేట జిల్లా ప్రతినిధి, మే 23(నినాదం న్యూస్):** ఈనెల 24 నుండి జూన్ 3 వరకు అడ్వాన్స్ సప్లమెంటరీ ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు నారాయణపేట జిల్లాలో నిర్వహించే 10 పరీక్షకేంద్రల వద్ద 144 సిఆర్పిసి సెక్షన్ విదించడం జరిగిందని డీఎస్పీ ఎన్. లింగయ్య గురువారం రోజు ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షలు జరుగు సమయంలో సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్ మూసివేయాలని, పరీక్ష సెంటర్స్ వద్ద నుండి 100 మీటర్ల వరకు ప్రజలు గుమిగూడ వద్దని, పరీక్షలకు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలీసు అధికారులు, సిబ్బంది అందరూ అప్రమత్తంగా ఉండాలని పోలీస్ అధికారులు పరిక్షసమయంలో నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని పోలీసు అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. పోలీస్ స్టేషన్ నుండి ప్రశ్న పత్రాలు పరిక్ష కేంద్రానికి వెళ్ళే సమయంలో తప్పనిసరిగా ఎస్కార్ట్ వుండాలని, పరిక్ష కేంద్రాల వద్ద పట్టిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. విద్యార్థులు పరీక్షా సమయానికే గంట ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని, మానసికంగా ఎటువంటి ఆందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని డీఎస్పీ సూచించారు.

## మళ్ళీ ఏసీబీకి చిక్కిన డిప్యూటీ తహసీల్దార్

- రూ .20 వేలకే కక్కుర్తిపడిన భరణిబాబు..
- రైడ్ వివరాలు తెలిపిన ఏసీబీ డీఎస్పి రమేష్



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మే 23 (నినాదం న్యూస్) :** గతంలో ఓసారి ఏసీబీకి చిక్కినా ఆయనలో కనీస మార్పు రాలేదు. చట్టబద్ధంగా చేయాల్సిన పనులకు లంచం తీసుకోవడానికి అలవాటు పడిన ఆయన తన చేతివాటం ప్రదర్శించి అనూహ్యంగా రెండవసారి కూడా ఏసీబీకి బుక్కయ్యారు. ఆయనే చర్ల డిప్యూటీ తహశీల్దార్గా పనిచేస్తున్న బీరవెళ్ళి భరణిబాబు. కర్ల రాంబాబు అనే రైతు వద్ద భూమి పట్టా మార్పిడి ప్రాసెస్ కోసం రూ 20 వేలు లంచం తీసుకొంటుండగా ఉమ్మడి ఖమ్మం ఏసీబీ డిఎస్పి వై. రమేష్ టీమ్ బుధవారం భరణిబాబుని రెడ్హ్యాండ్గా పట్టుకున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో డిప్యూటీ తహసి ల్దార్ని రెండవ సారి ఏసీబీ ట్రాప్ చేయడం సంచలన మైంది. ఏసీబీ డీఎస్పి వై. రమేష్ చర్ల విలేకరులకు సంఘటన వివరాలు వెల్లడించారు. కర్ల రాంబాబు భార్య రాజమ్మ ఓ గిరిజనేతర రైతు వద్ద 3 ఎకరాల 2 కుంటల భూమి కొనుగోలు చేసి భూమి పట్టా మార్పు కోసం భరణిబాబు ఇన్చార్జి తహశీల్దార్గా ఉన్న సమయంలో ఆశ్రయించగా ఆయన ప్రాసెస్ ప్రారంభించారు. ఆ ప్రాసెస్ కొనసాగింపు కోసం భరణిబాబు రూ 50 వేలు డిమాండ్ చేయగా లంచం ఇవ్వడం ఇష్టంలేని కర్ల రాంబాబు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. డీటీ అడిగిన అమౌంట్లో కొంత రూ 20 వేలు కర్ల రాంబాబు భరణిబాబుకి ఇస్తుండగా పట్టుకున్నట్లు డీఎస్పి తెలిపారు. గతంలో కూడా భరణిబాబు బూర్గంపాడులో ఇసుక రవాణా నిమిత్తం లంచం తీసుకుంటూ పట్టబడినట్లు చెప్పారు. చట్టపరంగా చేయాల్సిన పనులకు ఏ ప్రభుత్వ ఉద్యోగి లంచం అడిగినా ఏసీబీ అధికారులను సంప్రదించాలని డిఎస్పి రమేష్ కోరారు. టోల్ ఫ్రీ నంబర్ 1064 ఎల్లవేళలా ప్రజలకు అందుబాటుగా ఉంటుందని, తమకు సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. భరణిబాబుని రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరుపర్చనున్నట్లు డీఎస్పి తెలిపారు. ఏసీబీ ట్రాప్ సంఘటన ప్రభుత్వ ఉద్యోగుల్లో భయాందోళనలు కలిగిస్తోంది.

## పోగొట్టుకున్న సొమ్ము అప్పగింత

**మాజీ సర్పంచ్ అన్నం రమ నాగేశ్వరరావు**



**కేసముద్రం మే 23 (నినాదం న్యూస్):** 5000 పోగొట్టుకున్న బాటసారిలకు తిరిగి వారికి అప్పగించడం జరిగింది ఈరోజు మధ్యాహ్నం 3 గంటల సమయంలో చికెన్ కోసం వచ్చిన కస్టమర్లు వెనుతిరిగి వెళ్లారు వెళ్తున్నప్పుడు వారి చేతిలోంచి రోడ్డుపైన పర్సు పడిపోవడం జరిగింది కొద్దిసేపటి తర్వాత ఇంటికి వెళ్తున్న బనిశెట్టి విజయకు పర్సు కనబడగా చూడగా అందులో ఐదు వేల రూపాయలు ఉన్నాయి. ఎవరి అని విచారిస్తూ సిసి కెమెరా ఫుటేజ్ చూడగా కారులో వచ్చిన కస్టమర్ వి అని గమనించడం జరిగింది వారు ఎవరు ఎక్కడికి వెళ్లారని విచారించి వారికి ఫోన్ చేసి అడగగా వారి డబ్బులు పోయినట్టుగా తెలిసింది కాగా వారిని రమ్మని చెప్పి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు ఆధ్వర్యంలో వారి డబ్బులు వారికి అందజేయడం జరిగింది వారు పోగొట్టుకున్న వారు సంతోషిస్తూ కృతజ్ఞతలు తెలియజేస్తూ వెళ్లారు పి డి ఎస్ ఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న బనిశెట్టి విజయ వెంకటేష్ దంపతులను అల్లం నాగేశ్వరరావు తో పాటు పలువురు అభినందించారు ఈ కార్యక్రమంలో దేవి చికెన్ సెంటర్ నాగేష్ సుందర వెంకన్న నూరుద్దీన్ లు పాల్గొన్నారు

## చెరువు శిఖరం కబ్జా చేస్తే కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తాం...

**చెరువును కబ్జా చేస్తే వదిలేది లేదు..చెరువు అలుగుని పెంచాలి..**
**చెరువు సంఘం అధ్యక్షులు కందరబోయిన వీరస్వామి**



**కోదాడ,మే 23(నినాదం న్యూస్):** చెరువు శిఖం భూముల ను కబ్జా చేస్తే జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేస్తామని చెరువు సంఘం అధ్యక్షులు కందరబోయిన వీరస్వామి హెచ్చరించారు. గురువారం కొంతమంది కోదాడ పెద్ద చెరువు శిఖం భూములలో చెరువులో ఉన్న మట్టిని చెరువు శకం భూములలో పోసిన సంఘటన స్థలాన్ని పరి శీలించి ఆయన మాట్లాడారు. 145 సర్వే నెంబర్ లో 742 ఎకరాలు విస్తీర్ణం చెరువు ఉండా లి. ప్రస్తుతం 450 ఎకరాలు మాత్రమే ఉన్నది. ఈ విధంగా చెరువు శిఖం భూములలో మట్టి పోసుకుంటూ పోతే చెరువు ఇంకా ఏమీ ఉండదని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై అధికా రులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఉన్న మట్టిని చెరువుకు కట్ట పొస్థామని తెలిపారు. మాజీ సర్పంచ్ సత్తిబాబు హయాంలో చెరువు అలుగు ను అడుగు తగ్గించడం వలన 600 ఎకరాలకు పైగా ఉండాల్సిన చెరువు ప్రస్తుతం 400 ఎకరాలకు చేరిందని తెలిపారు. ఈ విధంగా శిఖం భూములు కబ్జా చేస్తే అలుగును ఒక అడుగు పెంచుతామని తెలిపారు.

## ఆస్తి పంపకాలలో ఘర్షణ.. తండ్రిని చంపిన కూతురు..



**పాలేరు మే 23(నినాదం న్యూస్):** కూసుమంచి మండల పరిధిలోని గోరీలపాడు తండాలో ఆస్తి పంపకాలలో వివాదం ఘర్షణకు దారితీసింది . దీంతో తేజవత్ బిచ్చు (60) పై కూతురు సక్కు మనవరాలు నగ్మా దాడి చేశారు. ఈసంఘటనలో బిచ్చు అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న కూసుమంచి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## కోదాడ పెద్ద చెరువు కబ్జాకు యత్నం

- చెరువు రూపురేఖలు మారుస్తున్న వైనం...
- పట్టించుకోని అధికారులు...



**కోదాడ,మే 23(నినాదం న్యూస్):** కోదాడ పెద్ద చెరువు శిఖం భూములపై చెరువు మట్టిని పోస్తూ చెరువు కబ్జాకు యత్నిస్తున్నారు. ప్రోక్లైన్ల సహాయంతో 50 కి పైగా ట్రాక్టర్లతో మట్టిని శిఖం భూములపై పోసి సుమారు పది ఎకరాలకు పైగా కబ్జా చేశారు. శకం భూమిలో ఎటువంటి నిర్మాణాలు మట్టి గాని పోయకూడదు. కానీ శిఖం భూముల్లో మట్టిని పోస్తూ చెరువు రూపు రేఖలను మారుస్తున్నారు. పట్టణంలో భూముల ధరలు ఎకరం కోట్లల్లో ఉండడంతో ఈ ఆక్రమణలు సాగుతున్నాయి. ఈ విధంగా చేయడం వలన చెరువులో నీటి నిల్వ తగ్గుముఖం పడుతుంది. దీనివల్ల పంటలకు భూగర్భ జలాలకు తీవ్ర ఇబ్బంది పడాల్సిన దుస్థితి ఏర్పడుతుంది. ఇప్పటికే హైదరాబాద్ లాంటి మహానగరాలలో వులు కనుమరుగైపోవడం వలన ఆయా పట్టణాలలో మంచినీటి సమస్యతో అల్లాడుతున్నారు. ఇప్పటికైనా చెరువులను కాపాడుకోకపోతే భావితరాలకు మంచినీటిని అందించలేము. ఇలా ఆక్రమించుకుంటూ పోతే కొన్ని సంవత్సరాల తర్వాత ఇక్కడ కోదాడ పెద్ద చెరువు ఉండేది అని ఓ కలల చెప్పుకోవాల్సిన దుస్థితి ఏర్పడుతుంది. అధికారులకు ఎవరైనా ఫిర్యాదులు చేసిన పట్టించుకోలేని పరిస్థితి దాపురించింది. అధికారులు చెరువు మట్టిని పంట పొలాల్లో పూసుకోండి దీనివలన పంట దిగుబడి పెరుగుతుంది అని తెలిపారు. దీనిని సాకుగా చేసుకుని కొంతమంది చెరువు శకం భూమి గల పొలాలకు చెరువు మట్టిని తొలి ఈ విధంగా కబ్జాలకు పాల్పడుతున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి కోదాడ పెద్ద చెరువు ను కాపాడాలి అని కోరుతున్నారు. ఇదే విషయమై జిల్లా కలెక్టర్కు నేడు ఫిర్యాదు చేయునట్లుగా కోదాడ పెద్ద చెరువు సంఘం అధ్యక్షులు కందరబోయిన వీరస్వామి తెలిపారు.

## కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్**







**వనపర్తి జిల్లా ప్రతినిధి మే 23(నినాదం న్యూస్)** వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. గురువారం గోపాల్ పేట మండల కేంద్రంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. రైతులు ధాన్యం కేంద్రానికి ధాన్యం తెచ్చిన వెంటనే వేమెంట్ చేసి సంచుల్లో నింపాలని, ఎట్టిపరిస్థితుల్లో ధాన్యం వర్షంలో తడవడానికి అవకాశం లేకుండా చూడాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలని సూచించారు.

కేంద్రంలో ఉన్న ధాన్యాన్ని సైతం టార్పాలిన్ కవర్లతో కప్పాలని, కేంద్రానికి ధాన్యం వచ్చినపుడు హమాలీల కొరత లేకుండా చూసుకోవాలని సూచించారు. బరువు కొలిచే యంత్రాలు, గన్నీ బ్యాగులు, తేమ కొలిచే యంత్రాలు అందుబాటులో ఉంచుకోవాలని చెప్పారు.

ఈ సందర్భంగా కలెక్టర్ అక్కడే ఉన్న పలువురు రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు రైతుల నుంచి ఎంత ధాన్యం కొనుగోలు చేశారూ, తరలించిన ధాన్యం తదితర విషయాల్ని ఇంఛార్జిలను అడిగి తెలుసుకున్నారు.

ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని కేంద్రం ఇంఛార్జిలకు సూచించారు. ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత వెంటనే ఆన్లైన్ లో నమోదు చేసి రెండు రోజుల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఎమ్మార్వో శ్రీనివాసులు, ఎంపీడీవో శంకర్ నాయక్, ఎంపీవో ఉసేనప్ప, ఏపీవో నరేందర్, ఏపీఎం చంద్రకళ, పంచాయతీ కార్యదర్శి బాలరాజు, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# బోనస్ ఇచ్చేదాక రైతుల పక్షాన నిలబడి పోరాడుతాం




**మల్యాల, మే 23 (నినాదం న్యూస్) :** అసెంబ్లీ ఎన్నికల్లో హామీ ఇచ్చిన విదంగా కాంగ్రెస్ పార్టీ వరి ధాన్యనికి బోనస్ చెల్లించాలని అడిగిన పాపానికి రైతులను కుక్కలతో పోలుస్తుందని మాజీ మంత్రి, సిద్దిపేట శాసనసభ్యుడు హరీష్ రావు ఆగ్రహంవ్యక్తం చేశారు. గురువారం ఆయనా కొండగట్టు ఆంజనేయస్వామినీ దర్శిం చుకొని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం కొడిమ్యాల మండలం అప్పారావుపేటలో వరి కొను గోలు కేంద్రాన్ని సందర్శించారు. కొనుగోలు జాప్యంపై జాయింట్ కలెక్టర్ తో మాట్లాడి తొందరగా కొనుగోలు చేయాలని కోరారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ వంద రోజుల్లో ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ హామీలను తుంగలో తొక్కి ఈ ఇప్పుడు సన్న రకాలకే బోనస్ ఇస్తామని సన్నా యి నొక్కులు నొక్కుతున్నారని ఎద్దేవా చేశారు. స్థానిక రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ తమకు మద్దతు తెలుపుతూ అండగా ఉండాలని, అసెంబ్లీలో అన్ని రకాల వరి ధాన్యనికి బోనస్ ఇచ్చేదాక రైతుల పక్షాన నిలబడి పోరాడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి మాజీ ఎమ్మెల్యే రవి శంకర్,మల్యాల జెడ్పీటీసీ రామ్ మోహన్ రావు, నాయ కులు వెంకటేష్,నరేందర్ రెడ్డి,మల్లేశం ,తిరుపతి,రమేష్,లక్ష్మ రెడ్డి,స్వామి తదితరులు పాల్గొన్నారు.

## నగర కాంగ్రెస్ మైనారిటీ సెల్ ఉపాధ్యక్షులుగా మహమ్మద్ ఆసిఫ్ ఖాన్



**కరీంనగర్, మే 23(నినాదం న్యూస్ ):** నగర కాంగ్రెస్ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులుగా మహమ్మద్ ఆసిఫ్ ఖాన్ ను నియమిస్తూ, మైనార్టీ సెల్ నగర కాంగ్రెస్ అధ్యక్షులు అహమ్మద్ అలీ ఈరోజు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆసిఫ్ ఖాన్ మాట్లాడుతూ,తన నియామకానికి సహకరించిన రవాణా బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ కి, డిసిసి అధ్యక్షులు ,మానకొండూరు శాసనసభ్యులు కవ్వం పల్లి సత్యనారాయణకి, నియోజకవర్గ ఇంచార్జ్ పురుమళ్ళ శ్రీనివాస్ గారికి, నగర కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.ఏ, మోసిన్ కి, ఎం ఏ కరీం, సలీం కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి నా వంతు కృషి చేస్తానని అన్నారు.

## బీసీ రిజర్వేషన్ల తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

- బీసీల సమగ్రాభివృద్ధి పట్ల ప్రభుత్వంపై పూర్తి విశ్వాసం
- గీకురు రవీందర్, జెడ్పి ఫ్లోర్ లీడర్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు.



**కరీంనగర్, మే 23(నినాదం న్యూస్):** జిల్లా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక ప్రెస్ క్లబ్, కరీంనగర్‌లో గురువారం పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ పాత్రికేయ సమావేశములో కుల గణన చేపట్టిన అనంతరమే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బీసీ సంక్షేమ సంఘం నాయకులు ముక్త కంఠముతో ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా జెడ్పి ఫ్లోర్ లీడర్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గీకురు రవీందర్ మాట్లాడుతూ,కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికలలో బీసీ కుల గణన చేపడతామని మేనిఫెస్టోలో పొందుపరచడం ఆహ్వానించద గినదన్నారు. దానికి అనుగుణంగానే బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అసెంబ్లీలో తీర్మానం చేయడం పట్ల యావత్తు బీసీ కులాలు హర్షం వెలిబుచ్చా యన్నారు. కాంగ్రెస్ పార్టీ పాంచ్ న్యాయ్ హామీలలో ఒకటి సామాజిక న్యాయమని ప్రతి వ్యక్తి, ప్రతి వర్గం యొక్క సామాజిక మరియు ఆర్థిక సమానత్వం కుల గణన తో సాధ్యం అనే అంశాన్ని కూడా ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. రాజ్యాంగ సవరణ ద్వారా దామాషా పద్ధతిలో రిజర్వేషన్లు 50% పరిమితిని తొలగించి పూర్తి హక్కుల కల్పనను అమలు చేస్తామని చెప్పిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. మొన్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి బీసీ కులాలు ఘననీయంగా కృషి చేశాయని అభిప్రాయ పడ్డారు. గతములో బిఆర్ఎస్ ప్రభుత్వం 33 శాతమున్న బీసి రిజర్వేషన్లు 23 శాతానికి తగ్గించి బీసీలకు తీరని ద్రోహం చేసిందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ కుల గణన చేపట్టిన అనంతరం దామాషా పద్దతిలో బీసీ రిజర్వేషన్లు పెంచిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అలా కానీ పక్షములో బీసీల జనాభా దామాషా పద్దతిలో కనీసం 42% రిజర్వేషన్ కల్పించాలన్నారు. రాష్ట్రములో బీసీలు సామాజికంగా, రాజకీయంగా, ఆర్థిక ఎదుగుదల స్థానిక సంస్థల రిజర్వేషన్లతోనే సాధ్యమనే అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం పరిగిణలోకి తీసుకోవాలన్న ఆశా భావం వ్యక్తం చేశారు. ఈ నెల 30న, బీసీల రిజర్వేషన్లపైసెమినార్ నిర్వహణ స్థానిక సంస్థలల్లో బీసీ రిజర్వేషన్ల పెంపుపై కరీంనగర్ జిల్లా కేంద్రములో ఈ నెల 30న, పెద్ద ఎత్తున సెమినార్ నిర్వహించి అవగాహన కల్పిస్తామన్నారు. కార్యక్రమానికి జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిధిగా హాజరావుతా రన్నారు. ఈ పత్రికా సమావేశంలో రాష్ట్ర బీసీ సంఘం కార్యదర్శి కోడూరి పర్శరాం గౌడ్, ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎన్నం ప్రకాష్, నాగుల కనకయ్య గౌడ్ జిల్లా అధ్యక్షుడు, రాచమల్ల రాజు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర కార్యదర్శి, నారోజు రాకేష్ చారి విద్యార్థి సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు, కాయితోజు బ్రహ్మ చారీ జిల్లా ఉపాధ్యక్షుడు, బోయిని ప్రశాంత్ విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తదితరులు పాల్గొన్నారు.

## బొల్లి స్వామి ఆధ్వర్యంలో గౌతమ బుద్ధ జయంతి వేడుకలు



**ధర్మారం మే 23 ( నినాదం న్యూస్):** గౌతమ బుద్ధ జయంతిని పురస్కరించుకుని, జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు బొల్లి స్వామి ఆధ్వర్యంలో ధర్మారం మండల కేంద్రంలో గౌతమ బుద్ధ ఫంక్షన్ హాల్ వద్ద వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా బుల్లి స్వామి మాట్లాడుతూ గౌతమ బుద్ధుడు క్రీస్తుపూర్వం 25 68 సంవత్సరంలో లుంబిని నగరంలో జన్మించాడని ఈయన మహా చక్రవర్తి కుటుంబం లో జన్మించినప్పటికీ రాజా భోగా లను అనుభవించకుండా వాటిని తృణప్రాయంగా వదిలేసి ఒక సామాన్య మానవుడిగా మానవుడు తనకు తానే ఒక వెలుగును ఏర్పరచుకొని జీవించాలని, ఆయన ధ్యాన మార్గంలో వెళ్లి ఒక రావి చెట్టు కింద ఆయనకు జ్ఞానోదయం అయిందని అన్నాడు. ఆయన సమర్గాలను అనుసరించాలని ఎన్నో విషయాలను రానున్న మానవాళికి అందించిన మహా వ్యక్తి అని అన్నాడు. ఈ కార్యక్రమంలో యాగేటి కొమురయ్య గోని సత్యం బైకన మల్లమ్మ, సుందరగిరి పోశెట్టి బత్తిని గంగయ్య బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్‌షాక్‌తో యువ రైతు వేల్పుల శ్రీనివాస్ మృతి

- శ్రీనివాస్ మృతితో విలాసాగర్‌లో విషాదఛాయలు
- కుటుంబసభ్యుల రోదనలతో స్థానికులు కంటనీరు
- కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలి
- కరీంనగర్ కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగళి రమేష్




**జమ్మికుంట, మే 23 (నినాదం న్యూస్) :** జమ్మికుంట మండలం విలాసాగర్‌లో గురువారం ఉదయం విద్యుత్ షాక్ తో యువ రైతు వేల్పుల శ్రీనివాస్ (43) మృతి చెందారు. స్థానికులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం విలాసాగర్ గ్రామానికి చెందిన వేల్పుల శ్రీనివాస్ తన ఇంటి వద్ద మోటర్ రిపేర్ కొరకు విద్యు త్ వైర్ రిపేర్ చేస్తుండగా షాక్ తగిలి మృతి చెందారని తెలిపారు. బుధవారం అర్ధరాత్రి వచ్చిన గాలి దుమారానికి విద్యుత్ అంతరాయం ఏర్పడి ఇంటి వద్ద మోటార్ పనిచేయక పోవడంతో రిపేరుకు ప్రయత్నం చేస్తున్న తరుణంలో షాక్ తగిలి మృతి చెందారని గ్రామస్తులు తెలిపారు. అతి చిన్న వయసులోనే శ్రీనివాస్ మృతి చెందడం ఆ కుటుంబానికి తీరనిలోటు అని మృతుడు శ్రీనివాస్‌కు ఇద్దరు ఆడపిల్లలు భార్య మల్లీశ్వరి ఉన్నారని ఇటీవల కాలంలోనే పెద్ద కూతురుకు వివాహం జరిపించాలని గ్రామస్తులు తెలిపారు. నిరుపేద కుటుంబంలో పుట్టిన శ్రీనివాస్ తన కష్టపడి పని చేస్తేనే ఆ కుటుంబం కడుపునిండా తిండి తింటుందని అలాంటి శ్రీనివాస్ మృతి చెందడంతో ఆ కుటుంబం దిక్కుతోచని స్థితిలో ఉందని ఆ కుటుంబాన్ని ప్రభుత్వమే అన్ని విధాలు ఆదుకోవాలని కరీంనగర్ కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగళి రమేష్ ఒక ప్రకటన లో తెలిపారు. శ్రీనివాస్ మృతితో విలాసా గర్ గ్రామంలో విషాద ఛాయలు అలుము కున్నాయి. మృతి చెందిన శ్రీనివాస్ భౌతిక దేహాన్ని జమ్మికుంట ప్రభుత్వ హాస్పటల్ కు తరలించి పోస్టుమార్టం నిర్వహించారు. ప్రభుత్వ హాస్పటల్ ప్రాంగణంలో శ్రీనివాస్ కుటుంబ సభ్యుల రోదనలు పలువురిని కంటతడి పెట్టిం చాయి. ముఖ్యంగా శ్రీనివాస్ కూతురు డాడీ ఇంటికి వెళ్దాం రా అంటూ ఏడుస్తూ తన తండ్రిని లేపడానికి ప్రయత్నించడం అక్కడ ఉన్న వారిని కంటతడి పెట్టించింది.

## వైభవంగా వెంకటేశ్వరస్వామి కళ్యాణం



**కోదాడ,మే 23(నినాదం న్యూస్):** కోదాడ పట్టణ పరిధిలోని బాలాజీనగర్‌లో వెంకటేశ్వర స్వామి దేవాలయంలో స్వామివారి కళ్యాణం శుక్రవారం బాలాజీ నగర్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. కార్యక్రమానికి పిసిఓఎం రాగ్యా నాయక్ హాజరయ్యి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని కళ్యాణాన్ని తిలకించారు. అనంతరం దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్ర మంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ కైలా స్వామి నాయక్, కమిటీ సభ్యులు బానోతు సైదులు, బర్మావత్ వెంకటేశ్వర్లు, ఎస్ శ్రీనివాసరావు, గుజ్జర్ల పూడి నందకిషోర్ , ఎస్ఎస్ రావు, రాంబాబు, ఫని, వినయ్, సైదులు, పుల్లారావు కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## పాత్రికేయ నూతన అడ్హాక్ కమిటీ ఎన్నిక....



**కరీంనగర్, మే 23(నినాదం న్యూస్ )** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలో టియుడబ్ల్యూజే ఐజేయు సభ్యుల పాత్రికేయుల సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సమావేశంలో పాత్రికే యులకు సంబంధించిన సమస్యలతో పాటు నివేశన స్థలాల సాధన, సంఘం బలోపేతం దృష్టి, సంస్థగత నిర్మాణంపై కులం కుశంగాచర్చించారు. అనంతరం మండల నూతన అడ్హక్ కమిటీని టియు డబ్ల్యూజే ఐజేయు జిల్లా నాయకుడు, హుస్నాబాద్ డివిజన్ ప్రెస్ క్లబ్ అనుబంధ సంఘం సీనియర్ సభ్యుడు జేరుపోతుల వెంకటస్వామి ఆంధ్రజ్యోతి, మార్త ప్రకాష్ నమస్తే తెలంగాణ హుస్నాబాద్ ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు, ఎండి రఫీ చురకలు దినపత్రిక హుస్నాబాద్ ప్రెస్ క్లబ్ సహాయ కార్యదర్శిల ఆధ్వర్యంలో ఆడహక్ మండల కన్వీనర్ గా పత్తెం రమేష్మ న తెలంగాణ,మండల కో కన్వీనర్ గా గాదె రఘునాథ్ రెడ్డి ఆంధ్రప్రభ,సభ్యులుగా బొల్లుమల్ల రాజమౌళి ప్రజాపక్షం,శేషం నరసింహచార్యులు మనం, జేరిపోతుల సదానందం సూర్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పాత్రికేయులకు సంబంధించిన పలు అంశాలపై సభ్యులందరూ ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. కార్యక్రమంలో పత్తెం శ్రీనివాస్ మన తెలంగాణ ,ముడికే కనకయ్య తెలంగాణ రిపోర్టర్,ఎనగందుల అశోక్వి జన్ ఆంధ్ర,భోజనపెల్లి సాయి చరణ్గా మ దండోరా,బుల్లి రంజిత్ కుమార్ భారతి, బొల్లి శ్రీనివాస్వా యిస్ టుడే ,సొన్నాయిల భరత్ ప్రజా మంటలు బండారి అజయ్వా యిస్ న్యూస్గద్దం అనిల్ కుమార్ద్ క్రైమ్ న్యూస్లు పాల్గొన్నారు.

## అన్నపూర్ణ సేవా సంస్థాన్ ఆధ్వర్యంలో ఘనంగా సత్యనారాయణ స్వామి వ్రతాలు

### స్వామివారి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి: పూజారి మడికొండ నవీన్ శర్మ



**జమ్మికుంట, మే 23 (నినాదం న్యూస్) :** అపర అయోధ్యగా పేరుగాంచిన ఇల్లంతకుంట లోని అన్నపూర్ణ సేవా సంస్థాన్ ఆధ్వర్యంలో గురువారం శుద్ధ పూర్ణిమ సందర్భంగా శ్రీ రమ సమేత సత్యనారాయణ స్వామి వ్రతాలను అన్నపూర్ణ సేవాసమితి సభ్యులు ఘనంగా నిర్వహించారు. అర్చకులు మడికొండ నవీన్ శర్మ ఆధ్వర్యంలో 9 జంటలు స్వామివారి వ్రతాన్ని ఆచరించారు. ఈ సందర్భంగా అన్నపూర్ణ సేవా సమితి సభ్యులు మాట్లాడుతూ అపర అయోధ్యగా పేరుగాంచిన ఇల్లంతకుంటలో శ్రీ సీతారామచంద్రస్వామి దర్శనానికి వచ్చే భక్తుల కొరకు అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో ఆర్యవైశ్యులకు నిత్యాన్నదాన సత్యాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని వారు తెలిపారు. అందులో భాగంగానే ప్రతినెల శుద్ధ పూర్ణిమ సందర్భంగా సత్రంలో శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలను ఆర్యవైశ్య భక్తుల కొరకు ఏర్పాటు చేయడం జరిగిందని అందులో మొదటి నెల గురువారం రోజున శ్రీ రమా సమేత సత్యనారాయణ స్వామి వ్రతాన్ని ఏర్పాటు చేయగా 9 ఆర్యవైశ్య జంటలు పాల్గొని స్వామివారి వ్రతాన్ని ఆచరించారని వారు ఈ సందర్భంగా తెలిపారు. పూజారి మడి కొండ నవీన్ శర్మ మాట్లాడుతూ సత్య దేవుడైన శ్రీ సత్యనారాయణ స్వామి పూజను ఎవరైతే భక్తిశ్రద్ధలతో చేసుకుంటారో వారికి సకల లాభాలు జరుగుతాయని వారికున్న కష్టాలన్నీ కూడా తొలగిపోతాయని అన్నపూర్ణ సేవా సమితి వారు ఇలాంటి మహత్తరమైన కార్యక్రమాన్ని నిర్వహించడం శుభ సూచకమని ఆయన అన్నారు. స్వామివారి పూజా అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రతినెల శుద్ధ పూర్ణిమ రోజున సత్రంలో సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహిస్తామని ఆసక్తిగల జంటలు కార్యాలయంలో సంప్రదించి వారి పేరును నమోదు చేసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమానికి సహకరించిన అన్నపూర్ణ సేవా సమితి కుటుంబ సభ్యులందరికీ కూడా పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నానని ఇది అందరితోనే సాధ్యమైందని ఏ ఒక్కరి వల్ల కాదని ఆర్యవైశ్యుల అభ్యున్నతి కొరకు కష్టపడి ఇష్టంతో పనిచేస్తున్న ప్రతి ఒక్క ఆర్యవైశ్యులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు అన్నపూర్ణ సేవా సమితి సభ్యులు తెలిపారు.

### పేదలకు ఉచిత వైద్యం అందించడమే

## ఆదిత్య, అమృత హాస్పిటల్ లక్ష్యం

**ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన.**

**భవిష్యత్‌లో మరిన్ని వైద్య సేవలు అందిస్తాం.**

**ఆదిత్య,అమృత హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ ఎల్కా దేవేందర్ రెడ్డి.**




**జమ్మికుంట, మే 23 (నినాదం న్యూస్):** జమ్మికుంట పట్టణానికి చెందిన ఆదిత్య, అమృత మల్టీ స్పెషల్టి హాస్పిటల్ ఆధ్వర్యంలో కమలాపూర్ మండలంలోని మర్రిపెల్లి గూడెం గ్రామంలో అమృత హాస్పిటల్ ఆదిత్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ జమ్మికుంట వైద్యులు నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని హాస్పిటల్స్ అడ్మినిస్ట్రేటర్ ఏ దేవేందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం నిర్వహించిన ఇట్టి వైద్య శిబిరానికి సుమారుగా 400 ల మంది రోగులు హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారని వారందరికీ పరీక్షలు నిర్వహించి సుమారుగా 80000 రూపాయల విలువగల మందుల ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఇట్టి వైద్య శిబిరంలో సూపర్ స్పెషలిటీ వైద్యులు డా. భావన రెడ్డి నరాల వైద్య నిపుణులు, డా. ప్రశాంత్ రెడ్డి గుండె వైద్య నిపుణులు, డా. శ్రీనివాస్ జనరల్ ఫిజిషియన్, డా. విజేత రెడ్డి ఛాతి వైద్య నిపుణులు హాస్పిటల్ సిబ్బంది తమ సేవలను అందించడం జరిగిందని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. మేము నిర్వహించిన ఈ ఉచిత మెగా వైద్య శిబిరానికి మర్రిపెల్లిగూడెం గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ డాక్టర్లకు సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారని ఆయన అన్నారు. భవిష్యత్తులో అమృత హాస్పిటల్ ఆదిత్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో మరిన్ని ఉచిత మెగా వైద్య శిబిరాలు నిర్వహించి పేద ప్రజలకు వైద్య సేవలు అందిస్తామని మేనేజ్మెంట్ ఎల్క దేవేందర్ రెడ్డి తెలిపారు. పేద ప్రజలకొరకు ముందు ముందు మరిన్ని గ్రామాలలో ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. మేము నిర్వహించిన వైద్య శిబిరానికి సహకరించిన గ్రామ పంచాయితి కార్యాలయ నిర్వాహకులకు గ్రామ పెద్దలకు హాస్పిటల్ యాజమాన్యం ప్రత్యేక కృత్షతలు తెలుపుతున్నామని ఆయన అన్నారు.

### హనుమాన్ శోభాయాత్రకు

## పాడి ఉదయ్ నందన్ రెడ్డి విరాళం



**జమ్మికుంట, మే 23 (నినాదం న్యూస్):** వీణవంక మండల కేంద్రంలో హనుమాన్ మాల ధరించి భక్తి శ్రద్ధలతో పవిత్రమైన నియమ నిష్ఠలతో ప్రతిరోజు పూజలు నిర్వహిస్తున్న హనుమాన్ భక్తులు నిర్వహిస్తున్న హనుమాన్ శోభాయాత్రకు తనవంతు ఆర్థిక సహాయాన్ని అందించి వారికి అండగా నిలబడిన యాప్ టివిసిఈఓ పాడి ఉదయనందన్ రెడ్డి. హనుమాన్ మాలధారణ ధరించినా 60 మంది హనుమాన్ భక్తులు అందరూ కలిసి మండల కేంద్రంలోని ప్రజలందరూ సుఖ శాంతులతో ఉండాలని భారీ హనుమాన్ శోభయాత్రని నిర్వహించాలని నిర్ణయించుకొని అందులో భాగంగా పాడి ఉదయ్ నందన్ రెడ్డిని శోభాయాత్ర కోసం హనుమాన్ భక్తులు విరాళాన్ని అడిగారు వెంటనే స్పందించిన పాడి ఉదయ్‌నందన్ రెడ్డి వారి అనుచరు లతో హనుమాన్ శోభ యాత్రకి 10,016 విరాళంగా అందించారు. హనుమాన్ మాల ధరించిన భక్తులు మాట్లాడుతూ ఆంజనేయ స్వామి ఆశీస్సులతో పాడి ఉదయ్ నందన్ రెడ్డి వారి కుటుంబ సభ్యుల సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటూ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ మాలధారణ స్వాములు వీణవంక మాజీ జెడ్పిటిసి దాసరపు ప్రభాకర్,అమృత ప్రభాకర్, సమీళ్ల చిట్టి,మంతెన శ్రీధర్,తాళ్లపెల్లి కుమార్ స్వామి, దాసరపు వంశీకృష్ణ,తోట్ల రాకేష్, సిరిగిరి రాజశేఖర్,కోరే రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఓట్లు అభ్యర్థించిన చల్ల హరి శంకర్



**కరీంనగర్, మే 23(నినాదం న్యూస్):** వరంగల్ నలగొండ ఖమ్మం ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికల్లో భాగంగా వరంగల్ తూర్పు నియోజ కవర్గం 32 డివిజన్ కార్పొరేటర్ పల్లం పద్మ రవి, 33వ డివిజన్ ఇన్చార్జ్ ప్రవీణ్ 39వడివిజన్ కార్పొరేటర్ సిద్ధం రాజు 40 వ డివిజన్ కార్పొరేటర్ మారు పల్లి రవి ఆధ్వర్యంలో డివిజన్లో గ్రాడ్యుయేట్ ఓటర్లను కలిసి బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి రాకేష్ రెడ్డికి మీ మొదటి ప్రాధాన్యత ఓటు వేయవలసిందిగా అభ్యర్థించిన బిఆర్ఎస్ పార్టీ కరీంనగర్ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్ తదితరులు ఉన్నారు.

## ఆలయానికి ఇల్లును దానం చేసిన ఈగం బ్రదర్స్




**ధర్మారం మే 23 ( నినాదం న్యూస్):** మండలంలోని పత్తిపాక గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవంలో భాగంగా ఈరోజు తమ తల్లిదండ్రి, ఈగం నందయ్య గౌరి లక్ష్మి పుణ్య దంపతుల జ్ఞాపకార్థం గ్రామంలో ఉత్సవ విగ్రహాలకు నిర్మించిన, ఆలయానికి అనుకొని ఉన్న తమ యొక్క ఇల్లును ఇస్తున్నట్టు ఈరోజు కళ్యాణ మండపంలో ఒప్పంద పత్రం రాసి నందయ్య కుమారులు ఈగం వీరేశం కీర్తిశేషులు సత్యలక్ష్మి ఈగ మురళి పద్మ కీర్తిశేషులు ఈగం కిషన్ వరలక్ష్మి , ఆలయ కమిటీ అధ్యక్షులు మాజీ సర్పంచ్ మేనేని నర్సింగ్ రావుకు, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సమక్షంలో కళ్యాణమండపం లో అందజేశారు. ఈరోజు నుండి తమ యొక్క ఇల్లును ఆలయ కమిటీ వారు స్వాధీనపరుచుకొని ఆలయ పనులకు గాని పేదవారి పెళ్లిళ్లకు గాని వాడుకోవచ్చని ఈగం నందయ్య గౌరీ లక్ష్మి కుమారులు కోడలు అంగీకరించారు. గుట్ట దగ్గర గుడి వద్ద కళ్యాణం రోజు వచ్చే భక్తులకు ఇబ్బంది కలగకుండా శాశ్వత పరిష్కారంగా నీడ ను ఏర్పాటు చేయడానికి ఎలగందుల వీరేశం అనిత దంపతులు వారి తండ్రి ఎలగందుల హనుమయ్య జ్ఞాపకార్థం రేగుల షెడ్డు తో నీడను ఏర్పాటు చేయడానికి, ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ సమక్షంలో ప్రకటించాడు. ఇందుకు , పత్తిపాక కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ నోముల వెంకటరెడ్డి మాజీ ఎంపిటిసి నోముల పుష్పలత ప్రస్తుత మండల ప్రాదేశిక సభ్యుడు బద్దం అజయ్ పాల్ రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు ఏదుల అంజయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు బద్దం నరసింహారెడ్డి, మిన్నెని వెంకటేశ్వరరావు అన్నడ నరసింహారెడ్డి, నోముల తిరుపతిరెడ్డి, బద్దం మోహన్ రెడ్డి తిరుపతిరెడ్డి మరియు స్వాములు గ్రామస్తులు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ వారందరికీ కళ్యాణ మండపంలో సన్మానం చేశారు.

# అవని

## మీ రక్తంలో చక్కెర స్థాయి
# ఎంత ఉండాలో తెలుసా..?



మధుమేహం చాలా క్లిష్టమైన వ్యాధి.. ఇది ఎవరికైనా ఒకసారి సంక్రమిస్తే.. అది ఆ వ్యక్తి జీవితాంతం వదిలిపెట్టదు.. ఇప్పట ివరకు శాస్త్రవేత్తలు దీనికి గట్టి నివారణను కనుగొనలేకపోయారు.అయితే, భారత దేశంలో కూడా దీని కేసులు వేగంగా పెరుగుతున్నాయి. అత్యధిక సంఖ్యలో మధుమేహ రోగులు ఉన్న దేశాలలో భారత్ కూడా టాప్ లో ఉంది.. కొన్ని దశాబ్దాల క్రితం 40-45 ఏళ్లు పైబడిన వారు ఈ వ్యాధితో బాధపడేవారు.. కానీ ఇప్పుడు నవజాత శిశువులు నుంచి యువత వరకు.. అందరూ దీని బారిన పడుతున్నారు. రక్తంలో చక్కెర స్థాయి నియంత్రణలో లేనప్పుడు, ఈ వ్యాధి మరింత ప్రమాదకరంగా మారుతుంది. మధుమేహంలో శరీరం బలహీనంగా మారుతుంది.. మధుమేహంతో బాధపడుతున్న వ్యక్తులు పలు సమస్యల బారిన పడతారు. డయాబెటిస్‌లో కంటి చూపు సరిగా లేకపోవడం, అధిక రక్తపోటు, గుండె జబ్బులు, మూత్రపిండాల వ్యాధి వంటి అనేక ఇతర వ్యాధులకు దారితీస్తుంది. అటువంటి పరిస్థితిలో శరీరం క్రమంగా బలహీనపడటం ప్రారంభమవుతుంది. అయితే, మీరు సరైన ఆహారం, సరైన వ్యాయామం ద్వారా మధుమేహం ప్రమాదాన్ని కూడా తగ్గించవచ్చు. డయాబెటిస్ ఉన్నప్పటికీ, తమను తాము ఆరోగ్యంగా ఉంచుకోవడంలో ఎటువంటి అవకాశాన్ని వదిలిపెట్టని వ్యక్తులు చాలా మంది ఉన్నారు.ఇలాంటి పరిస్థితుల్లో మనం మన రక్తాన్ని క్రమం తప్పకుండా తనిఖీ చేసుకుంటే మాత్రమే డయాబెటిస్ ప్రమాదాన్ని నివారించవచ్చు. రక్తంలో చక్కెర స్థాయి ఎలా ఉంది..? సరైన విధంగా ఉందా లేదా అనేది మనం తెలుసుకోవాలి. మీ వయస్సు ప్రకారం మీ రక్తంలో చక్కెర స్థాయి ఎలా ఉండాలో ఇప్పుడు తెలుసుకోండి..

వయస్సు ప్రకారం చక్కెర స్థాయి ఇలా ఉండాలి.. మీ వయస్సు 18 సంవత్సరాల కంటే ఎక్కువ ఉంటే.. ఆహారం తిన్న ఒకటి లేదా రెండు గంటల తర్వాత డెసిలీటర్‌కు 140 మిల్లీగ్రాములు (mg/dL) ఉండాలి. మీరు ఉపవాసం ఉంటే 99 mg/dL ఆరోగ్యంగా పరిగణిస్తారు. షుగర్ ఇంతకు మించి పెరిగితే, మీరు వెంటనే వైద్యుడిని సంప్రదించాలి.. లేకపోతే ఆరోగ్య ప్రమాదం పొంచి ఉండే అవకాశం ఉంది. మీకు 40 సంవత్సరాల వయస్సు ఉంటే.. మీరు మీ రక్తాన్ని క్రమం తప్పకుండా తనిఖీ చేసుకోవాలి ఎందుకంటే ఈ వయస్సులో డయాబెటిస్ ప్రమాదం చాలా ఎక్కువగా ఉంటుంది. 40 నుంచి 50 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్నవారికి, ఫాస్టింగ్ షుగర్ స్థాయి 90 నుండి 130 mg/dL ఉండాలి.. తిన్న తర్వాత, ఈ స్థాయి 140 mg/dl కంటే తక్కువగా ఉండాలి.. రాత్రి భోజనం తర్వాత అది 150 వరకు ఉండాలి.

**చక్కెరను ఎలా నియంత్రించాలి:**
మీకు డయాబెటిస్ ఉన్నట్లయితే, మీ చక్కెర స్థాయిని అన్ని విషయాలలో నియంత్రించవలసి ఉంటుంది. మంచి ఆహారం తీసుకోవడం.. ఆరోగ్యకరమైన జీవనశైలిని అవలంభించడం ముఖ్యం..

## ఈ సింప్టమ్స్ కనిపిస్తే
# పెను ప్రమాదం



బిజీ లైఫ్ స్టైల్.. ఉరుకులు పరుగుల జీవితంలో మనల్ని మనం జాగ్రత్తగా చూసుకోవడం మరచిపోతుంటాం.. సమయాన్ని ఆదా చేయడానికి లేదా సమయం లేకపోవడం వల్ల చాలా హానికరమైన ఆహారాన్ని తింటుంటాం..అప్పటికప్పుడు దొరికే అనారోగ్యకరమైన ఆహారాలు తీసుకుంటూ కడుపు నింపుకుంటుంటాం.. ఇది శరీరంతోపాటు.. ప్రధానంగా మన కాలేయాన్ని దెబ్బతీస్తుంది. ఈ లైఫ్ స్టైల్ వల్ల క్రమంగా ఆరోగ్యం క్షీణిస్తుంది.. వాస్తవానికి ఫ్యాటీ లివర్ సమస్య చాలామందిలో కనిపిస్తుంది. ఫ్యాటీ లివర్ ను రెండు రకాలుగా నిర్ధారిస్తారు.. ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్, నాన్-ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్ గా పేర్కొంటారు.ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ అనేది ఆల్కహాల్ ఎక్కువగా తీసుకోవడం వల్ల ఈ సమస్య వస్తుంది. ఆల్కహాల్ తాగని వారికి ఈ సమస్య వస్తే.. దాన్ని నాన్-ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్ అంటారు. కొన్నిరకాల జబ్బులు, జన్యువులు, ఆహారం, జీర్ణకోశ వ్యవస్థ లోపం కారణంగా ఫ్యాటీ లివర్ సమస్య వచ్చే అవకాశం ఉంది. అధిక బరువు, డయాబెటిస్ సమస్యతో బాధపడేవారికి ఫ్యాటీ లివర్ సమస్య వచ్చే ప్రమాదం ఎక్కువ అని నిపుణులు పేర్కొంటున్నారు.

**ఫ్యాటీ లివర్ సంకేతాలు ఇవే..**
సాధారణంగా, ఆల్కహాల్ తీసుకోవడం వల్ల మాత్రమే కాలేయం ఆరోగ్యం క్షీణిస్తుంది అనే ఆలోచన ఉంటుంది. కానీ ఈ ఆలోచన తప్పు. కాలేయ సమస్యలు ఎవరికైనా రావచ్చు. కాలేయం ఆరోగ్యం క్షీణించినప్పుడు శరీరం మనకు కొన్ని సంకేతాలను ఇస్తుంది.కాలేయ కణాలలో కొవ్వు, ట్రైగ్లిజరైడ్స్ అసాధారణంగా చేరడం వల్ల ఫ్యాటీ లివర్ సమస్య ఏర్పడుతుంది. ఈ సమస్య ఉంటే.. రోజంతా అలసిపోయినట్లు అనిపిస్తుంది.ఫ్యాటీ లివర్‌లో పొత్తికడుపు నొప్పి సాధారణం.. కారణం లేకుండా కడుపు నొప్పి వచ్చినట్లయితే లేదా నొప్పి కొనసాగితే, వెంటనే వైద్యుడిని సంప్రదించండి.ఏదైనా వ్యాధికి సంబంధించిన ప్రధాన లక్షణం బలహీనత మీకు కాలేయ సమస్య ఉంటే.. మీరు రోజువారీ పనులను చేయలేరు. ఇలా అనిపిస్తే.. అశ్రద్ధ చేయకుండా వైద్యులను సంప్రదించాలి.ఆకలి లేకపోవడం కూడా కాలేయ సమస్యే.. ఇలా అనిపిస్తే.. రోజులో చాలా సేపటివరకు ఏమీ తినకుండా ఉంటారు. దీనివల్ల అలసట, నీరసం లాంటివి కనిపిస్తాయి. దీనివల్ల మీరు ఏ పని చేయలేకపోతారు.మీరు తక్కువ తిన్నప్పుడు, మీరు బరువు కోల్పోతారు. కాలేయ సమస్య వచ్చినప్పుడు ఒక్కసారిగా బరువు తగ్గడం మొదలవుతుంది. ఇది సాధారణమైనదిగా అనిపించవచ్చు.. కానీ ఇది ఫ్యాటీ లివర్ కు సంబంధించిన కీలక లక్షణం..

## చెప్పులు లేని నడకపై దృష్టి

ఓల్డ్ ఇజ్ గోల్డ్ అంటారు.. కానీ ఇది నిజం. ఎందుకు అంటారా? పూర్వం మన భారత దేశంలో ఎవరు ఎక్కడికి వెళ్ళలనుకున్నా కాలి నడకన వెళ్లేవారు. ఇలా నడవడం వల్ల అనేక ప్రయోజనాలు కలుగుతాయి.కానీ రాను రాను నడక తగ్గిపోయింది. ఎన్నోరకాల చెప్పులు, షూస్ అందుబాటులోకి వచ్చాక.. వాకింగ్, జాగింగ్, ట్రెక్కింగ్ క్యాజువల్ ఇలా అవసరానికి అనుగుణంగా చెప్పులు, షూస్ ఉపయోగిస్తున్నారు. కానీ కాలి నడక వల్ల కలిగే ప్రయోజనాలు ఎన్నో ఉన్నాయి అవి ఏంటో ఇప్పుడు చూద్దాం.కాలి నడక ఇప్పుడు కొన్ని ప్రాంతాల్లో ట్రెండ్. ఒక వ్రతం లాగా పాటిస్తున్నారు. కొందరు మార్నింగ్ వాక్ కోసం కాలి నడకని ఎంచుకుంటే.. మరికొందరు రోజు మొత్తం చెప్పులు లేకుండా నడవడం అలవాటు చేసుకుంటున్నారు. కొన్ని ప్రాంతాల్లో ఇప్పుడిప్పుడు అలవాటు పడుతున్నప్పటికీ మనదేశంలో మాత్రం చెప్పులు లేని నడక చాలామందికి తెలుసు. ఆరోగ్య విషయంలో భాగంగా చెప్పులు లేకుండా భూమి స్పర్శను పొందడం అనేది మెల్లిమెల్లిగా మన దేశంలో మళ్ళీ కనిపిస్తోంది. చాలామంది ప్రముఖులు కూడా మన దేశంలో చెప్పులు లేకుండా నడిచిన సందర్భాలు మనం చూశాం. ఇప్పుడు కొంతమంది సెలబ్రిటీలు పాదాలతో నడవడం చూస్తున్నాం. ఇలా ఎవరు ఎక్కడ చెప్పులు లేకుండా నడిచినా వాటి ఉపయోగాలు మాత్రం చాలా ఉన్నాయని అంటున్నారు.ప్రకృతి స్పర్శను అనుభవించడం అంటే నేల తగిలేలా కాలు కింద పెట్టి భూమికి ఉన్న రకరకాల స్వభావాలు తాకుతూ ఉంటే ప్రకృతితో ఒక బంధం ఏర్పడుతుంది. ఇంకా మామూలు భాషలో చెప్పాలంటే కళ్ళు నెత్తికెక్కి ఉంటే అవి కిందికి దిగుతాయి కూడా.. కాలి నడక వల్ల భూమిలోని నెగెటివ్ ఎనర్జీ శరీరంలోకి ప్రవేశిస్తాయి.

## వేసవి సూపర్‌ఫ్రూట్ ఇది..!



### యాంటీ సెప్టిక్‌గా పనిచేసే ఈ పండు ఆరోగ్య ప్రయోజనాల గురించి మీకు తెలుసా..?

కోకుమ్ పండు గురించి విన్నారా..? ఆయుర్వేదంలో ఉపయోగించే పండ్లలో ఇది కూడా ఒకటి. కోకుమ్ మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. కూల్, మంచి సువాసన కలిగిన ఈ పండు పుష్కలమైన పోషకాల నిధిగా పిలుస్తారు.కోకుమ్ పండు నుండి తీసిన జ్యూస్ ఒక గొప్ప యాంటీఆక్సిడెంట్‌తో కూడి ఉంటుంది. దీనిని గార్సినియా ఇండికా అని కూడా అంటారు. ఈ ఎరుపు రంగు, పుల్లని పండు రసం శరీరానికి అద్భుతమైన రిఫ్రెష్ డ్రింక్‌గా పనిచేస్తుంది. ఈ పండును మామూలు పండులా అనుకోకండి..దీంట్లో యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఎక్కువ. అంతే కాకుండా ఇందులో యాంటీ సెప్టిక్, యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు కూడా ఉన్నాయి. ముఖ్యంగా ఈ పండ్ల రసాన్ని రెగ్యులర్ గా తాగితే శరీరానికి ఎన్నో అద్భుతమైన ప్రయోజనాలు కలుగుతాయి. రోగనిరోధక శక్తిని పెంచుతుంది: మీరు తరచుగా అనారోగ్యంతో బాధపడుతుంటే, మీ రోగనిరోధక శక్తి బలహీనంగా ఉంటే, గోకం పండు తినండి. ఎందుకంటే ఈ పండులో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి. ఇది ఇన్ఫెక్షన్ నుండి మిమ్మల్ని రక్షిస్తుంది.

**డయేరియా సమస్య:** మీకు డయేరియా సమస్య ఉంటే కోకుమ్ తినడం చాలా మంచిది. ఎందుకంటే ఇందులో యాంటీ డయేరియా గుణాలు ఉన్నాయి. డయేరియాతో బాధపడేవారికి కోకుమ్ పండు రసం వరంలాంటిది.

**బరువు తగ్గడంలో సహాయపడుతుంది:** కోకుమ్ జీవక్రియను పెంచుతుంది. ఈ కోకుమ్ పండులో క్యాలరీలు చాలా తక్కువ. కాబట్టి, దీన్ని తినడం ద్వారా సులభంగా బరువు తగ్గవచ్చు. అయితే ఈ జీరో క్యాలరీ ద్రవంతో పాటు మనకు కొన్నిసార్లు మరింత పోషకమైనవి అవసరం అవుతాయి.

**బ్లడ్ షుగర్ నియంత్రణలో ఉంచుతుంది:** కోకుమ్ పండ్ల రసం రక్తంలో చక్కెర స్థాయిని సాధారణంగా ఉంచుతుంది. కాబట్టి మధుమేహ వ్యాధిగ్రస్తులు ఈ పండుతో చేసిన జ్యూస్‌ని క్రమం తప్పకుండా తాగాలి.

**గుండె ఆరోగ్యానికి:** కోకుమ్ పండు తినడం వల్ల గుండె సంబంధిత వ్యాధులు కూడా తగ్గుతాయి. నిజానికి, ఈ పండులో విటమిన్లు, పొటాషియం, మాంగనీస్, మెగ్నీషియం వంటి పోషకాలు ఉన్నాయి. ఇవన్నీ హృదయ స్పందన రేటు, రక్తపోటును నియంత్రించడంలో గొప్పగా సహాయపడతాయి.

**చర్మ సంరక్షణకు తోడ్పడుతుంది:** అత్యంత ప్రభావవంతమైన యాంటీఆక్సిడెంట్ కలిగిన కోకుమ్ ..వృద్ధాప్య లక్షణాలను తగ్గించే చికిత్సలలో తప్పకుండా ఉపయోగించబడుతుంది. ఇది చర్మాన్ని మరమ్మత్తు, నయం చేయడమే కాకుండా చర్మ కణజాల నష్టాన్ని ఎదుర్కోవటానికి కూడా సహాయపడుతుంది.

**ఋతుస్రావంలో సహాయపడుతుంది:** కోకుమ్ ఋతు చక్రాన్ని నియంత్రించడంలో సహాయపడుతుంది. సంక్లిష్టమైన రుతుక్రమ పరిస్థితులను సులభతరం చేస్తుంది. అయితే, గర్భిణీలు, పాలిచ్చే తల్లులకు మంచిదికాదు. అలాగే, ముఖ్యమైన చర్మ అలెర్జీలు ఉన్న వ్యక్తులు దానిని తీసుకునే ముందు వైద్యుడిని సంప్రదించాలి.

## ఆ స్టాక్‌లో పెట్టుబడితో లాభాల పంట
**-ఆరు నెలల్లోనే పెట్టుబడి డబుల్**



భారతదేశంలో పెట్టుబడిదారులు స్టాక్ మార్కెట్ వైపు చూస్తున్నారు. ముఖ్యంగా తక్కువ సమయంలోనే అధిక రాబడినిచ్చే వివిధ కంపెనీల కోసం శోధన చేస్తూ ఉంటారు.అయితే ఇటీవల కాలంలో రైల్వే పీఎస్‌యూ స్టాక్ ఆర్‌వీఎన్ఎల్ షేర్లు 8 శాతం ర్యాలీ చేసి రూ. 322కి చేరుకున్నాయి. ఈ కంపెనీ క్యూ4ఎఫ్‌వై24లో నికర లాభంలో సంవత్సరానికి 25 శాతం పెరుగుదలను చేరుకున్నాయి. అంటే రూ. 433.32 కోట్లకు పెంచడంతో ఆర్‌వీఎన్ఎల్ షేర్లు జంప్ చేశాయి. అలాగే కార్యకలాపాల ద్వారా వచ్చే ఆదాయం 17 శాతం వృద్ధితో ఈ కంపెనీ విలువ రూ. 6,700.69 కోట్లుగా ఉంది. 2024 ఆర్థిక సంవత్సరానికి ఒక్కో షేరుపై రూ.2. 11 డివిడెండ్‌ను కూడా కంపెనీ ప్రకటించింది. ఈ నేపథ్యంలో రైల్వే పీఎస్‌యూ స్టాక్స్ గురించి వివరాలను తెలుసుకుందాం.పీఎస్‌యూ సౌత్ ఇటీవల ఈస్టర్న్ రైల్వే నుంచి ఆర్డర్‌ను పొందింది. రైల్ వికాస్ నిగమ్ లిమిటెడ్ ఖరగ్‌పూర్ కోసం ఎలక్ట్రిక్ ట్రాక్షన్ సిస్టమ్‌ను 1x25 కేవీ నుంచి 2x25 కేవీ ట్రాక్షన్ సిస్టమ్‌కు అప్‌గ్రేడ్ చేయడానికి సౌత్ ఈస్టర్ రైల్వే నుంచి అంగీకార పత్రాన్ని అందుకుంది. సౌత్ ఈస్టర్న్ రైల్వేలోని ఖరగ్‌పూర్ డివిజన్‌లోని విభాగం 3000 ఎంటీ లోడింగ్ లక్ష్యాన్ని చేరుకోవడానికి ఈ చర్యలు దోహదపడతాయి. ఈ ప్రకటన తర్వాత ఆర్‌వీఎన్ఎల్ షేర్లు సోమవారం 7.65 శాతం కంటే ఎక్కువ పెరిగి రూ. 322.50కి చేరాయి. మొత్తం మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ. 67,000 కోట్ల కంటే ఎక్కువగా ఉంది. అయితే గత ట్రేడింగ్ సెషన్‌లో స్క్రిప్ రూ.299.65 వద్ద స్థిరపడింది. మే 31, 2023న ఆర్‌వీఎన్ఎల్ షేర్లు దాని 52 వారాల కనిష్ట స్థాయి నుంచి రూ.110.50 వద్ద 190 శాతానికి పైగా ఎగబాకాయి. 2024 సంవత్సరంలో ఇప్పటివరకు స్టాక్ 80 శాతానికి పైగా పెరిగింది. అయితే గత ఆరు నెలల కాలంలో స్టాక్ పెట్టుబడిదారుల సంపదను దాదాపు రెట్టింపు చేసింది. ముఖ్యంగా ఈ స్టాక్ గత నెలలో కూడా 25 శాతం పెరిగింది.ప్రత్యేక ఎక్స్ఛేంజ్ ఫైలింగ్‌లో కంపెనీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్/గతి పదవిని నిర్వహించే వరకు తక్షణమే అమలులోకి వచ్చే వరకు రైల్ వికాస్ నిగమ్ బోర్డులో పార్ట్‌టైమ్ ప్రభుత్వ నామినీ డైరెక్టర్‌గా ఎన్‌సి కర్మాలి నియామకాన్ని భారత రాష్ట్రపతి ఆమోదించారని కంపెనీ తెలిపింది. రైల్వే మంత్రిత్వ శాఖ ద్వారా 2003లో స్థాపించబడిన రైల్ వికాస్ నిగమ్ లిమిటెడ్ ఒక ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటింగ్ ఏజెన్సీ. ఇది ఆర్థిక వనరుల సమీకరణ, రైలు ప్రాజెక్టు అభివృద్ధి, రైలు ప్రాజెక్టులను అమలు చేయడం ద్వారా బంగారు చతుర్భుజం, పోర్ట్ కనెక్టివిటీని మెరుగుపరచడం, భారతీయ రైల్వే ప్రాజెక్ట్ అమలు కోసం అదనపు బడ్జెట్ వనరులను పెంచడం వంటి వ్యాపారాలలో నిమగ్నమై ఉంది. పీఎస్‌యూ కౌంటర్ 2019 ఏప్రిల్‌లో ప్రారంభించిన ఐపీఓ ద్వారా మొత్తం రూ. 481.57 కోట్లను సేకరించింది. కంపెనీ తన షేర్లను ఒక్కొక్కటి రూ. 19 చొప్పున జారీ చేసింది. స్టాక్ దాని ఇష్యూ ధర నుండి దాదాపు 1,600 శాతం లేదా 16 సార్లు జూమ్ చేశారు. పీఎస్‌యూ కౌంటర్‌లోని ఒక్కో లాట్‌ను ఇప్పటి వరకు ఉంచినట్లయితే, పెట్టుబడిదారులకు రూ. 2.35 లక్షల కంటే ఎక్కువ రాబడిని అందించింది.

# ఆ బ్యాంకుల్లో ఆస్తి రుణాలపై అతి తక్కువ వడ్డీ రేట్లు..



ఇటీవల కాలంలో పెరిగిన ఖర్చులు, అవసరాల నేపథ్యంలో లోన్ తీసుకోవడం అనేది సర్వసాధారణంగా మారిపోయింది. నివాస, వాణిజ్య ఆస్తి, ప్లాట్ యజమానులు కూడా ఏదైనా వ్యక్తిగత లేదా వ్యాపార అవసరాలకు ఫైనాన్స్ చేయడానికి వారి ఆస్తులను ప్రభావితం చేయవచ్చు.ఈ ఫీచర్ ఆస్తిపై రుణాన్ని (ఎల్ఏపీ) ఆస్తి యజమానులు తమ ఆస్తికి టైటిల్‌ను కోల్పోకుండా రుణాలను పొందేందుకు ఆకర్షణీయంగా మారుతుంది. ఎల్ఏపీ కోసం వడ్డీ రేటు సంవత్సరానికి 9.5 శాతం నుంచి ప్రారంభమవుతుంది. ఎల్ఏపీ దరఖాస్తుదారుకు అందించే చివరి వడ్డీ రేటు రుణగ్రహీత క్రెడిట్ ప్రొఫైల్, ఆస్తికి సంబంధించిన స్వభావం, లక్షణాలపై ఆధారపడి ఉంటుంది. ఈ నేపథ్యంలో బ్యాంకులు రూ.15 లక్షల ఆస్తిపై రుణాలపై 11.40 శాతం కంటే తక్కువ వడ్డీ రేట్లను అందిస్తాయి.హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ 9.50 శాతం నుంచి వడ్డీ రేట్లు విధిస్తుంది. 7 సంవత్సరాల కాలవ్యవధితో ఆస్తిపై రూ. 15 లక్షల లోన్‌పై ఈఎంఐ రూ. 24,323గా ఉంటుంది.స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇండియన్ బ్యాంక్ 10.10 శాతం నుంచి వడ్డీ రేట్లు విధిస్తున్నాయి. 7 సంవత్సరాల కాలవ్యవధితో ఆస్తిపై రూ.15 లక్షల రుణంపై ఈఎంఐ రూ. 24,771కి చేరుకుంటుంది.యాక్సిస్ బ్యాంక్ ఆస్తిపై రుణంపై 10.50 శాతం వడ్డీ రేట్లు వసూలు చేస్తుంది. 7 సంవత్సరాల కాలవ్యవధితో రూ. 15 లక్షల రుణానికి ఈఎంఐ రూ.25,072 అవుతుంది.యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 10.55 శాతం నుంచి వడ్డీ రేట్లు వసూలు చేస్తుంది. 7 సంవత్సరాల కాలవ్యవధితో రూ. 15 లక్షల ఆస్తిపై రుణంపై ఈఎంఐ రూ. 25,109 అవుతుంది.బ్యాంక్ ఆఫ్ బరోడాకు సంబంధించిన రేట్లు ఆస్తిపై రుణం కోసం 10.85 శాతం నుంచి ప్రారంభమవుతాయి. 7 సంవత్సరాల కాలవ్యవధితో రూ.15 లక్షల రుణంపై ఈఎంఐ రూ. 25,336 అవుతుంది.కెనరా బ్యాంక్ 11.05 శాతం నుంచి వడ్డీ రేట్లు విధిస్తుంది. 7 సంవత్సరాల కాలవ్యవధితో రూ. 15 లక్షల లోన్‌పై ఈఎంఐ రూ.25,488కి చేరుకుంటుంది.ఐసీఐసీఐ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ ఇండియా 11.35 శాతం నుంచి వడ్డీ రేట్లను విధిస్తున్నాయి. 7 సంవత్సరాల కాలవ్యవధితో రూ. 15 లక్షల లోన్‌పై ఈఎంఐ రూ. 25,717గా ఉంటుంది.పంజాబ్ నేషనల్ బ్యాంక్ 11.40 శాతం నుంచి వడ్డీ రేట్లు వసూలు చేస్తుంది. 7 సంవత్సరాల కాలవ్యవధితో రూ. 15 లక్షల రుణంపై ఈఎంఐ రూ. 25,756 అవుతుంది.

# మార్కెట్‌లో రిలీజైన టీవీఎస్ ఐక్యూబ్ ఎస్‌టీ

### ఆ ఈవీ స్కూటర్లకు గట్టి పోటీ



భారతదేశంలో ఇటీవల కాలంలో ఈవీ స్కూటర్ల వినియోగం గణనీయంగా పెరుగుతుంది. ఈ నేపథ్యంలో అన్ని కంపెనీలు ఎప్పటికప్పుడు అప్‌డేటెడ్ ఈవీ స్కూటర్లను మార్కెట్‌లోకి లాంచ్ చేస్తున్నాయి.ఇటీవల టీవీఎస్ ఎలక్ట్రిక్ స్కూటర్ ఐక్యూబ్‌కు సంబంధించిన టాప్-స్పెక్ ఎస్‌టీ వేరియంట్‌ను విడుదల చేసింది. 7 అంగుళాల టచ్‌స్క్రీన్‌తో పాటు అనేక అధునాతన ఫీచర్లతో రిలీజ్ చేసిన ఈ ఈవీ స్కూటర్ ఈవీ ప్రియులను అమితంగా ఆకట్టుకుంటుంది. ముఖ్యంగా బ్యాటరీ విషయంలో కీలక అప్‌డేట్‌ను ఇస్తూ అతి పెద్ద బ్యాటరీ కెపాసిటీతో ఈ స్కూటర్‌ను లాంచ్ చేసింది. అయితే టీవీఎస్ ఐక్యూబ్ ఎస్‌టీ ఓలా, చేతక్, ఏథర్, సింపుల్, విదా వంటి బ్రాండ్‌లకు గట్టి పోటీనిస్తుంది. ఈ నేపథ్యంలో టీవీఎస్ ఐక్యూబ్ ఎస్‌టీ ఫీచర్లతో ఈ స్కూటర్‌కు గట్టి పోటీనిచ్చే ఇతర మోడల్స్ గురించి తెలుసుకుందాం. టీవీఎస్ ఐక్యూబ్ ఎస్‌టీలో 5.1 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ భారతదేశంలో ఎలక్ట్రిక్ స్కూటర్‌లో ఇన్‌స్టాల్ చేయబడిన అతిపెద్ద బ్యాటరీగా నిలుస్తుంది. అయితే పెద్ద బ్యాటరీ ఉన్నప్పటికీ క్లెయిమ్ చేయబడిన పరిధి కేవలం 150 కి.మీగా ఉంది. అయితే రూ. 1.85 లక్షల ధర (ఎక్స్-షోరూమ్) ఇది అందించే అన్నింటిని పరిగణనలోకి తీసుకుంటే ఈ స్కూటర్ ధర కాస్త ఎక్కువగా ఉంటుంది. అయితే 212 కిమీ పరిధితో వచ్చే సింపుల్ వన్ ఈవీ పెద్ద 5 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీతో వస్తుంది. అంతే కాకుండా రిమూవబుల్ బ్యాటరీ కారణంగా ఈ స్కూటర్‌ను చార్జ్ చేయడం సులభంగా ఉంటుంది. ఈ స్కూటర్ సింపుల్ వన్ ఈవీ స్కూటర్ ధర రూ. రూ.1.66 లక్షలుగా ఉంది. అలాగే ఓలా ఎస్1 ప్రో 2.4 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీతో వస్తుంది. అయితే ఆప్టిమైజేషన్ ఒక్క ఛార్జ్‌పై క్లెయిమ్ చేసిన 195 కిమీ పరిధిని అందిస్తుంది. రూ. 1.3 లక్షల (ఎక్స్-షోరూమ్) ధర ట్యాగ్‌లో అందజేసేది డబ్బుకు విలువనిచ్చే ఛాంపియన్‌గా చేస్తుంది. అధిక శక్తి, గరిష్ట వేగంతో అత్యంత సమర్థవంతమైన స్కూటర్‌గా నిలుస్తుంది. హీరో మోటోకార్ప్‌నకు సంబంధించిన 2డబ్ల్యూ ఎలక్ట్రిక్ మొబిలిటీలో విడా సబ్ బ్రాండ్ అగ్రగామిగా నిలుస్తుంది. విడా వీ1 ప్రో 3.94 కేడబ్ల్యూహెచ్ సామర్థ్యంతో రెండు రీప్లేస్ చేయగల బ్యాటరీలను కలిగి ఉంది. అలాగే ఈ స్కూటర్ పూర్తి ఛార్జింగ్‌తో 165 కి.మీ పరిధిని అందిస్తుంది. దీని ధర రూ. 1.3 లక్షలు (ఎక్స్-షోరూమ్). ఏథర్ 450 అపెక్స్ ధర రూ. 1.95 లక్షలు (ఎక్స్-షోరూమ్)గా ఉంది. ఏతర్ 450 అపెక్స్ ప్రో ప్యాక్ నుంచి ప్రయోజనం పొందుతుంది. ఏథర్ దాదాపు అన్ని ఫీచర్లలో అత్యుత్తమ సంఖ్యలను అందించదు. కానీ అవి డైనమిక్స్, అతిగా అభివృద్ధి చెందిన బ్యాటరీలపై ఎక్కువగా ఆధారపడి ఉంటాయి. అల్యూమినియం ఫ్రేమ్, కొత్త మ్యాజిక్ ట్విస్ట్ థొరెటల్ ఖచ్చితంగా దోహదపడుతుంది. బజాజ్ చేతక్ ప్రీమియం ఎలక్ట్రిక్ స్కూటర్ ధర రూ. 1.47 లక్షలు (ఎక్స్-షోరూమ్) కలిగి ఉంది. ఇది అదనపు ఫీచర్లతో కూడిన ఐచ్ఛిక ప్యాకేజీని కలిగి ఉన్నట్లు కనిపిస్తుంది. ప్రభావవంతమైన ఎక్స్-షోరూమ్ ధరకు బదులుగా చేతక్ మాత్రమే ఎక్స్-షోరూమ్ ధరను కోట్ చేస్తుంది. చేతక్‌కు సంబంధించి 3.2 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ చాలా చిన్నగా ఉండం వల్ల 126 కిమీల అతి తక్కువ పరిధిని అందిస్తుంది.

# మార్కెట్

## పర్యాటక ప్రియులకు షాకింగ్ న్యూస్
**-ఆ దేశాలకు వెళ్లాలంటే ఇక జేబుకు చిల్లే..!**



ప్రస్తుతం భారతదేశంలో సెలవుల సీజన్ నడుస్తుంది. చాలా మంది కుటుంబంతో సహా టూర్‌కు వెళ్లాలని ఆలోచిస్తున్నారు. ఈ నేపథ్యంలో యూరప్‌కు వెళ్లే ప్రయాణికులకు ఆ దేశం షాక్ ఇచ్చింది. స్లోవేనియా విదేశాంగ, యూరోపియన్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రకారం, జూన్ 11, 2024 నుంచి ప్రపంచవ్యాప్తంగా వర్తించే స్కెంజెన్ వీసా ఫీజులో 12 శాతం పెరుగుదలను యూరోపియన్ కమిషన్ ఆమోదించింది. ఈ ప్రాంతంలో పర్యాటకాన్ని ప్రోత్సహించడానికి బ్లాక్ ప్రయత్నిస్తున్న సమయంలోనే ఈ చర్య షాక్‌కు గురి చేసింది. ఈ నేపథ్యంలో వీసా ధరల పెంపు గురించి వివరాలను తెలుసుకుందాం.కొత్త రుసుము వల్ల వయోజన దరఖాస్తుదారులు €90 (గతంలో €80), 6-12 సంవత్సరాల వయస్సు గల పిల్లలు €45 (గతంలో €40) చెల్లించాల్సి ఉంటుంది. తమ పౌరులను స్వదేశానికి రప్పించడానికి ఈయూ చేస్తున్న ప్రయత్నాలకు సహకరించని దేశాలు మరింత ఎక్కువ పెంపుదలని ఎదుర్కొంటాయి, ఫీజులు €135 లేదా €180కి చేరుకునే అవకాశం ఉంది. ప్రస్తుతం ఒక యూరో (€) 90.45 భారతీయ రూపాయలకు సమానం. యూరోపియన్ కమిషన్ ప్రపంచవ్యాప్తంగా షార్ట్-స్టే స్కెంజెన్ వీసా (వీసా రకం %జ%) ఫీజులను 12 శాతం పెంచింది. ఈ పెరుగుదల జూన్ 11, 2024 నుండి ప్రపంచవ్యాప్తంగా వర్తిస్తుంది. యూరోపియన్ కమిషన్ ద్రవ్యోల్బణం, పెరుగుతున్న సివిల్ సర్వెంట్ జీతాలను పెరుగుదలకు సమర్థనగా పేర్కొంది. మునుపటి ఫీజు పెంపు ఫిబ్రవరి 2020లో జరిగింది.స్కెంజెన్ వీసా కోడ్ నిర్దేశించిన ప్రకారం ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి జరిగే డిసెంబర్ 2023లో ఈయూ వీసా రుసుముకు సంబంధించిన షెడ్యూల్ చేసిన సమీక్ష తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నారు. స్కెంజెన్ ఏరియా 29 ఐరోపా దేశాలను కలిగి ఉంది. స్కెంజెన్ వీసా ఉన్నవారికి కొద్దిసేపు ఉండేందుకు వీసా రహిత ప్రయాణాన్ని అందిస్తుంది. వీటిలో ఆస్ట్రియా, బెల్జియం, బల్గేరియా, క్రొయేషియా, చెక్ రిపబ్లిక్, డెన్మార్క్, ఎస్టోనియా, ఫిన్‌లాండ్, ఫ్రాన్స్, జర్మనీ, గ్రీస్, హంగేరి, ఐస్‌లాండ్, ఇటలీ, లాట్వియా, లీచ్‌టెన్‌స్టెయిన్, లిథువేనియా, లక్సెంబర్గ్, మాల్టా, నెదర్లాండ్స్, పోలాండ్, పోర్చుగల్, రొమేనియా, స్లోవేకియా, స్లోవేనియా, స్పెయిన్, స్వీడన్, స్విట్జర్లాండ్. ఉన్నాయి.ఈయూ వీసా రహిత ప్రయాణ ఒప్పందం కోసం దీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న టర్కీ పౌరులకు ఈ వార్త కొంత నిరాశ కలిగించింది. 2023లో స్కెంజెన్ ప్రాంతం 10.3 మిలియన్లకు పైగా షార్ట్-స్టే వీసా దరఖాస్తులను అందుకుంది. ఇది సంవత్సరానికి 37 శాతం పెరుగుదలను ప్రతిబింబిస్తుంది. అయినప్పటికీ, ఇది 2019లో స్వీకరించబడిన 17 మిలియన్ల దరఖాస్తుల ప్రీ-పాండమిక్ గరిష్ట స్థాయి కంటే తక్కువగా ఉంది. మొత్తం 9,66,687 సమర్పణలతో యూరప్ కోసం వీసా దరఖాస్తుల పరంగా భారతదేశం మూడవ స్థానంలో నిలిచింది.

# ధాన్యం కొనుగోలు, తరలింపు ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలి

## పెద్దపల్లి అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్





**సుల్తానాబాద్, మే 23 (నినాదం న్యూస్):** జిల్లాలో ధాన్యం కొనుగోలు,తరలింపు ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్‌లాల్ అధికారులకు ఆదేశించారు. ఈమేరకు సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి గ్రామంలోని ధనలక్ష్మి రైస్ మిల్లులో ధాన్యం దిగుమతి, గోదాంలను అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు వేగవంతంగా పూర్తి చేయాలని,అదే విధంగా రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగ కుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికా రులను సూచించారు.కాట్నపల్లి గ్రామంలోని ధనలక్ష్మి రైస్ మిల్లులో ధాన్యం దిగుమతి ప్రక్రియ, గోదాములను పరిశీలించి,ఎప్పటికప్పుడు ధా న్యం దిగుమతి వెంట వెంటనే పూర్తి చేసుకోవా లని,రైస్ మిల్లుల వద్ద ఎటువంటి కోత విధించ డానికి వీల్లేదని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిటి శంకర్ తోపాటు రైస్ మిల్లర్లు,రైతులు పాల్గొన్నారు.

### వాహనం ఢీకొని

# మహిళ మృతి

**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాప్రతినిధి (నినాదం న్యూస్):** కుమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి పోలీస్ స్టేషన్ పరిధిలో బొలెరో వాహనం బైక్ ను ఢీకొన్న ఘటనలో ఒకరు మృతి చెందిన సంఘటన వాంకిడి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఖమాన గ్రామ శివారులో బుధవారం రాత్రి 11 గంటలకు చోటుచేసుకుంది. వాంకిడి ఎస్సై సాగర్ తెలిపిన వివరాల ప్రకారం.. కాగజ్ నగర్ మండలం లైన్ గూడ కు చెందిన సీడాం భీంరావు, అతని తల్లి సీడాం రుకుంబాయితో కలిసి బుధవారం ఉదయం వాంకిడి మండలంలోని బండకాస గ్రామంలో ఉన్న ఆలయంలో పూజలు చేయడానికి వెళ్లారు. పూజలు ముగించుకొని రాత్రి తిరిగి ఇంటికీ ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ఖామన గ్రామ సమీపంలో రాంగ్ రూట్ లో ఎదురుగా వస్తున్న బులేరో వాహనం బైక్‌ను ఢీకొట్టింది. దీంతో బైక్ పై ప్రయాణిస్తున్న సీడాం రుకుం బాయికీ తీవ్ర గాయాలయ్యాయి. రుకుం బాయిను ఆసిఫా బాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వాంకిడి ఎస్ఐ సాగర్ తెలిపారు.

# ప్రేమ విఫలమైందని...



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి మే 23 (నినాదం న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలం బుచ్చయ్యపల్లి గ్రామంలో యువ కుడు తన ప్రేమ విఫలమైందని గురువారం తెల్లవారుజామున ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు తాల్లగురిజాల ఎస్ఐ నరేష్ తెలిపారు.ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం మృతుడు దేశరాజుల సంతోష్ హుస్నాబాద్ లో ఇంజనీరింగ్ చదువుతున్న సమయంలో తనతో చదువుకున్న అమ్మాయిని ప్రేమించానని తల్లిదండ్రులకు తెలుపగా వారు అమ్మాయి ఇంటికి వెళ్లి ఆమెను వివాహం చేయమని కోరగా వారు తమ కూతురుకు ఇప్పుడప్పుడే వివాహం చేయలేమని తెలపడంతో,గత కొద్ది రోజులుగా తన ప్రేమ విఫలమైందని కొడుకు బాధపడుతు ఉండేవాడని కుటుంబ సభ్యులు తెలిపినట్లు ఎస్ఐ పేర్కొన్నారు. గత 3రోజుల క్రితం మృతుని తండ్రి రామాంజనేయులు అత్తగారి ఇల్లు బుచ్చయ్యపల్లికి వచ్చాడని,బుధవారం కుటుంబ సభ్యులందరు మృతునికి నచ్చజెప్పడానికి ప్రయత్నించి నచ్చజెప్పారు.అనంతరం అందరు వెళ్లి పడుకోగా ఉదయం తెల్లవారుజామున వంటగది తెరవడానికి ప్రయత్నించగా లోపల నుండి గడియ పెట్టి ఉండటంతో అందరు వెళ్లి తలుపులు పగులగొట్టి చూడగా రాజు ఉరివేసుకొని మృతి చెంది ఉన్నాడని తెలిపారు.తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

### గిరిజన గురుకుల

# కళాశాలలో ప్రవేశాలు

**మంథని మే 23 (నినాదం న్యూస్):** గిరిజన గురుకుల బాలికల కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రవేశాలు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ జే కవిత గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తిగల గిరిజన గిరిజన విద్యార్థులు తంగళ్ళపల్లి మండలం ఇందిరమ్మ కాలనీలోని గురుకుల కళాశాలలో ఈనెల 25న నిర్వహించే కౌన్సిలింగ్ కు అర్హత పత్రాలతో హాజరు కావాలని ప్రకటనలో పేర్కొన్నారు. వివరాలకు 77699359, 9542408218 లను సంప్రదించగలరని తెలిపారు.

# గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలి..

## జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత..

**సుల్తానాబాద్, మే 23 (నినాదం న్యూస్):**గ్రామాల్లోని ప్రజలకు మౌలిక వసతులు కల్పిం చేందుకు అధికారులు కృషి చేయాలని జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత సూచించారు. ఈ మేరకు గురువారం సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి గ్రామాన్ని డిపిఓ ఆశాలత సందర్శిం చారు.ఈ సందర్భంగా గ్రామంలోని పారిశుధ్యం, క్రీడా ప్రాణాంగం,పరిశుభ్రత,వైకుంఠధామ,నర్స రీ, పల్లె ప్రకృతి వనాలను పరిశీలించారు. అనం తరం డిపిఓ ఆశాలత మాట్లాడుతూ గ్రామంలో పారిశుద్ధం పై ప్రత్యేక దృష్టి సాధించాలని, త్రాగు నీటి సరఫరా లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు. అలాగే నర్సరీలోని మొక్క ల సంరక్షణకై ప్రత్యేక చర్యలు చేపట్టాలని పేర్కొ న్నారు. ఈ



కార్యక్రమంలో ఎం పి ఓ ఫయాజ్ అ లీ తోపాటు గ్రామ కార్యదర్శి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎంపి, పిఎంపీలపై దాడులు నిలిపివేయాలని ఎమ్మెల్యేకు వినితి



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి మే 23 (నినాదం న్యూస్):** రాష్ట్రంలోని ఆర్ఎంపి పిఎంపీలపై జతీయ మెడికల్ కౌన్సిల్ చేసిన దాడులను వెంటనే నిలిపివేయాలని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ కు ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల రవి నియోజకవర్గ అధ్యక్షులు రాజేశ్వర్ లు గురువారం వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతు మధ్యలో ఆగిపోయిన ట్రైనింగ్ గురించి వివరించామని తెలిపారు.ఈ విషయంపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే రేవంత్ రెడ్డితో ప్రత్యేకంగా మాట్లాడి సమస్యను అతి త్వరలో పరిష్కారం చూపిద్దామని హామీ ఇచ్చారని వారు తెలిపారు.

# ఘనంగా చిరుతల రామాయణం నాటక ప్రదర్శన





**మల్యాల, మే 22(నినాదం న్యూస్ )**జగిత్యాల జిల్లా మల్యాల మండల కేంద్రంలో చిరుతల రామాయణము నాటక ప్రదర్శన ఘనంగా కొనసాగు తున్నది. బుధ, గురు, శుక్రవారాలలో మూడు రోజులపాటు జరిగే నాటక ప్రదర్శనలో దశరథ మహారాజు ప్రవేశం, లంకిని వద,సీతారాముల కల్యాణం, వనవాసము, వాలి వధ, రావణ వద, సీతారాముల పట్టాభిషేకము తదితర ఘట్టాలు ఈ నాటక ప్రదర్శనలు ప్రదర్శిస్తామని శిక్షకులు రాగుల రవీందర్ తెలిపారు. మల్యాల మండల కేంద్రంలోని భక్త మార్కండేయ కాళ బృందం సభ్యులు ప్రదర్శిస్తున్న ఈ నాటకానికి ప్రజల నుండి మంచి స్పందన వస్తున్నదని అయన అన్నారు. ఈ ప్రదర్శనలో మహ ముత్తారం మం డలం అదవి శ్రీరాంపూర్ కు చెందిన గోస్కుల రమేష్ బృందం అందిస్తుండగా, మంచిర్యాల జిల్లా చెన్నూరు పట్టణానికి చెందిన కారంగుల సమ్మయ్య లైటింగ్, సౌండ్ ఏర్పాట్లు చేశారు. పాత్రధారులకు మేకప్ గోదావరిఖనికి చెందిన సంతోష్ కుమార్ బృందం, ధర్మారం మండలం కటికనపల్లికి చెందిన గోలాడ సత్యం కీ బోర్డు మ్యూజిక్ అందిస్తుండగా తబలా చెన్నూరు కు చెందిన రమేష్ చారీ అందిస్తున్నారని రాగుల రవీందర్ తెలిపారు.

# బావి లోంచి మోటర్ తీస్తూ..



**సుల్తానాబాద్, మే 23 (నినాదం న్యూస్):** సుల్తానాబాద్ మండలం కనుకుల (మారుతిన గర్)కు చెందిన గట్టు శంకరయ్య (50) అనే వ్యక్తి బావిలోంచి పంపు మోటర్ తీస్తూ బావిలోనే పడి గురువారం మృతి చెందాడు. ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం శంకరయ్య హమాలి పనిచేస్తుజీవిస్తుండగా సుల్తానాబాద్ పట్టణం గడిమాహేల్‌కు చెందిన ఎండీ వలీ మే స్త్రీ పని చేస్తుండగా శంకరయ్యతో పరిచయం కాగా గురువారం వలీ తన చేతబావిలో మోటర్ పడిపోవడంతో శంకరయ్యతో బావిలోంచి మోటర్‌ను తీస్తుండగా నీటిలో కాలు తాడు తట్టుకొని అందులోనే మునిగిపోయాడు. దీంతో వెంటనే ఫైర్ సిబ్బంది,పోలీసులకు సమా చారం అందించగా వారు వచ్చేసారికి మృతి చెం దినట్లు తెలిపారు. మృతుడి కుంటుసభ్యులు ఇ చ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకు న్నట్లు ఎస్సై తెలిపారు.మృతుడికి భార్య లక్ష్మీ, ఇద్దరు కొడుకులు,ఒక కూతురు ఉన్నారు.

# దాడి చేసిన వ్యక్తులను వెంటనే అరెస్టు చేయాలి



**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాప్రతినిధి (నినాదం న్యూస్):** కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ కు చెందిన విలేకరి, అంగల తిరుపతిపై అక్రమ మైనింగ్‌కు పాల్పడుతున్న వారు దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ ఆసిఫాబాద్, కాగజ్ నగర్ ప్రెస్ క్లబ్ ల ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్ ముందు నల్ల బ్యాడ్జీలతో జర్నలిస్టులు నిరసన చేపట్టారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆసిఫాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు సి.హెచ్. సురేష్, కృష్ణంరాజు, కాగజ్ నగర్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టి. సురేందర్ రావు, వి. తిరుమల చారి మాట్లాడుతూ దాడి చేసిన ఖలీం ను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. అక్రమ మైనింగ్ చేస్తున్న స్థలాన్ని అధికారులు ఇప్పటివరకు సందర్శించ లేదని, వెంటనే అధికారులు అక్కడికి వెళ్లి మైనింగ్ అనుమతులు ఉన్నాయా లేవా అనే విషయంలో విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. పట్టా భూమి అయితే పట్టదారునికి నోటీసులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్, కాగజ్ నగర్ జర్నలిస్ట్ లు పాల్గొన్నారు.

# అన్నింటికీ నడకే శ్రీరామరక్ష... నడకతో రోగాలకు చెక్..





### పెద్దపల్లి వాకర్ అసోసియేషన్ అధ్యక్షులు అన్నెడి .వెంకటరెడ్డి

సుల్తానాబాద్, మే 23 (నినాదం న్యూస్): అన్నింటికీ నడకే శ్రీరామరక్ష అని నడకతో రోగాలకు చెక్ పెట్టవచ్చునని పెద్దపల్లి వాకర్ అసోసియేషన్ అధ్య క్షులు అన్నెడి .వెంకటరెడ్డి స్పష్టం చేశారు.ఈ మేరకు గురువారం ఉదయం సు ల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదా నాన్ని పెద్దపల్లి వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షు డు వెంకట్ రెడ్డి,సెక్రటరీ సంపెల్లి వెంకటేశ్వర రా వు,ట్రెజరర్ సంధి సంపత్ రెడ్డి,మెడికల్ అడ్వైజ ర్ వేముల రాజమౌళి లు సందర్శించి,వాకర్స్ తో పాటు వాకింగ్ చేశారు.ఈ సందర్భంగా వాకర్స్ ను ఉద్దేశించి మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభా గ్యం అనే నినాదాన్ని అనుసరించి నడకతో ఆరోగ్యం,మానసిక ఉల్లాసం,ప్రశాంతత చేకూరుతుంది అని అన్నారు.అలాగే డిస్టిక్ 303 వాకర్స్ ఇంటర్నేషనల్ అసోసియేషన్ ద్వారా ఎన్నో కార్యక్రమాలు చేయవచ్చని తెలిపారు. వాకర్స్ అందరూ ఆరోగ్యం కాపాడుకుంటూ స్నేహభావంతో మెలుగుతూ సమాజ సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని పేర్కొన్నారు. అదేవిధంగా జూన్ నెల మొ దటి వారంలోఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 303 జిల్లా వాకర్స్ ఇంటర్నేషనల్ అసోసియేషన్ వరంగల్ ఏ రియా-3 గవర్నర్ బృందం వారిచే ఉమ్మడి జిల్లా ప్రతినిధుల సమావేశం కరీంనగర్లో ఏర్పాటు చేసి ఉమ్మడి జిల్లాలో కొత్తగా యేర్పాటు కాబడ్డ 10 వాకర్ అసోసియేషన్లను సన్మానం చేసి వారికి కావాల్సిన మెటీరియల్ అందజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వాకర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మంద శ్రీనివాస్ గౌడ్, ముస్తఫా,చౌప్పరి సుమన్,మల్లేశం, కొలిపాక రవీందర్,కామని వెంకటేశం,నిట్టూరి శ్రీనివాస్,పల్ల శ్రీనివాస్,రామకృష్ణ,ఉల్లంగుల శ్రీనివాస్, వేణు,అభిలాష్ శ్రీనివాస్,ఓల్లాల రాజు, అమ్మిశెట్టి తిరుపతి,బైరగొని ప్రభాకర్ గౌడ్, రామచంద్రం,ప్రశాంత్,ఎల్లన్న,మంథని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న

# ప్రైవేట్ ఐటిఐలపై చర్యలు తీసుకోవాలి..



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి మే 23 (నినాదం న్యూస్):** మంచిర్యాల జిల్లాలలో అగ్నిమాపక శాఖ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేట్ ఐటిఐ కళాశాలపై చర్యలు తీసుకోవాలని అగ్ని మాపక అధికారి దేవేందర్ కు ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో గురువారం వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతు మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి లోని సేయింట్ లూయిస్,ఆల్బర్ట్ ఐటిఐ కళాశాలలు,మందమర్రిలోని శ్రీ సాయి ఐటిఐ కళాశాల అగ్నిమాపక నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్నాయని అగ్నిమాపక నిబంధనలు పాటించకుండా యాజమాన్యాలు వారి ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తు కలశాలలను నడిపిస్తున్నా రని వారు ఆరోపించారు.కలశాలల్లో విద్యార్థులు ఉన్న సమయంలో జరగరాని అగ్ని ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని వారు ప్రశ్నించారు.ఈ కళాశాలల్లో కనీసం ఫైర్ యంత్రాలు లేని దుస్థితి నెలకొందని,కళాశాలల యాజమాన్యాలు ఫీజులు దండుకోవడం కోసమే ఉన్నాయని, విద్యార్థుల జీవితాలు గాలికి వదిలేస్తు యాజమాన్యాలు కాలయాపన చేస్తున్నాయని అన్నారు. ఫీజులపై ఉన్న దృష్టి,విద్యార్థుల భద్రతపై లేదన్నారు.ఇప్పటికైనా జిల్లా అగ్నిమాపక శాఖ అధికా రులు ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించని ఐటిఐ కళాశాలలపై చర్యలు తీసుకొని క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు.వినతిపత్రం అందజేసిన వారిలో నాయకులు చిప్పకుర్తి శ్రీనివాస్,చేరాల వంశీ,బచ్చల్లి అభిరామ్,అవునూరి ప్రసాద్,సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# లెక్చరర్ శంకర్‌కు జ్యోతిర్ వాస్తు సర్టిఫికెట్ ప్రదానం



**బెల్లంపల్లి మే 23 (నినాదం న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణానికి చెందిన ప్రముఖ విద్యావేత్త డాక్టర్ కాంపల్లి శంకర్ జ్యోతిర్వాస్తు పిజి డిప్లమా ఉత్తీర్ణత ధ్రువీకరణ పత్రాన్ని అందు కున్నారు.హైదరాబాదులోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఆయనకు ఈ ధ్రువీకరణ పత్రాన్ని ప్రధానం చేశారు.వాస్తు జ్యోతిష్యంపై ఆసక్తితో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కామర్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న శంకర్ జ్యోతిష్యం, వాస్తుపై గల ఆసక్తితో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో 2022-23 విద్యా సంవ త్సరంలో జ్యోతిర్వాస్తు పోస్ట్ గ్రాడ్యుయేషన్ డిప్లమాలో చేరారు.ఆధునిక నిర్మాణ శిల్పం ఆర్కిస్టక్చర్, వాస్తు బేసిక్ ఆర్కిటెక్చర్ అండ్ ఇంజనీరింగ్,జ్యోతిష శాస్త్ర ప్రాథమిక అంశాలు, దేవాలయాల వాస్తు శిల్పరీతులు,భూమి కొలతలు,గృహ నిర్మాణ వాస్తు,స్థల వాస్తు,బోరు బావుల వాస్తు తదితర అంశాలపై అధ్యయనం పూర్తి చేశారు.గత నెలలో యూనివర్సిటీ విడుదల చేసిన ఫలితాలలో ఆయన ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించారు.గత సోమవారం పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉత్తీర్ణులకు యూనివర్సిటీ రిజిస్ట్రార్ భట్టు రమేష్ సంబంధిత జ్యోతిర్వాస్తు పిజి డిప్లమా ఉత్తీర్ణత ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా పట్టణంలోని పలువురు ఆయనను అభినందించారు.

# ఉపాధి హామీ కూలీలకు అంబలి పంపిణీ



**బెల్లంపల్లి మే 23 (నినాదం న్యూస్):** మంచిర్యాల జిల్లా కాసిపేట మండలంలోని సోమగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో గత 15 రోజులుగా సోమగూడెం కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముత్తె భూమయ్య ఉపాధి హామీ కూలీలకు అంబలి పంపిణీ కార్యక్ర మం చేపడుతున్నారు. భూమయ్య తన తండ్రి కీర్తిశేషులు ముత్తె లక్ష్మయ్య,సోదరుడు కీర్తిశేషులు ముత్తె సత్తయ్య ల జ్ఞాపకార్థం స్థానిక ఉపాధి హామీ కూలీలకు ఈ అంబలి పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ అంబలి పంపిణీ కార్యక్రమం ఉపాధి హామీ పథకం ముగిసే వరకు ప్రతీరోజు జరుగుతుందని ఆయన తెలిపారు.ప్రతిరోజు ఎండలో ఎంతో కష్టమైన పనులు చేస్తున్న ఉపాధిహామీ కూలీలకు అంబలి పంపిణీ చేయడం తనకు ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని ఆయన తెలిపారు.

# రాష్ట్ర స్థాయి నెట్‌బాల్ పోటీలకు క్రీడా జట్ల ఎంపిక



**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (నినాదం న్యూస్ ):** కొమురం భీమ్ ఆసి ఫాబాద్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో ఈరోజు 23-05-2024 నెట్ బాల్ మెన్ అండ్ ఉమెన్ సీనియర్ మెన్ -12 ఉమెన్ 12 పోటీలలు ఎంపిక చేసినట్లు ప్రెసిడెంట్ ఆలీబిన్ హైమ్మద్,జిల్లా కార్యదర్శి బి తిరుపతి ఓ ప్రకటనలో తెలిపారు. ముఖ్య అతిథులుగా డిస్టిక్ యూత్ స్పోర్ట్స్ ఆఫీసర్ రమాదేవి హాజర య్యారు. వారు మాట్లాడుతూ నెట్ బాల్ క్రీడ ఒలింపిక్ అసోసియేషన్‌లో ఎంపిక కావడం గమ నార్హం అని క్రీడల్లో మన జిల్లా నుంచి మంచి ప్రతిభ తీసుకురావాలని కోరుకుంటూ రానున్న రోజుల్లో జాతీయస్థాయి, అంతర్జాతీయ స్థాయిలో నెట్‌బాల్ ఎదగాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా ఎంపికైన క్రీడాకారులు రాష్ట్ర స్థాయి జిల్లా నలుమూలల నుంచి స్త్రీలు 46 మంది, పురుషులు 36 మంది, పిడి, పిఇ.టి హరీష్, ప్రభాకర్,రాకేష్, గురువేందర్,యోగి, కిరణ్ ప్రసాద్ హాజరయ్యారు.

# వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబలి పంపిణీ



**బెల్లంపల్లి మే 23 (నినాదం న్యూస్):** తిలక్ స్టేడియం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని మార్కెట్ ఏరియా అంబేద్కర్ చౌరస్తా వద్ద గురువారం 21వరోజు ఉచి తం గా అంబలి పంపిణీ చేశారు. భవన నిర్మాణ కార్మికులకు, నిరుపేదలకు, రోజు వారి కూలీలకు ప్రయాణికులకు సుమారు 500 మందికి పైగా ఉచితంగా అంబలి పంపిణీ చేసినట్లు అసోసి యేషన్ సభ్యులు తెలిపారు.అంబలి దాత పురుషోత్తం సార్దా ఆధ్వర్యంలో ఉదయం 8గంటలకు ఈఅంబలి పంపిణీ కార్యక్రమం చేసినట్లు వాకర్స్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు. కార్యక్ర మంలో సభ్యులు రత్నం రాజం,రంగ రామన్న,కంటెవాడ నాగేష్ కుమార్, గెల్లి జయరాం యాదవ్,గరిగె రాజ్ కుమార్, ముత్తె వెంకట రాజం, కందుల శ్రీనివాస్, కందుల సత్తయ్య, కోయాడ శంకర్ గౌడ్, కీర్తి మల్లేష్,భోగ శ్రీనివాస్, డోలి సుకుమార్, నాగుల లింగయ్య, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# నూతన నేరన్యాయ చట్టాలు దేశ అంతర్గత భద్రతలో గొప్ప మైలురాయి

**నూతన చట్టాల మీద పోలీసు సిబ్బంది సంపూర్ణ పరిజ్ఞానం కలిగి ఉండాలి : సిపి తరుణ్ జోషి ఐపిఎస్**



**మల్కాజిగిరి, మే 23(నినాదం న్యూస్):** జూలై ఒకటవ తేదీ నుంచి భారత ప్రభుత్వ నూతన నేర న్యాయ చట్టాలు – 2023 అమలులోకి రానున్న నేపథ్యంలో పలు కేసుల దర్యాప్తు, విచారణలో పాటించవలసిన నూతన విధానాల మీద సిబ్బంది అందరికీ సంపూర్ణ పరిజ్ఞానం మరియు అవగహన కల్పించేందుకు మహేశ్వరం జోన్ పరిధి లోని లా అండ్ ఆర్డర్ విభాగం ఉన్నతాధికారులు, అన్ని స్థాయిల సిబ్బందికి ఆర్.సి.ఐ కేంద్రంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. రిటైర్డు పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాములు నూతన చట్టాల మీద సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ తరుణ్ జోషి ఐపిఎస్ మాట్లాడుతూ జులై ఒకటవ తేదీ నుండి అమలు లోకి రానున్న భారత ప్రభుత్వ నూతన నేరన్యాయ చట్టాలు 2023 ద్వారా మనదేశం అంతర్గత భద్రతలో నూతన అధ్యాయాన్ని ప్రారంభించ నుందని పేర్కొన్నారు. మనదేశం స్వతంత్రదేశంగా మారిన తర్వాత కూడా వలసపాలన నాటి న్యాయచట్టాల ప్రకారమే నేరన్యాయ వ్యవస్థ మరియు శాంతి భద్రతల పరిరక్షణ వ్యవస్థ నిర్వహించడం జరుగుతోందని గుర్తు చేశారు. ఇన్నేళ్లలో భారత న్యాయ్యవస్థ ఎన్నో సవాళ్లను ఎదుర్కొందని, అవసరాన్ని బట్టి ప్రజా భద్రత కోసం ఎన్నో చట్టాల రూపకల్పన జరిగిందని పేర్కొన్నారు. ఇప్పుడు అమలులోకి రానున్న నూతన చట్టాలు, భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య అధినియం, మనదేశ శాంతిభద్రతల పరిరక్షణలో ఒక మైలురాయి అని తెలిపారు. అమలులోకి రానున్న నూతన చట్టాల ద్వారా కేసుల దర్యాప్తు విధానాలు, విచారణ పద్ధతులలో మార్పు వస్తుందని, ప్రజలకి మరింత సమర్థవంతంగా సేవలు అందించే అవకాశం ఉంటుందని తెలిపారు. రాచకొండ పరిధిలోని అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది నూతన నేరన్యాయ చట్టాలలోని అంశాల మీద సంపూర్ణ అవగాహన పరిజ్ఞానం కలిగి ఉండాలన్నారు. భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య అధినియంలకు సంబంధించిన పలు చట్టాల న్యాయశాస్త్ర గ్రంథాలను రాచకొండ కమిషనరేట్ పరిధిలోని అన్నీ పోలీస్ స్టేషన్లకు, డిసిపిలు, అదనపు డీసీపీలు, ఏసిపిలు, ఇతర పోలీసు విభాగాలకు అందించడం జరిగిందని, ప్రతీ ఒక్కరూ పూర్తి శ్రద్ధతో నూతన అంశాలను నేర్చుకోవాలని ఆదేశించారు. ఇంతకాలం పాటిస్తున్న పాత విధానాలలో నూతన చట్టాలకు విరుద్ధమైన వాటిని ఎట్టిపరిస్థితుల్లోనూ పాటించకూడదని, నూతన సెక్షన్ల ప్రకారం మాత్రమే వివిధ రకాల కేసులను నమోదు చేయాలని ఆదేశించారు. ఇప్పటి వరకూ అమలులో ఉన్న విధానాలను పూర్తిగా నూతన చట్టాలు పూర్తిగా మార్చడం లేదని, ప్రస్తుత సమాజాన్ని మరియు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని కేసుల నమోదు తీరు, శిక్షలు, విచారణ పద్ధతులను వేగవంతం చేయడానికి అవసరమైన మేరకు కొన్ని అంశాలను ఈ నూతన నేరన్యాయ చట్టాలలో మార్చడం జరిగిందని తెలిపారు. ప్రతీ స్టేషన్ లోను సిబ్బందితో నూతన చట్టాలకు సంబంధించిన అంశాల మీద అంతర్గత శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ నూతన నేరన్యాయచట్టాల మీద జోన్ల వారీగా సమీక్షా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీపీ మహేశ్వరం సునీత రెడ్డి, ఏసిపిలు పాల్గొన్నారు.



# నినాదం ఎఫెక్ట్

## కూరగాయల మార్కెట్‌ను సందర్శించిన మున్సిపల్ చైర్ పర్సన్

### సమస్యల పరిష్కారంపై వ్యాపారులతో చర్చలు



**మంథని మే 23 (నినాదం న్యూస్):** మంథని మున్సిపల్ పరిధిలోని కూరగాయల మార్కెట్లో నెలకొన్న సమస్యలపై శనివారం నినాదం దినపత్రికలో వచ్చిన కథనానికి మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రి రమ సురేష్ రెడ్డి స్పందించారు. గురువారం మార్కెట్ సందర్శించి కూరగాయలు విక్రయించే వారితో మాట్లాడారు. నూతన పాలకవర్గం ఏర్పాటైన కొద్ది రోజుల్లోనే మంథని కూరగాయల మార్కెట్ ను సందర్శించి మార్కెట్ కు వచ్చే ప్రజలకు వాహనదారులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలని రోడ్లపై ఎట్టి పరిస్థితుల్లో కూరగాయలను అమ్మకూడదని అన్నారు. వ్యాపారస్తులకు కేటాయించిన స్థలాలు ఉన్నాయో వాటిలో మాత్రమే ఉపయోగించుకోవాలని రోడ్లను ఆక్రమించి వాహనదారులకు సామాన్యులకు ఇబ్బంది కలిగించకూడదని అన్నారు. కొంతమంది వ్యాపారస్తులు పట్టించుకోకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇప్పటికైనా వ్యాపారస్తులు సామాన్యులకు ఇబ్బంది కలగకుండా మార్కెట్లో ఉన్న గద్దెలను వినియోగించుకుంటూ రోడ్లపై అమ్మకాలు తగ్గించాలని కోరారు. పాడైపోయిన కూరగాయలను సైతం ఎక్కడపడితే అక్కడ వేయకుండా మున్సిపల్‌కు సంబంధించిన వాహనాల్లో వేయాలని సూచించారు. రానున్న రోజుల్లో వర్షా కాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున చుట్టూ ఉన్న పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. రానున్న రోజుల్లో మున్సిపల్ పరిధిలోని కూరగాయల మార్కెట్లో ఉన్న సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని అప్పటివరకు వ్యాపారస్తులు సహకరించాలని కోరారు. కూరగాయల మార్కెట్‌కు సంబంధించిన సమస్యలను దినపత్రికల ద్వారా తమ దృష్టికి తీసుకువచ్చిన పాత్రికేయ మిత్రులకు సైతం ధన్యవాదాలు తెలిపారు.

## పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి : జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి మే 23 నినాదం న్యూస్:** గురువారము తన చాంబర్‌లో సంబంధిత అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడుతూ జిల్లా లో జరిగే సప్లిమెంటరీ పదవ తరగతి పరీక్షలు అన్నిశాఖల అధికారుల సమన్వయముతో పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలని అధికా రులకు ఆదేశించారు. జిల్లాలో మొత్తం 25 పరీక్ష సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని, ఎండాకాలం దృష్ట్యా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, సమయా నుకూలంగా బస్సులు నడపాలని, ఆర్టీసి అధికారులకు ఆదేశించారు. అదేవిధంగా విద్యుత్తు సరఫరా నిరంతరాయంగా ఉండేటట్లుగా చూసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. విద్యార్థులకు తగిన వైద్య సదుపాయాలు కల్పించాల్సిందిగా వైద్య శాఖా అధికారులకు సూచించారు. జూన్ 3 .2024 నుండి జూన్ 11 ,2024 వరకు వరకు జరిగే పరీక్షలను విజయవంతం చేయాలని అధికారులకు సూచించారు.

సమావేశం లో డిఎస్ పి. శ్రీనివాస్ రెడ్డి, జిల్లా విద్యా శాఖా అధికారి రేణుకా దేవి, ట్రాన్స్పోర్ట్ అధికారి జోషేఫ్, మిషన్ బగీరత బాబు శ్రీనివాస్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ధాన్యానికి ఐదు వందల బోనస్ ఇవ్వాల్సిందే

**మాజీ మంత్రి హరీష్ రావు మల్యాల, మే 23(నినాదం న్యూస్) :** అసెంబ్లీ ఎన్నికల్లో హామీ ఇచ్చిన విదంగా కాంగ్రెస్ పార్టీ వరి ధాన్యనికి బోనస్ ఇవ్వాల్సిందేనని బోనస్ అడిగిన పాపానికి ప్రభుత్వం రైతులను కుక్కలతో పోలుస్తున్నదని మాజీ మంత్రి,సిద్దిపేట శాసనసభ్యుడు హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.గురువారం రోజున ఆయనా కొండగట్టు ఆంజనేయస్వామినీ దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు..అనంతరం కొడిమ్యాల మండలం అప్పారావు పేట గ్రామంలో గల వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు, ఈ సందర్భంగా కొనుగోలు జాప్యం పై జాయింట్ కలెక్టర్ తో మాట్లాడి తొందరగా కొనుగోలు చేయాలని కోరారు.అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ వంద రోజుల్లో ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ హామీలను తుంగలో తొక్కి ఈ ఇప్పుడు సన్న రకాలకే బోనస్ ఇస్తామని సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని ఎద్దేవా చేశారు.స్థానిక రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ తమకు మద్దతు తెలుపుతూ అండగా ఉండాలని,అసెంబ్లీ లో అన్ని రకాల వరి ధాన్యనికి బోనస్ ఇచ్చేదాక రైతుల పక్షాన నిలబడి పోరాడుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో చొప్పదండి మాజీ ఎమ్మెల్యే రవి శంకర్,మల్యాల జెడ్పీటీసీ రామ్ మోహన్ రావు, నాయకులు వెంకటేష్,నరేందర్ రెడ్డి,మల్లేశం,తిరుపతి,రమేష్,లక్ష్మ రెడ్డి, స్వామి తదితరులు పాల్గొన్నారు.



# మణుగూరు సింగరేణి బొగ్గు గనులను పరిశీలించిన డైరెక్టర్లు

**మణుగూరు మే 23(నినాదం న్యూస్):** మణుగూరు సింగరేణి కాలనీస్ ఓపెన్ కాస్ట్ గనులను ఆ సంస్థ డైరెక్టర్లు ఆపరేషన్ డైరెక్టర్ ఎస్వీఎస్ శ్రీనివాసరావు ప్లానింగ్ అండ్ డైరెక్టర్ వెంకటేష్ రెడ్డి బుధవారం గనులను పరిశీలించి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. సింగరేణి కాలరీస్ లో రాబోవు సీజన్లో వర్షాకాలం కావడంతో ఓపెన్ కాస్ట్ గనుల్లో నీళ్లు నిలిచిపోయే అవకాశం ఉండటంతో ఉత్పత్తి తగ్గే అవకాశం ఉందని దీనిపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. మైన్స్ లో ఎక్కువ శాతం మనుషులతో ఉత్పత్తి కంటే యాంత్రిక శక్తితో ఉత్పత్తి చేసే బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను టార్గెట్లను పెంచాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు. 2024 25 సరాసరి టార్గెట్ 126.5 లక్షలు టన్నులు బొగ్గు అధికోత్పత్తి సాధించేందుకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా బొగ్గు అధిక ఉత్పత్తికి ఉపయోగపడే యాంత్రిక శక్తులను పనిగంటలను పెంచుతూ ఉత్పత్తి లక్ష్యాలను టార్గెట్లు చేరుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అధికారులకు సూచించారు. బొగ్గు ఉత్పత్తిలో వచ్చే అంతరాయాలను ప్రతికూల పరిస్థితులను అధిగమించేందుకు ముందస్తు ప్రణాళికలే సరైన నిర్ణయం అని వారి సందర్భంగా అధికారులకు తెలియజేశారు. వర్షాకాల సీజన్లో వర్షాలు వల్ల ఓపెన్ చేస్తే గనుల్లో నీరు నిలిచిపోయే అవకాశం ఉందని దీంతో ఉత్పత్తి తగ్గే అవకాశం ఉండటంతో యాంత్రిక శక్తితో నిల్వ ఉన్న నీటిని తొలగించే ప్రయత్నం ముమ్మరం చేయాలని వారు అధికారులకు సూచించారు. బొగ్గు ఉత్పత్తి తో పాటు కార్మికుల రక్షణ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎటువంటి ప్రమాదాలు జరగకుండా నిరోధిస్తూ బొగ్గు ఉత్పత్తి టార్గెట్ లక్ష్యాలను సేదించడమే ప్రధాన ద్యేయమని వారు సూచించారు. ఈ సమావేశంలో ఏరియా ఇంజనీర్ నర్సిరెడ్డి ప్రాజెక్టు అధికారి లక్ష్మీపతి ఎస్ ఓ టు జిఎం శ్యాంసుందర్ ప్రాజెక్ట్ ఇంజనీర్ వీరభద్రుడు స్థానిక జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ తదితరులు పాల్గొన్నారు.



మణుగూరు ఓపెన్ కాస్ట్ గనుల్లో గనులను పరిశీలిస్తున్న సంస్థ డైరెక్టర్ల దృశ్యం

## బుజ్జితో ప్రయాణం ఎంతో ఆసక్తికరం

## అమితాబ్, కమల్ సర్‌లతో నటించడం అదృష్టం



బుజ్జితో కలిసి భైరవ చేసిన ప్రయాణం ఎంతో ఆసక్తికరం. ఈ పాత్రలతో మూడేళ్ల ప్రయాణం చేశా' అన్నారు ప్రభాస్. ఆయన కథానాయకుడిగా నటించిన చిత్రం 'కల్కి 2898 ఎ.డి'. దీపికా పదుకొణె కథానాయిక. అమి తాబ్ బచ్చన్, కమల్‌హాసన్, దిశా పటానీ తదితరులు కీలక పాత్రలు పోషిం చారు. నాగ్ అశ్విన్ దర్శకత్వం వహించారు. వైజయంతీ మూవీస్ పతాకంపై సి.అశ్వనీదత్ నిర్మించారు. జూన్ 27న సినిమాని విడుదల చేస్తున్నారు. పురాణాలతో ముడిపడిన సైన్స్ ఫిక్షన్ చిత్రమిది. ఇందులో భైరవ అనే పాత్రలో కనిపిస్తారు ప్రభాస్. బుజ్జి అనే పేరుతో కూడిన వాహనం కూడా కథలో కీలకం. బుజ్జి, భైరవ పాత్రల్ని పరిచయం చేస్తూ బుధవారం రాత్రి రామోజీ ఫిల్మ్‌సిటీలో ఓ వేడుకని నిర్వహించారు. బుజ్జి వాహనాన్ని నడుపుకుంటూ వేదిక మధ్యలోకి వచ్చి అభిమానుల్ని అలరించారు ప్రభాస్. ఇదే వేడుకలో 'బుజ్జి – భైరవ' టీజర్‌నీ ప్రదర్శించారు. 'ఇంక తిరిగి వెళ్లేదే లేదు...' అంటూ ప్రభాస్ చేసిన సందడి టీజర్‌కి ఆకర్షణగా నిలిచింది. అనంతరం వేడుకలో ప్రభాస్ మాట్లాడుతూ 'అమితాబ్... కమల్ హాసన్ నటనని చూసి భారత దేశం స్ఫూర్తి పొందింది. అలాంటి గొప్ప నటులతో కలిసి పనిచేసే అవకాశం రావడం నా అదృష్టం. అమితాబ్ బచ్చన్‌లాంటి నటుడు మన దేశంలో ఉన్నందుకు గర్వపడుతున్నా. ఆయన స్ఫూర్తితోనే వచ్చాం మేమంతా. నా చిన్నప్పుడు కమల్‌హాసన్ సర్ నటించిన 'సాగరసంగమం' చూసి అలాంటి దుస్తులు కావాలని మా అమ్మని అడిగి తెప్పించుకున్నా. ఇందులో ఉన్న మరో అందమైన స్టార్ దీపికా పదుకొణె. ఆమెతో కలిసి పనిచేయడం మంచి అనుభవం. దిశా పటానీని హాట్ స్టార్ అంటుంటారు మా నిర్మాత స్వప్నదత్. నిర్మాత అశ్వనీదత్ ఈ వయసులోనూ శ్రమించే విధా నం చూసి ఎంతో నేర్చుకోవాలనిపిస్తుంది. ఇంత ఖరీదైన సినిమా తీస్తూ కూడా, ఇంకా ఏం చేద్దాం అని అడుగుతుంటారు. ఇంత భారీ సినిమాలు తీస్తూ, ఇన్నేళ్లు పరిశ్రమలో ఉన్నది ఆయనొక్కరేనేమో. తన రెండో సినిమానే ఎన్టీఆర్‌తో చేశారంటే ఆయన స్థాయి ఏమిటో అర్థమవుతుంది. అంతే ధైర్యం, తపనతో పనిచేస్తుంటారు ఆయన కుమార్తెలు స్వప్న, ప్రియాంక. వాళ్లకీ, బుజ్జిని పరిచయం చేస్తున్న దర్శకుడు నాగ్ అశ్విన్‌కి కృతజ్ఞతలు. ఈ సినిమా కోసం నేనూ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నా అన్నారు. దర్శకుడు నాగ్ అశ్విన్ మాట్లాడుతూ 'పేరు చిన్నదే కానీ, సినిమాలో బుజ్జి మామూలుగా ఉండదు. సినిమా తీయడమే కష్టం, ఈ సినిమా కోసం ఇంజినీరింగ్ కూడా చేయాల్సి వచ్చింది. భవిష్యత్తు కారు నేపథ్యంలో సినిమా అన్నప్పుడు డిజైన్ గురించి తర్జన భర్జన పడ్డాం. మహీంద్ర గ్రూప్ ఛైర్మన్ ఆనంద్ మహీంద్రాకు ట్వీట్ చేశాక, ఆయన తన బృందాన్ని మాకు పరిచయం చేశారు. వాళ్లంతా చాలా సహకారం అందించారన్నారు. నిర్మాత సి.అశ్వనీదత్ మాట్లాడుతూ 'ఇది విడుదల తర్వాత చాలా పెద్ద సినిమా అవుతుంది అన్నారు.



## బేబీజాన్‌లో కేక పుట్టించిన కీర్తి సురేశ్

మహానటి సినిమాతో తెలుగు, తమిళంతోపాటు వివిధ భాషల్లో సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకుంది కీర్తిసురేశ్. ఈ సినిమాతో నేషనల్ అవార్డు అందుకున్న కీర్తిసురేశ్ బాలీవుడ్ యాక్టర్ వరుణ్ ధవన్ లీడ్ రోల్‌లో నటిస్తోన్న బేబీ జాన్‌లో వన్ ఆఫ్ ది ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోందని తెలిసిందే. కాగా ఈ మూవీలో కీర్తి సురేశ్ బోల్డ్ లిప్‌లాక్ సీన్‌లో నటించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్న వార్త ఒకటి బీటౌన్‌గా హాట్ టాపిక్‌గా మారింది. బేబీ జాన్‌లో వామికా గబ్బి మరో హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ చిత్రాన్ని కోలీవుడ్ డైరెక్ట్ కాలీస్ డైరెక్ట్ చేస్తుండగా.. జవాన్ డైరెక్టర్ అట్లీ నిర్మిస్తున్నాడు. షూటింగ్ దశలో ఉన్న ఈ మూవీ నుంచి ఇటీవలే విడుదల చేసిన ఫస్ట్ లుక్ ప్రేక్షకులను ఇంప్రెస్ చేస్తోంది. ఈ చిత్రాన్ని మే 31న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నట్టు ఇప్పటికే ప్రకటించారు. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రానున్న ఈ సినిమాకు థమన్ సంగీతం అందిస్తుండగా.. సినీ1 స్టూడియోస్, జియో స్టూడియోస్‌తో కలిసి ప్రియాఅట్లీ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. బేబీజాన్ కీర్తిసురేశ్ బాలీవుడ్ డెబ్యూ సినిమా కావడం విశేషం. ఈ భామ ప్రస్తుతం తమిళంలో నాలుగు సినిమాల్లో నటిస్తోంది.

సినిమా నినాదం




## ఓటిటిలోకి విశాల్ రత్నం మూవీ

తమిళ నటుడు విశాల్ చాలా రోజులు తర్వాత 'రత్నం' అంటూ ఊర మాస్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. సింగం చిత్రాల ఫేమ్ హరి ఈ సినిమాకు దర్శకత్వం వహించగా ప్రియా భవానీ శంకర్ కథానాయికగా నటించింది. ఈ సినిమాను తెలుగు, తమిళ భాషల్లో వరల్డ్ వైడ్‌గా ఏప్రిల్ 26న విడుదల చేయగా.. బాక్సాఫీస్ వద్ద మోస్తరు విజయం అందుకుంది. అయితే ఈ చిత్రం విడుదలై నెల రోజులు కూడా కాకముందే ఓటీటీలోకి వచ్చేసింది. ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్‌లో ఈ సినిమా ప్రస్తుతం తెలుగు, తమిళ భాషల్లో స్ట్రీమింగ్ అవుతుంది. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు బోర్డర్ బ్యాక్ డ్రాప్‌లో ఈ సినిమా స్టోరీ ఉండగా.. సముద్రఖని, యోగిబాబు, గౌతమ్ వాసుదేవ్ మీనన్ తదితరులు ఈ చిత్రంలో కీలక పాత్రల్లో నటించారు. ఈ చిత్రానికి నేషనల్ అవార్డు విన్నర్ దేవిశ్రీప్రసాద్ సంగీతం అందించాడు.

## దేవర ఫియర్ సాంగ్‌కు 50 మిలియన్లకుపైగా వ్యూస్



జూనియర్ ఎన్టీఆర్ టైటిల్ రోల్‌లో నటిస్తున్న ప్రాజెక్ట్ దేవర చిత్రానికి కొరటాల శివ దర్శకత్వం వహిస్తున్నాడు. పాన్ ఇండియా స్థాయిలో వస్తోన్న ఈ మూవీ రెండు భాగాలుగా విడుదల కానుండగా.. దేవర పార్టు 1 అక్టోబర్ 10న గ్రాండ్‌గా విడుదల కానుంది. కాగా దేవర నుంచి ఇటీవలే ఫియర్ సాంగ్‌ను లాంచ్ చేశారు. అనిరుధ్ రవిచందర్ కంపోజ్ చేసిన ఈ పాట నెట్టింట గూస్‌బంప్స్ తెప్పిస్తోంది. ఫియర్ సాంగ్ యూట్యూబ్‌లో ఇప్పటిరకు 50 మిలియన్లకుపైగా వ్యూస్‌తో టాప్ వన్ ప్లేస్‌లో ట్రెండింగ్ అవుతోంది. ఫిషింగ్ హార్బర్ విలేజ్, పోర్ట్ మాఫియా నేప థ్యంలో వస్తోన్న దేవర గ్లింప్స్ ఇప్పటికే నెట్టింటిని షేక్ చేస్తోంది. ఈ చిత్రంలో బాలీవుడ్ భామ జాన్వీకపూర్ ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. ఈ భామకు దేవర తెలుగు డెబ్యూ ప్రాజెక్ట్. దేవర పార్టు 1 డిజిటల్ స్ట్రీమింగ్ రైట్స్‌ను పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం నెట్‌ఫ్లిక్స్ దక్కించుకుంది. పోషిస్తున్నారు. మల్టీ లింగ్యువల్ ప్రాజెక్ట్‌గా వస్తోన్న ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఎన్టీఆర్ ఆర్ట్స్, యువసుధ ఆర్ట్స్ బ్యానర్లపై సుధాకర్ మిక్కిలినేని, కొనరాజు హరికృష్ణ, కల్యాణ్ రామ్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు.



## జెండాపై.. ముద్దుగుమ్మ

వీర మదకరి చిత్రంతో 2007లో కన్నడ సినిమా ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ముద్దుగుమ్మ రాగిణి ద్వివేది. ఈ అమ్మడు ఆ తర్వాత కన్నడం లో చాలా సినిమాలే చేసింది. మధ్య మధ్యలో తమిళ, మలయాళ మరియు తెలుగు భాషల్లో కూడా రాగిణి సినిమాలు చేస్తూ సౌత్ ప్రేక్షకులందరిని కూడా పలకరిస్తూ వస్తుంది. తెలుగులో రాగిణి ద్వివేది నటించిన చిత్రం 'జెండాపై కపిరాజు'. నాని హీరోగా నటించిన ఆ సినిమా లో రాగిణి అందం కు ప్రేక్షకులు ఫిదా అయ్యారు. అయితే ఆ సినిమా కమర్షియల్ గా ఆడక పోవడంతో రాగిణికి తెలుగులో పెద్ద ఆఫర్లు రాలేదు. చిన్న చితకా తెలుగు ఆఫర్లు రావడం తో రాగిణి తిరస్కరించినట్లు తెలుస్తోంది. తెలుగు లో మళ్లీ కనిపించని ఈ అమ్మడు సోషల్ మీడియా ద్వారా మాత్రం తెలుగు ప్రేక్షకులకు దగ్గరగా ఉంటూ వస్తుంది. రెగ్యులర్ గా అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేయడం ద్వారా ఈ అమ్మడు వార్తల్లో నిలుస్తోంది. తాజాగా వైట్ యూనిక్ ఔట్ ఫిట్ లో రాగిణి ద్వివేది అందాల ప్రదర్శణ చేసింది. థైస్ అందాలను చూపిస్తూ క్లీ వేజ్ షోతో అదరగొట్టింది. ఆకట్టుకునే అందంతో పాటు మంచి ఫిజిక్ ఈ అమ్మడి సొంతం అంటూ ఈ ఫోటోలు చూసిన నెటిజన్స్ తెగ కామెంట్స్ చేస్తూ ఫోటోలను షేర్ చేస్తూ లైక్ చేస్తున్నారు. తెలుగు ప్రేక్షకులు ఇంతటి అందంను మిస్ అవుతున్నారు అంటూ కొందరు కామెంట్స్ చేస్తే, మన తెలుగు ఫిల్మ్ మేకర్స్ ఇలాంటి హీరోయిన్స్ ను ఎందుకు పట్టించుకోవడం లేదు అంటూ మరి కొందరు కామెంట్స్ చేస్తున్నారు. మొత్తానికి జెండాపై అన్నట్లుగా ఈ అమ్మడి అందాల షో కి నెటిజన్స్ ఫిదా అవుతున్నారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741